ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం — కాస్త వాలికి మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం, 29 నవంబర్ 2026 | Sunday 29 November 2026 | హైదరాబాద్ | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 217 | Vol.No 28 Issue No .217 | Hyderabad | www.visionandhra.in

డీలిమిటేషన్‌తో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం

మారబోతోందా?

119 నుంచి 200కు చేరనున్న అసెంబ్లీ స్థానాలు? ఎవరి చేతిలో గద్దె?

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరుకు తెరలేచింది!

90 సీట్లతో హైదరాబాద్ హవా!



తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఒకే ఒక్క మాట మారుమోగుతోంది - డీలిమిటేషన్. నియోజకవర్గాల పునర్విభజన. ఇది జరిగితే తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే, ఈ డీలిమిటేషన్‌లో అత్యధిక లాభం హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాలకే దక్కనుంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - ఈ మూడు జిల్లాల్లోనే దాదాపు 90 అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉందన్న అంచనా ఇప్పుడు మూడు ప్రధాన పార్టీల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది.

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 28, విజన్ ఆంధ్ర:
ప్రస్తుతం తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇదే సంఖ్య కొనసాగుతోంది. కానీ గత పదేళ్లలో హైదరాబాద్ జనాభా విపరీతంగా పెరిగింది. ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, విద్య, ఉద్యోగాల కోసం ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది హైదరాబాద్‌కు వలస వచ్చారు. కొత్త కాలనీలు, కొత్త మున్సిపాలిటీలు, కొత్త కార్పొరేషన్లు పుట్టుకొచ్చాయి. ఒక్కో నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 4 లక్షలు, 5 లక్షలు దాటిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లో 2 లక్షల ఓటర్లు ఉన్న నియోజకవర్గం ఉంటే, హైదరాబాద్‌లో 5 లక్షల ఓటర్లు ఉన్న నియోజకవర్గం ఉంది. ఈ అసమానతను సరిచేయడానికే డీలిమిటేషన్ అవసరమని నిపుణులు చెబుతున్నారు. డీలిమిటేషన్ జరిగితే తెలంగాణలో స్థానాల సంఖ్య 153 నుంచి 175 వరకు పెరగవచ్చని ఒక అంచనా. మరికొందరు 190-200 వరకు పెరుగుతాయని అంటున్నారు. అందులో 80 నుంచి 90 స్థానాలు ఒక్క హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే పెరుగుతాయని చెబుతున్నారు. అంటే, రాష్ట్రంలో అధికారం ఎవరిదనేది ఈ మూడు జిల్లాలే నిర్ణయిస్తాయన్న మాట. ఏ పార్టీ ఈ మూడు జిల్లాలపై ఫోకస్ పెడితే, ఆ పార్టీయే గద్దె ఎక్కే ఛాన్స్ బలంగా ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు.

11



డీలిమిటేషన్ బిల్లుకు రాష్ట్రపతి సిఫార్సు!

లోక్‌సభ సీట్లు 850కి - అసెంబ్లీ సీట్లు 650కి!

1971 జనాభా లెక్కల ఆధారంగా 2051 వరకు కేటాయింపు

మహిళలకు 33% రిజర్వేషన్‌కు మార్గం

నవంబర్ 30 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిల్లు

డీఎంకే మద్దతు, ఇండియా కూటమి వ్యతిరేకత

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ , నవంబర్ 28, విజన్ ఆంధ్ర:

దేశ రాజకీయాల్లో సంచలనం రేపుతున్న డీలిమిటేషన్ బిల్లుకు రాష్ట్రపతి సిఫార్సు లభించింది. లోక్‌సభ స్థానాల గరిష్ట సంఖ్యను 850కి పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మేరకు రాష్ట్రపతి సిఫార్సుతో పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడానికి మార్గం సుగమమైంది.

11



డీలిమిటేషన్‌పై కేటీఆర్ క్లారిటీ!

దక్షిణాదికి అన్యాయం జరిగితే ఊరుకోం

- **తెలంగాణకు 26 ఎంపీ సీట్లు కావాలి!**
- **పార్లమెంట్‌లో దక్షిణాది 24% వాటాకు రక్షణ కావాలి**
- **2051 వరకు నిష్పత్తి మారకూడదు**
- **బీఆర్ఎస్ ఎంపీలు ప్రతిపాదనకు అనుకూలంగా ఓటేస్తారు: కేటీఆర్**

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ , నవంబర్ 28, విజన్ ఆంధ్ర:
డీలిమిటేషన్ అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమ పార్టీ స్టాండ్‌ను స్పష్టంగా ప్రకటించారు. దక్షిణ భారతదేశ పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో ఎటువంటి తగ్గుదల ఉండకూడదని, తెలంగాణకు జరిగే ఏ అన్యాయాన్నీ సహించేది లేదని ఆయన గట్టిగా చెప్పారు. డీలిమిటేషన్‌పై మా వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉందని, తెలంగాణ ప్రయోజనాలే తమకు పరమావధి అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న ప్రస్తుత 24 శాతం వాటాను కాపాడాలని తాము నిరంతరం డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు ముందున్నాయని, జనాభా పెరిగిన ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెంచి, దక్షిణాదిని తగ్గించడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు చేసినందుకు దక్షిణాదికి శిక్ష వేయడం సరికాదని, ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు.

02

తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసులు భాగస్వాములు కావాలి

- మంత్రి అజారుద్దీన్

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతకు ప్రతిరూపం

ప్రపంచ ప్రతిభ, పెట్టుబడులను రాష్ట్రంతో అనుసంధానించడమే లక్ష్యం



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 28, విజన్ ఆంధ్ర: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు)

02

యాసంగి రైతు బంధు కరువు సాయం కిందేనా?

- **రైతులకు ఇవ్వాల్సిన డబ్బుకు కేంద్రం దిక్కు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్!**
- **కరువు సాయం కోసం రూ.20 వేల కోట్ల ప్రతిపాదన**
- **అందులో రూ.9 వేల కోట్లు రైతు బంధుకే!**
- **పంట నష్టపరిహారానికి మాత్రం రూ.1,000 కోట్లే**
- **మొత్తంలో 44% ఎన్నికల హామీకే - రైతుల్లో ఆందోళన**

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ , నవంబర్ 28, విజన్ ఆంధ్ర:
యాసంగి సీజన్‌లో రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులను కూడా కరువు సాయం కింద ఇవ్వాలని కేంద్రాన్ని అడిగిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఇప్పుడు తెలంగాణలో పెద్ద చర్చకు దారితీసింది. రాష్ట్ర ప్రభుత్వం సొంత ఖజానా నుంచి ఇవ్వాల్సిన రైతు బంధును, కేంద్రం నుంచి వచ్చే కరువు సాయం నిధులతో ముడిపెట్టడం ఏంటని రైతులు, రైతు సంఘాలు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. కేంద్రం నుంచి నిధులు వస్తేనే రైతు బంధు అమలవుతుందా? అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కరువు సాయం కోసం కేంద్రానికి సమర్పించిన రూ.20 వేల కోట్ల ప్రతిపాదనల్లో ఏకంగా రూ.9 వేల కోట్లు రైతు బంధు పథకానికే ఇవ్వాలని ప్రతిపాదించడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. పంట నష్టపరిహారానికి మాత్రం కేవలం రూ.1,000 కోట్లు మాత్రమే కేటాయించాలని అడగడం, మొత్తం ప్రతిపాదనల్లో 44 శాతం ఎన్నికల హామీ అమలుకే కోరడం మరో విడ్డూరంగా మారింది. కరువు వస్తే పంట నష్టపోయిన రైతును ఆదుకోవడానికి ఇవ్వాల్సిన సాయాన్ని, రెగ్యులర్‌గా

02

సుప్రీంకోర్టు ఆదేశాలతో తిరుపరంకుండ్రం కొండపై వెలిగిన కార్తీక దీపం

- దశాబ్దాల వివాదానికి కీలక పరిణామం

- దీపోత్సవాన్ని వీక్షించి భావోద్వేగానికి గురైన భక్తులు

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 28, విజన్ ఆంధ్ర:
మధురై సమీపంలోని ప్రసిద్ధ తిరుపరంకుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగింపు కార్యక్రమం శనివారం (నవంబర్ 28) ఘనంగా నిర్వహించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొండపై ఉన్న రాతి స్తంభంపై కార్తీక దీపాన్ని వెలిగించారు. ఈ పవిత్ర ఘట్టాన్ని కళ్లారా వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న దీపోత్సవం సాకారం కావడంతో భక్తులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. కొందరు భక్తులు తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు.

02



కంచ గచ్చిబౌ భూమి తనఖా వెనుక రూ.10,000 కోట్ల కుంభకోణం!

సీబీఐ విచారణకు డిమాండ్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శ్రవణ్ దాసోజు

- **ఫ్యాబ్ సిటీ కేసులో హైకోర్టు సంచలన తీర్పు**
- **"Hopeless and Deplorable" అన్న న్యాయస్థానం**
- **ప్రభుత్వ భూమిని తాకట్టు పెట్టి ATMలా వాడుకుంటున్నారన్న శ్రవణ్**
- **రేవంత్ సర్కార్‌కు 5 సూటి ప్రశ్నలు**

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 28, విజన్ ఆంధ్ర:
తెలంగాణలో ప్రభుత్వ భూముల వ్యవహారం ఇప్పుడు పెద్ద కుంభకోణంగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ భూమి ఇప్పుడు ప్రజల ఆస్తి కాదు, ప్రైవేట్ ఆస్తిగా మారిందని, ప్రభుత్వాలు, బ్యాంకులు, ఆశ్రిత పెట్టుబడిదారుల మధ్య వ్యవస్థీకృత కుమ్మక్కుతో వేల కోట్ల రుణాల కోసం ప్రజల భూమిని తనఖా పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.
ఫ్యాబ్ సిటీ భూముల కేసును సీబీఐకి అప్పగిస్తూ తెలంగాణ హైకోర్టు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. ఈ వ్యవహారాన్ని హైకోర్టు "నిరాశాజనకమైనది మరియు అత్యంత శోచనీయమైనది - Hopeless and Deplorable" అని వ్యాఖ్యానించడం ప్రజా ఆస్తులను ప్రైవేట్ తాకట్టుకు వాడుకునే ధోరణికి గట్టి హెచ్చరిక అని డాక్టర్ దాసోజు పేర్కొన్నారు. ఫ్యాబ్ సిటీకి వర్తించిన న్యాయ ప్రమాణమే కంచ గచ్చిబౌలికీ వర్తించాలని, కంచ గచ్చిబౌలి 400 ఎకరాల తనఖా



02

తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు..

హెచ్ఎండీఏ నూతన కమిషనర్‌గా ఈవీ నరసింహారెడ్డి

హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీగా అజిత్ రెడ్డికి బాధ్యతలు

02

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

నేడే మహబూబ్‌నగర్‌లో ఎస్సై ప్రిలిమ్స్ మహా పరీక్ష!

- **జిల్లా వ్యాప్తంగా 163 BNSS నిషేధాజ్ఞలు ,**
- **ఒక్క పారపాటు చేస్తే కఠిన చర్యలే: ఎస్పీ జానకి,**
- **పరీక్ష కేంద్రాల చుట్టూ జిరాక్స్ షాపులు బంద్ ,**
- **మొబైల్, స్మార్ట్ వాచ్, బ్లూటూత్‌కు నో ఎంట్రీ ,**
- **అనుమానం వస్తే వెంటనే చర్యలు ,**
- **అభ్యర్థులు ఈ విషయాలు మర్చిపోకండి!**

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 29, విజన్ ఆంధ్ర:
నేడే (ఆదివారం, నవంబర్ 29, 2026) మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్సై (SCT SI) ప్రిలిమినరీ రాత పరీక్ష (TSLPRB-2026) జరుగుతోంది. వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ ప్రతిష్టాత్మక పరీక్షలో ఎలాంటి అవకతవకలకు, మాల్‌ప్రాక్టీస్‌కు, పేపర్ లీక్‌కు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ



02

తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు..

పాలనాపరమైన అవసరాల దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం పలువురు ఐఏఎస్, నాన్-కేడర్ అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిధిలోని కీలక విభాగాలైన హెచ్ఎండీఏ, హైదరాబాద్ మెట్రో రైల్, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జీహెచ్ఎంసీ పరిధిలో పలు మార్పులు చేర్పులు చేపట్టింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జీవో ఆర్టీ నెం. 1740 ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన అధికారులు, వారికి కేటాయించిన పోస్టింగుల వివరాలు:

సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్ (2009): ఇప్పటివరకు హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్న సర్ఫరాజ్ అహ్మద్‌ను మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (హెచ్ఎండీఏ పరిధి) ప్రభుత్వ కార్యదర్శిగా బదిలీ చేశారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లకు ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఈవీ నరసింహారెడ్డి, ఐఏఎస్ (2017): మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న ఈయనను హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా నియమించారు. దీనితో పాటు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతల్లో (ఖీూజ) కొనసాగుతారు.

బి. అజిత్ రెడ్డి, ఐడీఈఎస్ (2012): పరిశ్రమల శాఖకు చెందిన ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవోగా ఉన్న అజిత్ రెడ్డికి హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు (ఖీూజ) అప్పగించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతల్లో ఉన్న సర్ఫరాజ్ అహ్మద్‌ను రిలీవ్ చేశారు.

మయాంక్ మిట్టల్, ఐఏఎస్ (2020): హైదరాబాద్ జలమండలి (ఎవీఔ&ూదీ) జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న మయాంక్ మిట్టల్‌కు జీహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు కేటాయించారు.

కె. చంద్రకళ: శంషాబాద్ జోనల్ కమిషనర్ బాధ్యతల నుంచి ఈమెను హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (కోర్ అర్బన్ రీజియన్, ల్యాండ్ పూలింగ్, మెట్రో రైల్) గా బదిలీ చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (ఎ+జూ) ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ) గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఐ.ఈ.ఎస్.ఎస్.డి. మనోజ్, ఐఏఎస్ (2023): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న మనోజ్‌ను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది.

పి. రాము: వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ (స్టేట్ ఆడిట్) గా ఉన్న రామును పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక అధికారి (ప్రాజెక్ట్స్) గా బదిలీ చేశారు.

వి. శ్రీనివాస్ రెడ్డి: విద్యాశాఖ ప్రత్యేక అధికారి బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ, తన మాతృ శాఖకు రిపోర్ట్ చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది.

రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన, నగరాభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతంగా సాగేందుకు అనుగుణంగా ప్రభుత్వం ఈ నియామకాలు చేపట్టింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

కంచ గచ్చిబౌ భూమి తనఖా వెనుక రూ.10,000 కోట్ల కుంభకోణం!

వ్యవహారంపై కూడా కాలపరిమితితో కూడిన సీబీఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఫ్యాబ్ సిటీ - రూ.1 అద్దెతో మొదలై రూ.640 కోట్ల బకాయిగా మారిన కథ

ఈ కుంభకోణం ఎలా మొదలైందో డాక్టర్ దాసోజు కాలక్రమంతో సహా వివరించారు. 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రావిర్యాలలోని ఫ్యాబ్ సిటీలో 'సెమ్ ఇండియా ఫ్యాబ్' సంస్థకు ఏడాదికి ఎకరానికి కేవలం రూ.1 నామమాత్రపు అద్దెతో, 66 ఏళ్ల లీజుకు 100 ఎకరాల విలువైన భూమిని కేటాయించింది. చిప్ తయారీ ఫ్యాక్టరీ పెడతామని చెప్పి తీసుకున్న ఆ సంస్థ అక్కడ ఒక్క ఇటుక కూడా వేయలేదు. దీంతో ఫిబ్రవరి 2010లో ప్రభుత్వం 78 ఎకరాలను వెనక్కి తీసుకుంది. కానీ అసలు ట్విస్ట్ ఆ తర్వాతే మొదలైంది. ప్రభుత్వం వెనక్కి తీసుకున్న భూమితో సహా అదే స్థలాన్ని ఆగస్టు 2011లో, అంటే కేవలం 18 నెలల్లోనే, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తనఖాగా అంగీకరించి సుమారు రూ.500 కోట్ల రుణం మంజూరు చేసింది. నేడు ఆ బకాయిలు రూ.640 కోట్లు దాటాయి. 2026 నాటికి దాదాపు రెండు దశాబ్దాలు గడిచినా, ఆ స్థలంలో అసంపూర్తిగా ఉన్న ఒక అస్థిపంజరం లాంటి షెడ్డు తప్ప మరేమీ లేదు. "ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే భూమిని కేటాయించాయి, మెజారిటీ భూమిని వెనక్కి తీసుకున్న తర్వాత కూడా దానిని తనఖా పెట్టడానికి అనుమతించాయి, వారి కళ్లముందే ఆ రుణం మొండిబకాయిగా - ఫీూగా మారడాన్ని చూస్తూ ఉండిపోయాయి. ఇది నిర్లక్ష్యం కాదు, కుమ్మక్కు" అని శ్రవణ్ విమర్శించారు.

బీఆర్ఎస్ హయాంలో భూమిని కాపాడాం - కాంగ్రెస్ హయాంలో తాకట్టు పెడుతున్నారు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆస్తులను కాపాడేందుకు ఎలా కృషి చేసిందో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తాకట్టు పెడుతోందో డాక్టర్ దాసోజు పోల్చి చూపించారు. ఆగస్టు 2023లో ఫ్యాబ్ సిటీలోని మొత్తం 100 ఎకరాలను వెనక్కి తీసుకునే అధికారిక ప్రక్రియను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ నిర్ణయం న్యాయ సమీక్షలోనూ నిలబడింది. హైకోర్టు ఎస్బీఐకి ఎలాంటి ఊరటనివ్వడానికి నిరాకరించింది. 2017లో పసిఫిక్ హాస్పిటల్స్ రూ.22 కోట్లకు తనఖా పెట్టిన ఐటీ-జోన్ భూమిని బ్యాంకు వేలం వేయకుండా అడ్డుకుని కేటాయింపు రద్దు చేశాం. 2018లో నిబంధనల ప్రకారం పనిచేయని 95 పరిశ్రమల నుంచి 448 ఎకరాలను వెనక్కి తీసుకున్నాం. రావిర్యాలలో కేటాయించిన భూమిని ఎల్ఐసీ వద్ద రూ.120 కోట్లకు తనఖా పెట్టిన మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి సంస్థపై విచారణకు ఆదేశించాం. కేటాయింపు నిబంధనలు ఉల్లంఘించి తనఖా పెట్టిన భూములను వెనక్కి తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని బ్యాంకులకు లిఖితపూర్వకంగా స్పష్టం చేశాం అని ఆయన వివరించారు.

6 దశల మోసం - కంచ గచ్చిబౌలిలోనూ అదే స్క్రిప్ట్

ఈ మోసం ఎలా జరుగుతుందో డాక్టర్ దాసోజు 6 దశల్లో వివరించారు - 1. భారీ పెట్టుబడుల ప్రకటన చేయడం, 2. నామమాత్రపు అద్దెకు ప్రభుత్వ భూమిని పొందడం, 3. ఎన్ఓసీలు సంపాదించడం, 4. ఆ భూమిని మార్కెట్ విలువకు తనఖా పెట్టడం, 5. రుణం ఎగ్గొట్టడం, 6. చివరకు ప్రజల భూమిని వేలం వేయడానికి బ్యాంకులు ప్రభుత్వంతో కోర్టుల్లో పోరాడటం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి విషయంలో ఇదే స్క్రిప్ట్‌ను అనుసరిస్తోందని ఆయన ఆరోపించారు. ఒక జీవో ద్వారా ఆ భూమిని టీజీఐఐసీకి బదిలీ చేసి, ప్రభుత్వ గ్యారెంటీతో ఐసీఐసీఐ బ్యాంకులో తనఖా పెట్టి రూ.10,000 కోట్లు సమీకరిస్తున్నారని పేర్కొన్నారు. ఫ్యాబ్ సిటీ కేసులో ఎస్బీఐ తనఖీ ప్రక్రియను హైకోర్టు ప్రశ్నించింది. కంచ గచ్చిబౌలి విషయంలోనూ అదే న్యాయ, ఆర్థిక పరిశీలన జరగాలి అంటూ ఆయన 3 కీలక ప్రశ్నలు వేశారు - టీజీఐఐసీకి ఆ భూమిపై మ్యుటేషన్ జరిగిన యాజమాన్య హక్కు ఉందా, లేక కేవలం జీవో మాత్రమే ఉందా? రూ.10,000 కోట్ల రుణం ఇచ్చే ముందు ఐసీఐసీఐ బ్యాంకు ఎలాంటి తనఖీలు చేసింది? కోర్టులు తనఖాను కొట్టివేస్తే ఆ రూ.10,000 కోట్ల భారం ప్రమోటర్లపై పడుతుందా, తెలంగాణ పన్ను చెల్లింపుదారులపై పడుతుందా?

రేవంత్ సర్కార్‌కు 5 సూటి ప్రశ్నలు - 4 డిమాండ్లు

రేవంత్ ప్రభుత్వం ఈ 5 అంశాలపై సమాధానం చెప్పాలని శ్రవణ్ డిమాండ్ చేశారు - 1. కేటాయించిన భూముల్లో నేడు ఎన్ని ఎకరాలు, ఏయే బ్యాంకుల్లో, ఎంత మొత్తానికి తనఖాలో ఉన్నాయి? 2. 78 ఎకరాలు వెనక్కి తీసుకున్న తర్వాత కూడా 2011లో ఎన్ఓసీలు ఇచ్చిన అధికారులు ఎవరు? 3. డిసెంబర్ 4న హైకోర్టు ముందు ప్రతి ఎన్ఓసీ, ఫైలు పెడతారా? 4. కంచ గచ్చిబౌలి రుణ నిబంధనలు, టైటిల్ పత్రాలు, చెల్లింపు ప్రణాళిక బహిరంగపరుస్తారా? 5. కోర్టులో బీఆర్ఎస్ హయాం భూ-స్వాధీన ఉత్తర్వులను బలంగా సమర్థిస్తారా, లేక ఎస్బీఐ, ప్రైవేట్ ప్రమోటర్లకు అవకాశం ఇస్తారా? చివరగా 4 డిమాండ్లు పెట్టారు - 2004 నుంచి తనఖా పెట్టిన అన్ని భూముల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలి, బ్యాంకులు తనఖీ చేసేలా భూకేటాయింపుల పబ్లిక్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలి, రుణాలను ఎస్క్రో ఖాతాల్లో ఉంచి నిర్మాణ పురోగతి తర్వాతే దశలవారీగా విడుదల చేయాలి, కంచ గచ్చిబౌలిపై సీబీఐ విచారణ జరపాలి. "ప్రభుత్వ భూమి అనేది ప్రజల కోసం ప్రభుత్వం వద్ద ఉన్న ధర్మకర్తృత్వ ఆస్తి - ఎతీబర్. అది ఆశ్రిత పెట్టుబడిదారులకు ప్రైవేట్-ూవీ కాదు, కమీషన్ల కోసం వాడుకునే సాధనం అంతకన్నా కాదు. పూచీకత్తు లేదని పేద రైతులు, చిన్న పారిశ్రామికవేత్తల రుణాలను తిరస్కరించే బ్యాంకులు, ఎలాంటి తనఖీలు లేకుండా కార్పొరేట్లకు వేల కోట్లు ఇవ్వడం క్రోనీ క్యాపిటలిజానికి నిదర్శనం" అని శ్రవణ్ దాసోజు స్పష్టం చేశారు.

యాసంగి రైతు బంధు కరువు సాయం కిందేనా?

ఇవ్వాల్సిన రైతు బంధుకు మళ్లించడం సరికాదని విమర్శలు వస్తున్నాయి.

అసలు ప్రతిపాదన ఏంటి?

కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి పంపిన కరువు సాయం ప్రతిపాదనలను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన అంశాలు బయటపడుతున్నాయి. వ్యవసాయ శాఖకు రూ.10 వేల కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.186 కోట్లు, తాగునీటి అవసరాలకు రూ.2,250 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.7,800 కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని కోరింది. అందులో వ్యవసాయ శాఖకు అడిగిన రూ.10 వేల కోట్లలో రూ.9 వేల కోట్లు రైతు బంధు కోసమే, పంట నష్టపరిహారానికి మాత్రం రూ.1,000 కోట్లు మాత్రమే ప్రతిపాదించింది. అంటే కరువు వల్ల పంటలు ఎండిపోయి, చేతికి వచ్చిన పంట నష్టపోయి, అప్పుల్లో కూరుకుపోయిన రైతుకు ఇవ్వాల్సిన నష్టపరిహారం కేవలం రూ.1,000 కోట్లు, కానీ ప్రతి సీజన్‌లో ప్రభుత్వం రెగ్యులర్‌గా ఇవ్వాల్సిన రైతు బంధుకు రూ.9 వేల కోట్లు. ఇది ఎలా న్యాయం అని రైతులు నిలదీస్తున్నారు. కరువు సాయం అంటేనే కరువు వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవడం. వలసలు ఆపడం, తాగునీరు అందించడం, పశువులకు మేత, ఉపాధి కల్పించడం. కానీ ఇక్కడ కరువు సాయం పేరుతో రైతు బంధు బిల్లును కేంద్రం మీదకు నెట్టే ప్రయత్నం జరుగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

రాష్ట్ర ఖజానాలో దబ్బుండి కూడా ఇవ్వకపోవడం దారుణం

మరోవైపు రాష్ట్ర విపత్తు స్పందన నిధిలో - ఫాణ=ఖీలో రూ.2,250 కోట్లు అందుబాటులో ఉన్నప్పటికీ, పంట నష్టపోయిన రైతులకు తక్షణ సాయం కూడా అందించకపోవడం దారుణమని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. చేతిలో దబ్బుండి కూడా రైతును ఆదుకోకపోవడం ఏంటని, కేంద్రం నుంచి నిధులు వచ్చే వరకు రైతు ఎదురుచూడాలా అని ప్రశ్నిస్తున్నారు. కరువు ప్రకటించిన మండలాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోర్లు ఎండిపోయాయి, పంటలు ఎండిపోయాయి, పశువులకు మేత లేదు, తాగునీటికి కష్టాలు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం వెంటనే ఫాణ=ఖీ నిధుల నుంచి పంట నష్టపరిహారం ఇవ్వాలి. కానీ ప్రభుత్వం మాత్రం కేంద్రానికి లేఖలు రాస్తూ కాలయాపన చేస్తోందని ఆరోపణలు వస్తున్నాయి.

రైతు బంధు అంటే ఎన్నికల హామీ - కరువు సాయం అంటే వేరు

రైతు బంధు అనేది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ. యాసంగి, వానాకాలం రెండు సీజన్లలో రైతుకు పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ.7,500 చొప్పున ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. దీనికి బడ్జెట్‌లో నిధులు కేటాయించి, సొంత ఖజానా నుంచి ఇవ్వాలి. కానీ దానిని కరువు సాయంలో కలపడం వల్ల రెండు నష్టాలు జరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఒకటి - కేంద్రం కరువు సాయం నిధులను రైతు బంధు కోసం ఇవ్వదు. ఎందుకంటే కరువు సాయం నిబంధనల ప్రకారం రైతు బంధు వంటి రెగ్యులర్ పథకాలకు నిధులు ఇవ్వరు. దీంతో మొత్తం ప్రతిపాదననే కేంద్రం తిరస్కరించే ప్రమాదం ఉంది. రెండు - కేంద్రం నిధులు ఇచ్చే వరకు రైతు బంధు ఆలస్యం అవుతుంది. యాసంగి సీజన్‌లో విత్తనాలు, ఎరువులు కొనడానికి రైతుకు డబ్బు అవసరమైన సమయంలో రైతు బంధు రాకపోతే రైతు అప్పులపాలు అవుతాడు. ఇప్పటికే యాసంగి సీజన్ మొదలైంది. రైతులు పొలం దున్ని, విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ రైతు బంధు డబ్బు ఎప్పుడు వస్తుందో తెలియక అయోమయంలో ఉన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తేనే రైతు బంధు ఇస్తారా? అంటే మా డబ్బు ఢిల్లీ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాలా? అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపక్షాల విమర్శలు - రైతుల ఆందోళన

బీఆర్ఎస్ నేతలు ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. తమ హయాంలో రైతు బంధును సొంత ఖజానా నుంచి, సమయానికి, రైతుల ఖాతాల్లో వేశామని, కరువు వచ్చినా, వరదలు వచ్చినా రైతు బంధు ఆగలేదని వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును కరువు సాయంతో ముడిపెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తోందని ఆరోపిస్తున్నారు. బీజేపీ నేతలు కూడా ఇదే విషయాన్ని లేవనెత్తుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను కేంద్రంపై నెట్టడం సరికాదని, ఫాణ=ఖీలో ఉన్న రూ.2,250 కోట్లను వెంటనే రైతులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రైతు సంఘాల నేతలు మాత్రం ఒకటే అడుగుతున్నారు - మాకు కావాల్సింది పంట నష్టపరిహారం, రైతు బంధు రెండూ. కరువు వల్ల నష్టపోయిన పంటకు నష్టపరిహారం వెంటనే ఇవ్వండి. యాసంగి పెట్టుబడి కోసం రైతు బంధును సమయానికి ఇవ్వండి. రెండింటినీ కలిపి ఒకటిగా చూపించి రైతును మోసం చేయకండి.

ఇప్పుడు ఏం చేయాలి?

రైతులు కోరుకుంటున్నది చాలా స్పష్టం. ఫాణ=ఖీలో ఉన్న రూ.2,250 కోట్లను వెంటనే పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా పంచాలి. రైతు బంధును రాష్ట్ర బడ్జెట్ నుంచి, యాసంగి సీజన్ మొదలయ్యేలోపే రైతుల ఖాతాల్లో వేయాలి. కరువు సాయం కోసం కేంద్రాన్ని అడిగేటప్పుడు పంట నష్టపరిహారం, తాగునీరు, పశుగ్రాసం, ఉపాధి వంటి అంశాలకే ప్రాధాన్యత ఇవ్వాలి, ఎన్నికల హామీలను అందులో కలపకూడదు. మొత్తంగా చూస్తే, రూ.20 వేల కోట్ల ప్రతిపాదనలో రూ.9 వేల కోట్లు రైతు బంధుకే అడగడం, పంట నష్టపరిహారానికి కేవలం రూ.1,000 కోట్లు మాత్రమే అడగడం, ఫాణ=ఖీలో డబ్బుండి కూడా రైతును ఆదుకోకపోవడం - ఈ మూడు అంశాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలకు దారితీశాయి. మరి ప్రభుత్వం ఈ విమర్శలకు ఎలా స్పందిస్తుంది? రైతు బంధును వెంటనే విడుదల చేస్తుందా? పంట నష్టపరిహారాన్ని పెంచుతుందా? అనేది రాబోయే రోజుల్లో తేలనుంది. రైతు మాత్రం ఇప్పుడు ఒకే ప్రశ్న అడుగుతున్నాడు - మా డబ్బు మాకు ఎప్పుడు వస్తుంది?

నేడే మహబూబ్‌నగర్‌లో ఎస్సై ప్రిలిమ్స్ మహా పరీక్ష!



శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

పరీక్షా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. నిన్న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ మైదానంలో పరీక్ష బందోబస్తు విధులకు హాజరైన జిల్లా పోలీస్ అధికారులకు, ఇతర జిల్లాల నుంచి బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీస్ సిబ్బందికి ఎస్పీ విధి నిర్వహణపై బ్రీఫింగ్ ఇచ్చారు.

పరీక్ష అంటే కేవలం పరీక్ష కాదు - వేల కుటుంబాల భవిష్యత్తు

ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ, "ఎస్సై నియామక పరీక్ష ఎంతో మంది అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉంది. ఒక అభ్యర్థి సంవత్సరాల తరబడి కష్టపడి చదివి ఈ పరీక్ష రాస్తాడు. అలాంటి పరీక్షలో ఒక్క చిన్న అవకతవక జరిగినా, నిజాయితీగా చదివిన అభ్యర్థికి అన్యాయం జరుగుతుంది. పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకం పోతుంది. అందుకే పూర్తి పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి పాటించాలి" అని సూచించారు.

ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా, సమయపాలనతో నిర్వహించాలని ఆమె ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు కేటాయించిన సిబ్బంది నేడు ఉదయాన్నే ముందుగానే చేరుకుని విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, పరీక్ష ముగిసే వరకు తమ పోస్టు వదిలి వెళ్లకూడదని చెప్పారు.

నేడు పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు

నేడు పరీక్షా కేంద్రాల వద్ద అనధికార వ్యక్తులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ప్రవేశించకుండా కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. అభ్యర్థులను హాల్‌టికెట్, గుర్తింపు పత్రాల ఆధారంగా మాత్రమే అనుమతించాలని, పరీక్షా నిబంధనల అమలులో ఎలాంటి మినహాయింపులు ఉండకూడదని స్పష్టం చేశారు.

నేడు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 దీఛీూ నిషేధాజ్ఞలు కచ్చితంగా అమలవుతున్నాయి. అనధికార గుమికూడింపులను నియంత్రిస్తున్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలు నేడు మూసివేయించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని, అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు.

మాల్‌ప్రాక్టీస్ చేస్తే జైలే!

ఏవైనా అనుమానాస్పద సంఘటనలు, మాల్‌ప్రాక్టీస్ ప్రయత్నాలు గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. పరీక్షా నిర్వహణ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని చెప్పారు.

ఇటీవల రాష్ట్రంలో పలు నియామక పరీక్షల్లో పేపర్ లీక్, మాల్‌ప్రాక్టీస్ ఘటనలు జరగడంతో, ఈసారి పోలీస్ శాఖ మరింత అప్రమత్తంగా ఉంది. సీసీ కెమెరాలు, ఫ్రిస్కింగ్, బయోమెట్రిక్ వెరిఫికేషన్ వంటి అంశాలను కూడా కఠినంగా అమలు చేస్తున్నారు.

అభ్యర్థులకు ఎస్పీ సూచనలు - ఈ తప్పులు చేయకండి

అభ్యర్థులు నేడు హాల్‌టికెట్‌తో పాటు ఒరిజినల్ ఆధార్ కార్డు / గుర్తింపు పత్రం తప్పనిసరిగా తీసుకురావాలి. మొబైల్ ఫోన్, స్మార్ట్ వాచ్, బ్లూటూత్ డివైస్, కాలిక్యులేటర్, ఇయర్ ఫోన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అస్సలు అనుమతించరు. పరీక్షకు కనీసం గంట ముందే కేంద్రానికి చేరుకోవాలి. ఆలస్యంగా వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరు. తల్లిదండ్రులు, బంధువులు పరీక్షా కేంద్రం లోపలికి రాకూడదు. కేంద్రం బయట గుమికూడవద్దు. పోలీస్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, సమన్వయంతో విధులు నిర్వహించి నేటి పరీక్షను విజయవంతం చేయాలని ఎస్పీ జానకి ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో నేడు పరీక్ష ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆమె తెలిపారు.

డీలిమిటేషన్‌పై కేటీఆర్ క్లారిటీ!

2051 వరకు రక్షణ - సీట్లు 50% పెంచాలి

డీలిమిటేషన్ విషయంలో కేటీఆర్ ఒక కీలకమైన ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. 2051 వరకు అంతర్రాష్ట్ర ప్రాతినిధ్య నిష్పత్తి మారకుండా రక్షణ కల్పిస్తూ, సీట్లను 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని ఆయన చెప్పారు. ఈ ప్రతిపాదన అమలైతే తెలంగాణ లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు పెరుగుతాయని కేటీఆర్ వివరించారు. అంటే ప్రస్తుతం ఉన్న నిష్పత్తిని ఏ రాష్ట్రానికీ తగ్గకుండా, మొత్తం సీట్ల సంఖ్యను పెంచడం ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు జనాభా ప్రకారం సీట్లు పెరిగినా, దక్షిణాది వాటా తగ్గకుండా చూడాలని, అందుకే 50 శాతం సీట్ల పెంపుదల అవసరమని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా, తమ ముగ్గురు రాజ్యసభ ఎంపీలు ఈ ప్రతిపాదనకు అనుకూలంగా ఓటు వేస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో బిల్లు వచ్చినప్పుడు బీఆర్ఎస్ ఎంపీలు తెలంగాణ గొంతుకగా నిలబడతారని, ఏ పార్టీతోనూ రాజీ పడబోమని ఆయన చెప్పారు.

మహిళా రిజర్వేషన్‌కు మద్దతు

మహిళా రిజర్వేషన్లకు తాము ఎల్లప్పుడూ మద్దతు ఇచ్చామని, దాని అమలుకు కట్టుబడి ఉన్నామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్‌లో, అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కావాలని, డీలిమిటేషన్‌తో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన

కేటీఆర్ ప్రకటన ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో చర్చకు దారితీసింది. తమిళనాడు సీఎం స్టాలిన్, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నేతలు కూడా ఇదే విషయాన్ని లేవనెత్తుతున్నారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర నష్టం జరుగుతుందని, ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ప్రతిపాదనకు దక్షిణాది పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. తెలంగాణ విషయానికి వస్తే, రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు కూడా పెరగాలని బీఆర్ఎస్ కోరుకుంటోంది. ప్రస్తుతం 119 ఉన్న అసెంబ్లీ సీట్లు డీలిమిటేషన్ తర్వాత 153కు పైగా పెరుగుతాయని అంచనా. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే 80 నుంచి 90 సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఈ విషయంలో కూడా తెలంగాణకు న్యాయం జరగాలని కేటీఆర్ కోరుతున్నారు.

కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్న బీఆర్ఎస్

బీఆర్ఎస్ ఇప్పుడు డీలిమిటేషన్ అంశాన్ని జాతీయ స్థాయిలో బలంగా వినిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా, అన్ని రాష్ట్రాల అభిప్రాయం తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణకు ఒక్క సీటు కూడా తగ్గకుండా, 26 ఎంపీ సీట్లు వచ్చేలా చూడాలని ఆయన అన్నారు. మరోవైపు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కూడా డీలిమిటేషన్‌పై తమ వైఖరిని చెప్పాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఢిల్లీ పెద్దలకు తలొగ్గుతున్నారని, తెలంగాణ ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడటం లేదని కేటీఆర్ విమర్శించారు. మొత్తంగా చూస్తే, డీలిమిటేషన్ అంశం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగింది. కేటీఆర్ ప్రకటనతో బీఆర్ఎస్ తన స్టాండ్‌ను స్పష్టం చేసింది

సంపాదకీయం

ఐదంచల వ్యూహంతో బీజేపీ

'మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం, లోక్‌సభ స్థానాల పెంపు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు బిజెపి ఐదు ప్రధాన వ్యూహాలతో ముందుకెళ్తోంది. నవంబర్ 30 నుంచి లోక్‌సభ, డిసెంబర్ 2 నుంచి రాజ్యసభ సమావేశాలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో రాజకీయ సమీకరణాలపై కసరత్తు ముమ్మరమైంది. ఏప్రిల్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేకపోయింది. ఈసారి సంఖ్యాబలాన్ని పెంచుకోవడంపై బిజెపి దృష్టి సారించింది. విపక్ష పార్టీల్లో చీలికలు, ప్రాంతీయ పార్టీల మద్దతు, ఎంపిల గైర్హాజరు వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి,కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీలతో విడివిడిగా చర్చలు జరిపి మద్దతు కూడగట్టడం బిజెపి తొలి వ్యూహంగా కనిపిస్తోంది. మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఇస్తున్న పార్టీలను డీలిమిషన్ అంశంలో ఒప్పించేందుకు ప్రయత్నించవచ్చు. విపక్ష ఎంపిలు కొందరు బిల్లుకు అనుకూలంగా ఓటు వేయడం లేదా ఓటింగ్‌కు దూరంగా ఉండడం జరిగితే ప్రభుత్వానికి ప్రయోజనం కలగవచ్చు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశం ఉందని దక్షిణాది పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం జరగకూడదనే వాదన బలంగా వినిపిస్తోంది. రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్య నిష్పత్తిని కొనసాగించేలా హామీ ఇవ్వడం ద్వారా డిఎంకె వంటి ప్రాంతీయ పార్టీలను ఒప్పించేందుకు బిజెపి ప్రయత్నించవచ్చు. అయితే దీనిపై అధికారికంగా తుది నిర్ణయం వెలువడలేదు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే అంశాన్ని ప్రజల్లోకి విస్త?తంగా తీసుకెళ్లాలని బిజెపి భావిస్తోంది. మహిళా ఓటర్లను ఆకర్షించడంతోపాటు మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలద్వారా ప్రచారం చేయవచ్చు. బిల్లుకు మద్దతు ఇస్తున్నామని చెబుతూ, దాని అమలుకు అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ విపక్షాలపై రాజకీయ విమర్శలు చేసే అవకాశం ఉంది. అయితే మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఇస్తూనే డీలిమిషన్‌ను వేరుగా చూడాలని విపక్షాలు కోరుతున్నాయి. డిఎంకె, సమాజ్‌వాదీ పార్టీ, ఇతర ప్రాంతీయ పార్టీలతో చర్చలు జరిపి బిల్లుకు మద్దతు పొందడం మరో వ్యూహం. రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగదని భరోసా ఇవ్వడం ద్వారా రాజకీయ విభేదాలను తగ్గించే ప్రయత్నం చేయవచ్చు. అయితే ఈ పార్టీల మద్దతు లభిస్తుందనే విషయంలో ఇప్పటివరకు స్పష్టత లేదు. ప్రత్యేక మెజారిటీ సాధన: రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి సభ మొత్తం సభ్యుల్లో సగానికి పైగా మద్దతుతోపాటు, ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యుల్లో కనీసం మూడింట రెండొంతుల మంది అనుకూలంగా ఓటు వేయాలి. లోక్‌సభ, రాజ్యసభల్లో విడివిడిగా ఈ మెజారిటీ సాధించాల్సి ఉంటుంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావడంతోపాటు ఇతర పార్టీల మద్దతు కూడగట్టడం బిజెపికి అత్యంత కీలకం. ఎంపిల గైర్హాజరు వల్ల ఓట్ల లెక్క మారవచ్చు. అయితే అవసరమైన ప్రత్యేక మెజారిటీ సాధించకుండా బిల్లు ఆమోదం పొందదు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసుకుం బిజెపికి మహిళా ఓటర్లలో రాజకీయ ప్రయోజనం కలగవచ్చు. అదే సమయంలో డీలిమిషన్ వల్ల రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్యంలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. విపక్షాల ఐక్యత, దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలు, రాజ్యసభలో సంఖ్యాబలం ప్రభుత్వానికి సవాలుగా మారనున్నాయి. మహిళా రిజర్వేషన్‌ను డీలిమిషన్‌తో అనుసంధానించకుండా అమలు చేయాలన్న విపక్షాల డిమాండ్‌పై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది కీలకం. పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు రూపం, రాజకీయ మద్దతు, ఓటింగ్ సమీకరణాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు 2023లో నారీ శక్తి వందన్ అధినియమ్ బిల్లు పార్లమెంటు ఆమోదం పొందిన సంగతి తెలిసిందే. అయితే ఈ రిజర్వేషన్ల అమలును జనగణన, ఆ తర్వాత చేపట్టే డీలిమిటేషన్ ప్రక్రియతో అనుసంధానించారు. ఇప్పుడు 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లను అమల్లోకి తీసుకురావాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలను ముందుకు తెస్తోంది. ఈ ప్రక్రియ కోసం ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన 3 బిల్లులను మళ్లీ ముందుకు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది.రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026: లోక్‌సభ గరిష్ఠ సభ్యుల సంఖ్యను 850కి పెంచడం, మహిళా రిజర్వేషన్ల అమలుకు మార్గం కల్పించడం. డీలిమిటేషన్ బిల్లు , 2026: లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు.కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026: ఢిల్లీ, పుదుచ్చేరి, జమ్మూకశ్మీర్ ఎన్నికల వ్యవస్థకు అవసరమైన మార్పులు చేయడం.రాజ్యాంగ సవరణ బిల్లు కావడంతో పార్లమెంట్‌లో సాధారణ మెజారిటీ సరిపోదు. సభకు హాజరై ఓటు వేసిన సభ్యుల్లో కనీసం మూడింట రెండొంతుల మంది మద్దతుతోపాటు.. సభ మొత్తం సభ్యుల సంఖ్యలో మెజారిటీ మద్దతు కూడా అవసరం. ప్రస్తుతం లోక్‌సభలో 543 స్థానాలకు గాను 3 ఖాళీలు ఉండటంతో క్రియాశీల సభ్యుల సంఖ్య 540గా ఉందని నివేదికలు పేర్కొంటున్నాయి. సభ్యులందరూ ఓటింగ్‌లో పాల్గొంటే బిల్లు ఆమోదం పొందడానికి కనీసం 360 మంది మద్దతు అవసరం. ఇక బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమికి సుమారు 320 మంది ఎంపీల మద్దతు ఉన్నట్లు అంచనా. దీంతో బిల్లు ఆమోదం పొందాలంటే కూటమికి వెలుపల ఉన్న పార్టీల మద్దతు ఇప్పుడు అత్యంత కీలకం కానుంది. వైసీపీ సహా కొన్ని ప్రాంతీయ పార్టీలు తీసుకునే నిర్ణయాలు.. ఈ బిల్లు ఆమోదం పొందే ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది.ఈ ఏడాది ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు అవసరమైన ప్రత్యేక మెజారిటీ సాధించలేకపోయింది. అప్పట్లో 528 మంది ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొనగా.. బిల్లు ఆమోదానికి అవసరమైన 352 ఓట్లకు 54 ఓట్లు తక్కువగా వచ్చాయి. దీంతో నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. అయితే ఆ తర్వాత ప్రతిపక్ష శిబిరం నుంచి సుమారు 26 మంది ఎంపీలు బయటకు వచ్చి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే పరిస్థితి ఏర్పడిందని తాజా నివేదికలు చెబుతున్నాయి. ఇందులో తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది తిరుగుబాటు ఎంపీలు, శివసేన (యూబీటీ) నుంచి ఆరుగురు ఎంపీలు ఉన్నట్లు పేర్కొంటున్నాయి. అయినప్పటికీ ప్రత్యేక మెజారిటీకి అవసరమైన సంఖ్యను చేరుకోవాలంటే ఎన్‌డీఏ మరికొన్ని పార్టీల మద్దతు కూడగట్టాల్సి ఉంటుంది.లోక్‌సభతోపాటు రాజ్యసభలో కూడా బిల్లుకు ప్రత్యేక మెజారిటీ సాధించాల్సి ఉంటుంది. రాజ్యసభలో క్రియాశీల సభ్యుల సంఖ్య సుమారు 244గా ఉండటంతో.. సభ్యులందరూ ఓటింగ్‌లో పాల్గొంటే కనీసం 164 మంది మద్దతు అవసరమని అంచనా. ఎన్‌డీఏకు అక్కడ కూడా అవసరమైన సంఖ్యను చేరుకోవడానికి ఇతర పార్టీల మద్దతు అవసరం అవుతుంది.

హైరింగ్ సెంటర్లపై సిబ్బందికి అవగాహన రైతులు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ

దహేగావ్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): దహేగావ్ మండలంలో శనివారం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో పీఏసీఎస్ సిబ్బంది, ఎఫ్‌పీఓ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, ఏఈఓలకు కస్టమ్ హైరింగ్ సెంటర్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటు కోసం వివిధ యూనిట్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. కస్టమ్ హైరింగ్ సెంటర్ల ద్వారా రూ. 20 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించనున్నట్లు వివరించారు. ఈ పథకం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు అందుబాటులోకి వచ్చి సాగు పనులు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. వ్యవసాయ పనుల్లో యంత్రాల వినియోగం పెరగడం వల్ల సమయం, ఖర్చు తగ్గడంతో పాటు రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని అన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ ఎప్పటికప్పుడు సొసైటీలు, ఎఫ్‌పీఓలు, రైతులను ప్రోత్సహించే విధంగా వివిధ సబ్సిడీ పథకాలను అందుబాటులో ఉంచుతోందని



తెలిపారు. పథకాల వివరాలను రైతులకు చేరవేయడంలో సంబంధిత సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సూచించారు. రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని అన్నారు. సాగు విషయంలో రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ప్రకాష్, ఎఫ్‌పీఓ సిబ్బంది, పీఏసీఎస్ సిబ్బంది, ఏఈఓలు ఆదిత్య, క్లస్టర్ ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కీలక పాత్ర పోషించాలి: ఎమ్మెల్యే నాయిని

ఓటు చోరీని అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రతి బూత్ స్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలి: ఏఐసీసీ అబ్జర్వర్ కె.బి.ఆర్. నాయుడు

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన లి"ఓట్ బచావో -- దేశ్ బచావో, ఫేజ్-3 వరంగల్ క్లస్టర్ సమావేశం"లిలో వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏలు), డివిజన్ అధ్యక్షులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్, టీపీసీసీ కోఆర్డినేటర్ బి.ఆర్. నాయుడు హాజరుకాగా, టీపీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, దుద్దిళ్ల శ్రీనివాస్, మహమ్మద్ ఆయూబ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో చోటుచేసుకున్న పరిణామాలు, ఓట్ల తొలగింపు, ఇతర ప్రాంతాలకు ఓట్ల మార్పిడి, మ్యాపింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న ఓట్ల వివరాలపై నియోజకవర్గాల వారీగా సమీక్షించారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి బూత్ లెవల్ ఏజెంట్లే ప్రధాన బలమని, ఓటు హక్కు పరిరక్షణలో వారి పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఎల్ఏలు ఎంతో శ్రమించి పనిచేస్తున్నారని, ఉదయం నుంచి రాత్రి వరకు వార్ రూమ్ ద్వారా బీఎల్ఏలు, బీఎల్ఓలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రేషన్ షాపుల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, డివిజన్ల వారీగా ఓటర్ల వివరాలు, ఫోన్ నంబర్లు సేకరించి ఓటర్లను గుర్తించే ప్రయత్నం చేశామని వివరించారు. అయినప్పటికీ సుమారు 86 వేల ఓట్లు ఇంకా మనకు అందుబాటులో లేకుండా పోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇతర ప్రాంతాలకు ఓట్లు మారడం, ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల ఓట్లు వేర్వేరు ప్రాంతాల్లో ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. అందువల్ల రాబోయే రెండు మూడు రోజులు ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.రాహుల్ గాంధీ రెండేళ్ల క్రితమే దేశవ్యాప్తంగా ఓటు హక్కు పరిరక్షణ కోసం పోరాటం ప్రారంభించారని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఓటు హక్కును నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో భారీ రాజకీయ నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.కాబట్టి పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యక్తిగత కార్యక్రమాలను పక్కనపెట్టి రాబోయే మూడు రోజులు పూర్తిగా ఓటర్ల



జాబితా పరిశీలనపైనే దృష్టి కేంద్రీకరించాలని, ఒక్క ఓటు కూడా అన్యాయంగా కోల్పోకుండా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఏఐసీసీ అబ్జర్వర్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ?శవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, సామాన్య పౌరుల ఓటు హక్కును పరిరక్షించాలనే లక్ష్యంతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ఓట్ బచావో -- దేశ్ బచావో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేస్తూ, ఎన్నికల సంఘం స్వతంత్రతపై దాడి చేయడంతో పాటు సామాన్య ప్రజల ఓటు హక్కును హరించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలకు సంబంధించిన అవకతవకలను రాహుల్ గాంధీ ఆధారాలతో ప్రజల ముందుంచారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా నిరంతరం పోరాటం చేస్తున్నారని, కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలంగా ఉందని, బూత్ స్థాయిలో పార్టీకి పటిష్టమైన వ్యవస్థ ఉందని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రం ముందుండాలని, ప్రతి అర్హుడైన ఓటరుకు తన ఓటు హక్కు దక్కేలా కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు రాబోయే రోజుల్లో ఓటర్ల జాబితా పరిశీలనను మరింత వేగవంతం చేసి, ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవీ శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ వెంకట్రాజం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఎనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ పులిప్రియాంక, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు మరింత బలోపేతం

గ్రామీణ మహిళల ఆత్మగౌరవానికి భవనాలు అండగా నిలుస్తాయి. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

హాజీపూర్ మంచిర్యాల నవంబర్ 28 విజన్ ఆంధ్ర హాజీపూర్ మండలంలోని దొనబండ గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాల నిర్వహణ కోసం నిర్మించనున్న ూ భవన నిర్మాణానికి మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు , అదనపు కలెక్టర్ చంద్రయ్య ణ=ణూ కిషన్ గార్లతో కలిసి భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు, గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ూ భవనం నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు, వివిధ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, మహిళలు



సంఘటితంగా ముందుకు సాగుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు..ఈ కార్యక్రమంలో హాజీపూర్ వీూా సుమన్, వీ=నా పుష్పలత, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వరరావు, హాజీపూర్ మండల అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ తోట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయలింగు, స్థానిక సర్పంచ్ బేతు రమాదేవి, నాయకులు తనుగుల సత్యం గౌడ్, రేవెల్లి ప్రసాద్, గూడ అంజి, కోట నవీన్ గౌడ్, జాడి విజయ్, సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిడిదొడ్డి మండలంలోనిర్వహిస్తున్నభూభారతి సర్వేప్రక్రియనుక్షేత్రస్థాయి లోపరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 28 నవంబర్ (విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలఅర్బన్ మండలం బూరుగుపల్లి గ్రామం మరియు మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బూరుగుపల్లి గ్రామ విస్తీర్ణం 861 ఎకరాలు గాను 720 ఎకరాలు సర్వే పూర్తి, కొండాపూర్ గ్రామం విస్తీర్ణం 1149 ఎకరాలు గాను ప్రస్తుతం గ్రామ సరిహద్దు సర్వే చేయడం జరుగుతుందని దాదాపు 12 ఎకరాల గ్రామ సరిహద్దు ఉందని అధికారులు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.దాదాపు 100 ఏండ్ల క్రితం భూముల సర్వే జరిగిందని మళ్లీ ఇప్పుడు భూముల సర్వే చేస్తున్నామని, ఆ కాలంలో గ్రామాల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ప్రస్తుతానికి ఉన్న గ్రామాలు సరిహద్దు, ప్రభుత్వ, అటవీ, ఇరిగేషన్ ఇతర శాఖల సంబంధించి పూర్తి సర్వే చేస్తామని, అంతే కాకుండా రోడ్ల సంఖ్య గణనీయంగా పెరిగాయని వాటిని సైతం సర్వే చేసి రోడ్ ప్రాంతంగా రికార్డు లో పొందువరచడం జరుగుతుందని తెలిపారు.రైతులతో మాట్లాడుతూ భూములకు శాశ్వత వరిష్కారం అందించడం జరుగుతుందని, మీ భూమి సర్వే చేశాక ఎలాంటి సందేశాలు ఉన్న వెంటనే అధికారులకు తెలిపి మళ్ళీ వెరిఫికేషన్ చేయించుకోవాలని, ప్రతి ఒక్కరు భూములు కొనుగోలు చేసేటపుడు తప్పనిసరిగా సర్వే చేయించుకున్నాకే కొనుగోలు చెయ్యాలని రైతులకు సూచించారు. ఒకే దగ్గర వివిధ సర్వే నంబర్లో భూమి కలిగిన రైతులకు ఒకే సర్వే నంబర్ ఇవ్వడం జరుగుతుంది. రైతులు అధికారులకు సహకరించాలని తెలిపారు. సర్వే నిర్వహణ సమాచారాన్ని రైతులకు రెండు రోజుల ముందుగానే సమాచారం అందించి తప్పనిసరిగా సర్వే జరుగుతున్నపుడు మీ యొక్క భూమి వద్దకు వచ్చేలగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోజువారీగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం జిపిఓ, సర్వే, రెవెన్యూ అధికారులు అధునాతన యంత్రం రోవర్ సహాయంతో ఖచ్చితత్వం పారదర్శకంగా సర్వే చేయాలని ఆదేశించారు. ఎల్ నీ నో నేపద్యంలో వచ్చే వేసవిలో నీటి కొరత చాలా అధికంగా ఉంటుందని, రబీ లో వరి కాకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని, నీరు సమృద్ధిగా ఉన్నరైతులు సైతం వరి వేసుకోవద్దని, తాగునీటి కొరత లేకుండా చేయడానికి ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని, భూ గర్భ జలాలు అడుగంటి కరెంట్ కోత కూడా ఉండొచ్చని ఒక్క ఎకరం వరి కి అందించే నీటికి 10 ఎకరాలకు పైగా ఆరుతడి పంటలను సాగు చేయవచ్చనిసూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆయా మండల తహశీల్దార్లు సర్వేయర్లు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

ప్రజల సహకారమే ప్రజా ప్రభుత్వానికి శ్రీరామరక్ష

పచ్చదనం పెంపొందించే కాలనీలకే అభివృద్ధి పనుల్లో తొలి ప్రాధాన్యత ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటండి.. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి: ఎమ్మెల్యే నాయిని ప్రతి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 28, (విజన్ ఆంధ్ర)ప్రజల సహకారమే ప్రజా ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని, ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లగలమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంటి ముందు కనీసం ఒక మొక్క నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఇకపై నియోజకవర్గంలో కొత్తగా చేపట్టే సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు పచ్చదనాన్ని పెంపొందిస్తూ ఆదర్శంగా నిలిచే కాలనీలకు, ఇళ్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 60వ డివిజన్, వడ్డేపల్లి టీచర్స్ కాలనీలో సుమారు రూ. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు నిత్యజీవితంలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు.అయితే అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడమే కాదని, మన పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంచుకోవడం కూడా అభివృద్ధిలో అంతర్భాగమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటడం ద్వారా కాలనీల్లో పచ్చదనం పెరుగుతుందని, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని వివరించారు.ఇకపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టబోయే నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనుల విషయంలో పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించే కుటుంబాలకు, పచ్చదనాన్ని పెంపొందిస్తూ ఆదర్శంగా నిలిచే కాలనీలకు అభివృద్ధి పనుల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇది కేవలం ఒక నిబంధనగా కాకుండా ప్రజల్లో పర్యావరణ స్పృహ పెంపొందించేందుకు చేపడుతున్న సామూహిక బాధ్యతగా భావించాలని కోరారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఒక మొక్క నాటి, దానిని పెంచి పెద్ద చేసే బాధ్యత తీసుకోవాలని, కాలనీ సంఘాలు కూడా ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే నేటి నుంచే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా, మురుగునీటి సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన డ్రైనేజీ వ్య

హెచ్ సి ఎ అండర్-14 స్కూల్ లీగ్స్‌కు కార్తీక్ రాజ్ మాండ్రే ఎంపిక



నారాయణపేట నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) నారాయణపేట పట్టణం కూరగాయల మార్కెట్ ఏరియా కు చెందిన కార్తీక్ రాజ్ మాండ్రే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే అండర్-14 క్రికెట్ స్కూల్ లీగ్స్‌కు ఎంపికైనట్లు కోచ్ అజయ్ కుమార్, పి ఈటి రమణ లు తెలిపారు. కార్తీక్ రాజ్ మాండ్రే ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. కార్తీక్ రాజు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి మరిన్ని విజయాలు సాధించి నారాయణపేట జిల్లాకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే క్రికెట్‌పై ఆసక్తి, పట్టుదలతో తన ప్రతిభను కనబరిచి హెచ్ సి ఎఅండర్-14 స్కూల్ క్రికెట్ లీగ్స్‌కు ఎంపిక పట్ల క్రికెట్ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. అండర్ 14 క్రికెట్ స్కూల్ లీగ్స్ కు ఎంపికైన ఎంపికైనందుకు తనకి ఆనందంగా ఉందని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉందని అందుకు అహర్నిశలు కృషి చేస్తానని కార్తీక్ రాజ్ అన్నారు. తనకు మార్గదర్శకులై వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న పి ఈ టి రమణ, కోచ్ అజయ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.నారాయణపేటలో క్రికెట్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న కోచ్ అజయ్, పి ఈ టిరమణలు కార్తీక్ రాజ్‌ను, అతని తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో కార్తీక్ రాజ్ మాండ్రే మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయిలో క్రికెట్ ఆడాలని ఆకాంక్షించారు.

జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌కు టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ వినతి

ఆసిఫాబాద్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల వృత్తి నైపుణ్య అభివృద్ధి కోసం తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. టీయూడబ్ల్యూజే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మూడోసారి ఎన్నికైన అబ్దుల్ రహమాన్, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కూడా అబ్దుల్ రహమాన్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మారుమూల, భౌగోళికంగా వెనుకబడిన ప్రాంతమైన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆధునిక జర్నలిజంపై ప్రత్యేక శిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. మారుతున్న మీడియా రంగానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా డిజిటల్ జర్నలిజం, మొబైల్ జర్నలిజం, సోషల్ మీడియా వినియోగం, వార్తా సేకరణలో ఆధునిక పద్ధతులపై నిపుణులతో శిక్షణ అందించాలని కోరారు. అలాగే పరిశోధనాత్మక జర్నలిజం, మీడియా నైతిక విలువలు, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం ద్వారా వార్తా సేకరణ, వార్తల ప్రసారం మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలను పరిష్కరించేందుకు మీడియా అకాడమీ చైర్మన్ చొరవ తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తిపరమైన అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధికి తెలంగాణ మీడియా అకాడమీ ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అబ్దుల్ రహమాన్ కోరారు.

తెలంగాణ ప్రభుత్వము
దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానము
గ్రామ గంగాపురం, మం॥ జడ్చర్ల జి॥ మహబూబ్‌నగర్.

లేఖ నెం. 56/ఎస్ఎల్‌కెఎస్‌డి/2026 తేదీ: 27-11-2026

ఆన్‌లైన్‌సీల్/ బహిరంగ వేలముల ప్రకటన
వేలముల తేది. 09-12-2026 బధవారం

ఇందుమూలముగా సమస్త వ్యాపారస్తులకు తెలియజేయునది ఏమనగా, శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానము, గంగాపురం గ్రామము, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా యొక్క బ్రహ్మోత్సవములు (జాతర) తేది. 07-02-2027 నుండి 15-02-2027 వరకు మరియు ఈ సంవత్సరం గంపజాతర జరుగును. ఇట్టి జాతరలో భక్తులు స్వామి వారికి సమర్పించిన తలనీలాలు ప్రొగు చేసుకొను హక్కు ప్రసాదముల అమ్మకము, కొబ్బరికాయల అమ్మకము మరియు కొబ్బరి చిప్పలు ప్రొగుచేసుకొను హక్కు మరియు ఇతర హక్కులకు సంబంధించి తేది. 09-12-2026 బుధవారం రోజు ఉదయం 11.00 గంటల నుండి దేవస్థాన ఆవరణలో బహిరంగ వేలములు మరియు సీల్డ్ టెండర్‌లు నిర్వహించబడును. ఇట్టి వేలములు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో జరుగును. వేలంపాటల వివరాల పట్టిక ఈ ప్రకటన వెంట జతపర్చబడినది. కావున ఆసక్తిగల పాటాదారులు క్రింది షరతులకు లోబడి ఇట్టి వేలములో పాల్గొనగలరని కోరనైనది.

క్రమ సంఖ్య	వేలం వివరము	కాల పరిమితి	డిపాజిట్ వివరములు
1.	తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు	01-02-2027 నుండి 31-12-2027 వరకు	రూ. 2,00,000/- (నగదు లేదా డి.డి)
2.	ప్రసాదముల అమ్మకము	01-02-2027 నుండి 31-12-2027 వరకు	రూ. 2,00,000/- (నగదు లేదా డి.డి)
3.	కొబ్బరికాయల అమ్మకము	01-02-2027 నుండి 31-12-2027 వరకు	రూ. 2,00,000/- (నగదు లేదా డి.డి)
4.	కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను హక్కు	01-02-2027 నుండి 31-12-2027 వరకు	రూ. 50,000/- (నగదు లేదా డి.డి)

వేలంపాట యొక్క షరతులు :
1) వేలంపాటలో పాల్గొనదలచిన వారు నిర్ణీత డిపాజిట్ డి.డి. లేదా నగదు రూపంలో చెల్లించవలెను. డి.డి.లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, టి.జి.వి. గంగాపూర్. పేరున తీసుకొనగలరు.
2) వేలంపాటలో పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా నివాస ధృవీకరణ పత్రము సమర్పించవలెను.
3) వేలంపాటకు ఒక గంట ముందుగా నిర్ణీత డిపాజిట్ చెల్లించి వేలములో పాల్గొనవలసి యుండును. పెచ్చుపాటదారుని డిపాజిట్ మినహా మిగతా వారి డిపాజిట్ వేలము ముగిసిన వెంటనే తిరిగి వాపసు ఇవ్వబడును.
4) వేలము పాట ముగిసిన వెంటనే పెచ్చుపాటదారుడు అదేరోజు అనగా తేది.09-12-2026 రోజు వేలం మొత్తంలో 25% రూపాయలు చెల్లించి దేవస్థానం రశీదు పొందవలెను. ఒక వెల తర్వాత మరో 25% మొత్తం జమచేయాలి. అదే విధంగా తర్వాత 50 % మొత్తానికి రెండు చెక్కులు చెల్లించి ఏప్రిల్ 2027లోపు మొత్తం రూపాయలు జమచేయాలి. అట్లు చెల్లించని యెడల బిపాజిట్ సొమ్ము జప్తు చేసి మరల వేలము నిర్వహించబడును.
5) వేలములో సరియైన పాట రానిచో నిలిపివేయుటకు లేదా మరొక తేది వాయిదా వేయుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి గారికి సంపూర్ణ అధికారము కలదు.
6) ఇట్టి వేలము శ్రీయుత ఉపకమీషనర్, దేవాదాయ ధర్మాదాయశాఖ, హైదరాబాదువారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి యుండును.
7) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 200/- లు నగదు చెల్లించి షెడ్యూలు తీసుకొనవలెను.
8) వేలం పరతలు ఉల్లంఘించినచో ఏ సమయంలోనైనా అతని హక్కులు (లైసెన్స్) రద్దు చేసే అధికారము కార్యనిర్వహణాధికారికి గలదు.
9) మిగిలిన వివరములకు దేవస్థాన కార్యాలయమునందు సంప్రదించగలరు.

సం/- అలయ వ్యవస్థాపక వంశీయులు
సం/- ధర్మకర్తల మండలి
సం/- కార్యనిర్వహణాధికారి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానము, గంగాపురం గ్రా॥, జడ్చర్ల మం॥, మహబూబ్‌నగర్ జిల్లా

DIPR RO NC 14597-PP/CL/ADVT/2026-27 తేదీ 28-11-2026

మంచిర్యాలలో అర్ధరాత్రి పోలీసుల విస్తృత తనిఖీలు

నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా: మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్



?మంచిర్యాల(క్రైమ్),నవంబర్ 28,విజన్ ఆంధ్ర : నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం అర్ధరాత్రి మంచిర్యాల పట్టణంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా, బైపాస్ రోడ్డు, తెలంగాణ తల్లి విగ్రహం జంక్షన్, బస్టాండ్ ప్రాంతంతో పాటు పలు ప్రధాన కూడళ్లలో ఏకకాలంలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి వాహనదారుల వివరాలు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ తదితర ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలను మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, అర్ధరాత్రి వేళ రోడ్లపై అనవసరంగా సంచరిస్తున్న యువతతో పాటు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని స్వయంగా విచారించారు. రాత్రి వేళల్లో బయటకు రావడానికి గల కారణాలను ఆరా తీసి, వారి వివరాలను నమోదు చేయించారు.?ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించి రాత్రి వేళల్లో నేరాలకు ఆస్కారం లేకుండా నిరంతర నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష చూపవద్దని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్, ఎస్సైలు ఆది మధుసూదన్, ఆంజనేయులు, శివకేశవులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సదరం అక్రమాలకు పాల్ప డిన ఇద్దరు ఉద్యోగుల తొలగింపు



నారాయణపేట, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) నారాయణపేట మెడిక ల్ కాలేజీలో నిర్వహిస్తున్న సదరం క్యాంపులో విధులు నిర్వహిస్తున్న ప్రవీణ, రాజేం దర్‌లపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ చేపట్టి బాధ్యులైన వారిని వీధుల నుంచినట్లు జిల్లా కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక శనివారం తెలిపారు.ఈ విచారణ నిమిత్తం ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుజాతను విచా రణ అధికారిగా నియ మించా రు. విచారణలో భాగంగా సదరు ఇద్దరు ఉద్యోగులు విధుల నిర్వ హణలో నిర్లక్ష్యం వహించి నట్లు, రికార్డుల నిర్వహణ లో అలసత్వం ప్రదర్శించిన ట్లు, అనర్హులకు సదరం నర్టిఫికెట్లు మంజూరు చేయ డంలో కొంతమంది వైద్యుల కు సహకరించినట్లు, ఇందు కు సంబంధించిన రికా ర్డులను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసినట్లు విచారణలో వెల్లడైందిఈ నేపథ్యంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, ఔట్‌సోర్సింగ్ ఉ ద్యోగులైన ప్రవీణ, రాజేందర్‌లను సర్వీ సు నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని డి ఆర్ ది ఓ ఎన్. వెంకటరాము లును ఆదేశించారు. అదే విధంగా సదరం క్యాంపు నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా, వారి స్థానంలో డి ఆర్ ది ఏ లో అందుబాటులో ఉన్న ఉద్యోగులకు వెంటనే బాధ్యతలు అప్పగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా సదరం సర్టి ఫికెట్ల జారీలో నిర్లక్ష్యం లేదా అక్రమాలకు పాల్పడినట్లు తేలిన వైద్యులపై కూడా తగిన చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ సందర్భంగా స్పష్టం చేశారు.

మహిళా సమాఖ్య భవనం, గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



మల్దకల్ నవంబర్ 28 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఉలిగేవల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం 10 లక్షల వ్యయంతో, 10 లక్షల వ్యయంతో మహిళా సమైక్య భవన నిర్మాణానికి ముఖ్యఅతిథిగా గద్వాల శాసనసభ్యుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఎమ్మెల్యే కి సర్పంచ్, నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామాలలో గ్రామ పంచాయతీ భవనం గ్రామంలోని పరిపాలన గ్రామపంచాయతీ ప్రజలకు సులభంగా పరిపాలన జరిగే విధంగా ప్రజలను సమస్యలను పరిష్కరించే విధంగా గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీటవేస్తూ మహిళలకు మహిళ సమైక్య ఏర్పాటు చేసుకొని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్క మహిళ మహిళా సమైక్యాలు సభ్యురాలుగా ఉండాలని,మహిళాలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం వడ్డీ లేకుండా మహిళలకు రుణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళలు మహిళా సంఘాలలో సభ్యురాలుగా ఉండి ఆర్థికంగా బలోపితం కావాలని ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళా సమాఖ్య భవనంలో మహిళలు సమావేశాలు నిర్వహించుకోవాలి అని తెలపారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గ్రామం నియోజకవర్గ, జిల్లా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.

‘గజబలం’ పేరుతో జెమిని టీ సరికొత్త ప్రచారం



హైదరాబాద్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : తెలుగు కుటుంబాల టీ అభిరుచులను ప్రతిబింబిస్తూ టాటా టీ చక్ర గోల్డ్ జెమిని సరికొత్త ‘నెవర్ కాంప్రమైజ్’ ప్రచారాన్ని ప్రారంభించింది. ‘మీకు నచ్చిన టీ విషయంలో రాజీ పడొద్దు’ అనే సందేశంతో రూపొందించిన ఈ ప్రచారాన్ని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్రెసిడెంట్(ప్యాకేజ్డ్ బేవరేజెస్ అండ్ ఆర్గానిక్ ఇండియా) శరత్ వర్మ ప్రకటించారు. టీమ్ ఆడాసియస్‌తో కలిసి రూపొందించిన ఈ ప్రచారంలో ‘గజబలం’ అనే వినూత్న కాన్సెప్ట్‌ను ఆవిష్కరించారు. తెలుగు సినిమా శైలి, అడవి నేపథ్యం, ఏనుగుల సన్నివేశాలతో రూపొందించిన ప్రచార చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని శరత్ వర్మ తెలిపారు. జెమిని టీ అందించే బలమైన రుచి, గాఢమైన సువాసన, స్వచ్ఛతను ఈ ప్రచారం ద్వారా చాటిచెప్పినట్లు పేర్కొన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన టీని అందించడమే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు.

రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జిల్లా సమన్వయకర్త అర్చన

వడ్డేపల్లి నవంబర్ 28 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు రబీ సీజన్ లో తమ పంట పొలాల్లో బోరుబావుల నీటి ఆధారంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జిల్లా సమన్వయకర్త అర్చన అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలంలో పంటలను ఆమె పలువురు శాస్త్రవేత్తలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుసుమ, జొన్న, మొక్కజొన్న, శనగ మరియు కందిపంటలను పరిశీలించి రైతులకు పలు సాంకేతిక సూచనలు చేశారు. జొన్న పంటలో ఆశించే లద్దెపురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు ఎకరాకు వినియో గించాలని సూచించారు. కందిలో కాయతొలుచు పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. శనగలో పూత దశలో ఒక తడిని అందించడం ద్వారా పంటకు జీవనాధార నీటి తడిని ఇచ్చి అధిక దిగుబడులు పొందవచ్చని వివరించారు. అదే సందర్భంగా చిరుధాన్యాల సాగు ప్రోత్సాహంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు జొన్న మరియు కొర్ర వంటి చిరుధాన్యాలను సాగు చేయాలని, తక్కువ నీటి వనరులతో సాగు చేసుకునే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని శాస్త్రవేత్తలు సూచించారు. రైతులకు జొన్న సాగులో కాండం తొలిచే పురుగు మొవ్వు ఈగ నివారణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేసి, చిరుధాన్యాల సాగులో పాటించాల్సిన మెళకువలను తెలియజేశారు.పంటల వైవిధ్యీకరణ, చిరుధాన్యాల సాగు విస్తరణ, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆర్చన తెలిపారు.

ఓట్ బచావో - దేశ్ బచావో ఉద్యమంతో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి - ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (విజన్ ఆంధ్ర)హనుమకొండలోని డీసీసీ భవన్‌లో శనివారం నిర్వహించిన ఓట్ బచావో -- దేశ్ బచావో ఫేజ్--3 వరంగల్ క్లస్టర్ కార్యక్రమం హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంటకట్రంరెడ్డి , మహమ్మద్ ఆయుబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ కె.బి.ఆర్. నాయుడు , టిపిసిసి కో ఆర్డినేటర్లు అరికేలా నర్సారెడ్డి దుద్దిళ్ల శ్రీనుబాబు గారు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని అన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఓట్ బచావో -- దేశ్ బచావో కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏ ఎస్ డి డి జాబితా పరిశీలనలో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు మరియు ఇతర తప్పిదాలపై నిబంధనల ప్రకారం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే అయామ్ ఓట్ రక్షక్ యాప్‌పై ప్రతి నాయకుడు, కార్యకర్త అవగాహన పెంచుకొని, ఓటు హక్కు పరిరక్షణలో చురుకైన భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని అన్నారు. పింఛన్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ఇందిరమ్మ చీరలు వంటి పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల మరియు పట్టణ అధ్యక్షులు, డివిజన్, గ్రామ అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయంతో పనిచేస్తూ సమావేశంలో రూపొందించిన షెడ్యూల్, కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం అనే లక్ష్యాలతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , అధికార ప్రతినిధి రవళి రెడ్డి ,ఏఐసీసీ పరిశీలకులు, టీపీసీసీ కోఆర్డినేటర్లు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, చైర్మన్లు,మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, వివిధ స్థాయిల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 28 విజన్ ఆంధ్ర లక్షెట్టిపేట్ మండలంలోని సురారం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు రెండో విడత ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య ణ=ణా కిషన్ తో కలిసి ప్రారంభించి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మహి సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి, స్వయం సమృద్ధి సాధించడంతో పాటు సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొందేలా ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.మహిళల ఆత్మగౌరవానికి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టడం సంతోషకరమని తెలిపారు.మహిళా సంక్షేమమే లక్ష్యం.. మహిళా సాధికారతే ధ్యేయంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు కార్యక్రమంలో లక్షెట్టిపేట్ ఇంఛార్జి ఎంపీడీవో అనిల్, ఎమ్మార్వో దిలీప్, స్థానిక సర్పంచ్ అనవేని భాను,మంచిర్యాల జిల్లా =ూా మెంబర్ అంకతి శ్రీనివాస్,లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ నాగభూషణం, వివిధ శాఖల అధికారులు, లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు, సర్పంచ్ నలిమెల రాజు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

దక్షిణ మధ్య రైల్వే
X @SCRailwayindia లో అనుసరించండి
ద.మ. రైల్వే టెండర్ నోటీసుల వివరాలకు
వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in
ఎస్/13/ఆక్ష. ప్రొగ్/26-27 తేదీ: 18.11.2026 PUB695
డిసెంబర్ - 2026, జనవరి & ఫిబ్రవరి - 2027 నెలలకు ఈ-వేలం కార్యక్రమం.

డిసెంబర్ ఈ-వేలం 2026	
తేదీ	డివిజన్లు/డిపోలు
01.12.2026	సికింద్రాబాద్
03.12.2026	నాందేడ్
07.12.2026	హైదరాబాద్
09.12.2026	లాల్‌గూడ
11.12.2026	సికింద్రాబాద్
15.12.2026	నాందేడ్
17.12.2026	హైదరాబాద్
21.12.2026	లాల్‌గూడ
23.12.2026	సికింద్రాబాద్
24.12.2026	నాందేడ్
28.12.2026	హైదరాబాద్
30.12.2026	లాల్‌గూడ
జనవరి ఈ-వేలం 2027	
తేదీ	డివిజన్లు/డిపోలు
04.01.2027	నాందేడ్
06.01.2027	సికింద్రాబాద్
07.01.2027	హై

దేశ సేవలో భాగస్వాములు కండి భారత వైమానిక దళంలో చేరండి.

భారత వైమానిక దళంలో అగ్నివీర్‌వాయుగా చేరేందుకు యువతకు సువర్ణావకాశం అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల నవంబర్ 28 (విజన్ ఆంధ్ర బ్యూరో)భారత వైమానిక దళంలో అగ్నివీర్‌వాయుగా చేరి దేశ సేవలో భాగస్వాములు కావాలనుకునే యువతకు సువర్ణావకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన యువతకు భారత వైమానిక దళంలో నియామక ప్రక్రియ,అర్హత ప్రమాణాలు, ఎంపిక విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 6,2026న ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు గద్వాల ఇండోర్ స్టేడియంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భారత వైమానిక దళంలో అగ్నివీర్‌వాయుగా చేరేందుకు అవసరమైన విద్యార్హతలు, వయోపరిమితి, శారీరక ప్రమాణాలు,ఎంపిక ప్రక్రియ తదితర వివరాలను యువతకు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. దేశ రక్షణలో భాగస్వాములై, క్రమశిక్షణతో కూడిన సైనిక జీవితాన్ని ఎంచుకోవాలనుకునే యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్హత ప్రమాణాలు:వయోపరిమితి: ఎన్రోల్మెంట్ తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 17½ సంవత్సరాల నుంచి 22 సంవత్సరాల మధ్య ఉండాలివిద్యార్హత: ఇంటర్మీడియట్ (10+2) లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.మార్కుల అర్హత: ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులతో పాటు, మొత్తం అన్ని సబ్జెక్టుల్లో కలిపి కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి.శారీరక ప్రమాణాలు: పురుషులు, మహిళా అభ్యర్థులు ఇద్దరికీ కనీస ఎత్తు 152 సెంటీమీటర్లు ఉండాలిభారత వైమానిక దళంలో చేరాలనే ఆసక్తి కలిగిన అర్హులైన యువత డిసెంబర్ 6న నిర్వహించే అవగాహన కార్యక్రమానికి హాజరై నియామకప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాలు, అధికారిక నియామక నిబంధనలు మరియు దరఖాస్తు ప్రక్రియ కోసం భారత వైమానిక దళం అధికారిక నియామక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ఉపాధ్యాయులు బోధనా మెళకువలను మెరుగుపరుచుకోవాలి గాయపు లింగారెడ్డి



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 28(విజన్ ఆంధ్ర) ;- విద్యా ప్రమాణాల పెంపులో కాంప్లెక్స్ సమావేశాలు కీలక పాత్ర పోషిస్తాయని అకాడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్స్ నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. శనివారం పర్వతగిరి మండలంలోని కొంకపాక, ఏనుగల్లు పాఠశాలల్లో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశాలను ఆయన సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను, మెళకువలను మెరుగుపరుచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ సమావేశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు.టీం సభ్యుడు చక్రవర్తుల నాగార్జున మాట్లాడుతూ పరాక్ ఆవశ్యకతను వివరించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

పర్వతగిరి మండల వ్యవసాయ అధికారిగా జావిద్ ఖాన్ బాధ్యతల స్వీకరణ



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్ 28(విజన్ ఆంధ్ర);- వరంగల్ జిల్లాలో పర్వతగిరి మండలంలోని నూతన వ్యవసాయ అధికారిగా ఎం.డి. జావిద్ ఖాన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, సబ్సిడీ పథకాలపై పూర్తి అవగాహన కల్పిస్తానని తెలిపారు. అదేవిధంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు సూచనలు, సలహాలు అందిస్తూ నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు.రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ సంబంధిత సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అంకితభావంతో విధులు నిర్వహిస్తానని నూతన వ్యవసాయ అధికారి జావిద్ ఖాన్ వెల్లడించారు.

అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలి

డిసెంబర్ 3 నుంచి 10 వరకు దివ్యాంగుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల నవంబర్ 28 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటిని సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా దివ్యాంగుల కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం అమలులో ఉన్న దివ్యాంగుల హక్కుల చట్టం (రైట్స్ ఆఫ్ పర్సన్ విత్ డిసెబిలిటీస్ యాక్ట్, 2016), సంబంధిత నిబంధనలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో చట్టానికి సంబంధించిన వివరాలు, నిబంధనలు అందరికీ కనిపించేలా బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.దివ్యాంగులు తమ హక్కులు, ప్రభుత్వ పథకాలు, అందుబాటులో ఉన్న సేవల గురించి తెలుసుకునేలా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు జిల్లాలో దివ్యాంగుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు,పాఠశాల స్థాయి పోటీలు,క్రీడా పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.దివ్యాంగులలోని ప్రతిభను వెలికితీసేలా వివిధ పోటీలు నిర్వహించి,విజేతలకు బహుమతులు అందజేయాలన్నారు.దివ్యాంగులకు అవసరమైన యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డులు,వైకల్య ధ్రువపత్రాల జారీలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పరిశీలించి,అర్హులైన ప్రతి ఒక్కరికీ వీలైనంత త్వరగా ధ్రువపత్రాలు,గుర్తింపు కార్డులు అందించాలని సూచించారు.ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు పూర్తి చేయాలని తెలిపారు.అదే సమయంలో నకిలీ ధ్రువపత్రాల జారీని అరికట్టి,తప్పుడు ధ్రువపత్రాలు పొందిన వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని,నిజమైన అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.వైద్య శిబిరాల వివరాలను ఏపీఎంల ద్వారా దివ్యాంగులకు ముందుగానే తెలియజేసి,వారు హాజరయ్యేలా చూడాలని డీఆర్డీఏ అధికారులను ఆదేశించారు.దివ్యాంగుల పెన్షన్లు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ప్రయోజనాలు నక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులతో పాటు ఆసక్తి కలిగిన దివ్యాంగులు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా అందిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగుల సామర్థ్యాలు, ఆసక్తులకు అనుగుణంగా వారికి అనువైన శిక్షణ కోర్సులను గుర్తించి,ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శిక్షణతో పాటు భోజన సదుపాయం కూడా ఉచితంగా అందిస్తున్నందున,దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు ఆసక్తి కలిగిన వారిని గుర్తించి శిక్షణకు పంపించాలని కోరారు.జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాల్లో దివ్యాంగ నిరుద్యోగ యువతీ యువకులకు ముందస్తు సమాచారం అందించి,వారు పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.దివ్యాంగ విద్యార్థులు చదువుకు దూరం కాకుండా చూడాలని, భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక విద్య, థెరపీ సేవలు, సహాయక పరికరాలు అందించాలని డీఈఓ కు కలెక్టర్ ఆదేశించారు.అంధుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా, వసతి సదుపాయాలు కల్పిస్తూ,వారి అవసరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.దివ్యాంగుల ఉద్యోగ నియామకాలకు సంబంధించి రిజర్వేషన్లు,సర్వీస్ రోస్టర్ పాయింట్ల వివరాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా నిర్మించే ప్రభుత్వ భవనాల్లో ర్యాంపులు, ప్రత్యేక మరుగుదొడ్లు వంటి దివ్యాంగులకు అనుకూలమైన సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.క్రీడలపై ఆసక్తి ఉన్న దివ్యాంగులను గుర్తించి, వారికి అవసరమైన శిక్షణ, క్రీడా సామగ్రి,ఇతర సహకారం అందించాలన్నారు.ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలని,అర్హత సాధించిన వారిని పారాలింపిక్స్ వంటి ఉన్నత స్థాయి క్రీడా పోటీలకు చేరుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను ఒక శాఖకు మాత్రమే పరిమితం చేయకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్కరించాలని ఆంచించారు.డిసెంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే దివ్యాంగుల వారోత్సవాలను విజయవంతం చేసి,ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నాగేంద్రం,జిల్లా సంక్షేమ అధికారిని సునంద, విద్యా శాఖ అధికారిని విజయలక్ష్మి,డివైఎస్ఓ రామ లింగేశ్వర్ గౌడ్,డిఏంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఆసుపత్రి సూపరిండెంట్ ఇందిరా,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రావు,ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు, జిల్లా దివ్యాంగుల సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

100వ ఎడిషన్ ఫిట్ ఇండియా 'సండేస్ ఆన్ సైకిల్'కు సిద్ధం



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 28: సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నయువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100వ ఎడిషన్ ఫిట్ ఇండియా 'సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం ఆదివారం (నవంబర్ 29) ముస్తాబాద్ చౌరస్తా నుంచి అంబేద్కర్ సర్కిల్ బస్టాండ్ వరకు జరగనుందనీ ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేరా యువ భారత్ (శ్రీ ఫిట్ ఇండియా ఉద్యమం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్'11వవారోత్సవాల్లో భాగంగా యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచి, క్రీడలు, వ్యాయామం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్ల వైపు ప్రోత్సహించనున్నారు.ఈ సందర్భంగా ముందుగా పాల్గొనేవారికి రిజిస్ట్రేషన్ నిర్వహించి, నషా ముక్త్ యువ ప్రతిజ్ఞ చేయించనున్నారు. అనంతరం సుమారు ఐదు కిలోమీటర్ల మేర సైక్లింగ్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, వాలంటీర్లు, వాలంటీర్లు, యువజన సంఘాల సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో లో కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, ట్రెస్మా ప్రతినిధులు, మోతుకు నరేష్ కుమార్, పంజాల విద్యాసాగర్, బాల నాగరాజు, యువజన సంఘాలు, విద్యాసంస్థల ప్రతినిధులు, స్థానిక యువజన నాయకులు, మీడియా ప్రతినిధులు పాల్గొననున్నారు.ఆరోగ్యవంతమైన యువతతోనే అభివృద్ధి చెందిన భారత్ సాధ్యమని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన అలవాట్లను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని మేరా యువ భారత్ సిద్దిపేట జిల్లా ప్రతినిధులు పిలుపునిచ్చారు.

కాగజ్‌నగర్ మున్సిపల్ 17వ వార్డులో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం



కాగజ్‌నగర్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ 17వ వార్డులో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని వార్డు కౌన్సిలర్ కావేటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు పథకానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ, జీవిత బీమా పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రజల కుటుంబాలకు అండేలా కృషి చేస్తామని కౌన్సిలర్ కావేటి విజయ్ కుమార్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కావేటి విజయ్ కుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ చెన్నారావుపేట, ఖానాపూర్ మరియు టీ-హబ్ నర్సంపేటలో వైద్య సేవలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ.



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (విజన్ ఆంధ్ర)ఈ రోజు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి , డీఐఓ/డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ తో కలిసి జిల్లాలోని పీహెచ్‌సీ చెన్నారావుపేటను సందర్శించి వైద్య సేవలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వ్యాక్సిన్ నిల్వ చేసే ఐఎల్ఆర్ (ఐఎల్ఆర్), స్టాక్ రిజిస్టర్లు మరియు ఇతర రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల నాణ్యతను తెలుసుకున్నారు. అన్ని ఆరోగ్య సూచికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులు మరియు సిబ్బందికి తగిన సూచనలు చేశారు.అనంతరం పీహెచ్‌సీ ఖానాపూర్‌ను సందర్శించి ఐఎల్ఆర్, ఔషధాల నిల్వ గదిని పరిశీలించారు. మందుల నిల్వలు, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పురోగతి సాధించాలని సిబ్బందికి సూచించారు.తదుపరి ఖానాపూర్ సబ్‌సెంటర్‌లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. టీకాల కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరును సమీక్షించారు. అర్హులైన పిల్లలు, గర్భిణీ స్త్రీలందరికీ నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలికంగా పీహెచ్‌సీని తరలించేందుకు ప్రతిపాదించిన బీసీ హాస్టల్ భవనాన్ని సందర్శించి పరిశీలించారు.అనంతరం నర్సంపేటలోని టీ-హబ్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. రికార్డులను పరిశీలించి, అన్ని ఆరోగ్య సూచికల్లో మెరుగైన పనితీరు కనబరచాలని, ప్రజలకు సమర్థవంతమైన మరియు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి , డీఐఓ/డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ సంబంధిత వైద్యాధికారులు డా.సరోజ, డా.జ్యోతి, టి హబ్ పాథాలజిస్ట్ డా.లత మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

ప్రతి సంవత్సరం భక్తులకు అన్నప్రసాద వితరణ వి. రాజ్ గౌడ్, వీఎన్ఆర్ క్యాటరింగ్ సేవాభావం అభినందనీయం



షాద్‌నగర్:నవంబర్ 28(విజన్ ఆంధ్ర):జానంపేటలోని శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వి. రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో వీఎన్ఆర్ క్యాటరింగ్ వారి సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన ఆయన ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఏటా క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తున్న వి. రాజ్ గౌడ్, వీఎన్ఆర్ క్యాటరింగ్ నిర్వాహకుల సేవాభావాన్ని అభినందించారు. భగవంతుని సేవతో పాటు ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని, అన్నదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని అన్నారు. సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రేమాభిమానాలతో అన్నప్రసాదాన్ని అందించారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు సేవలందించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని, ఆధ్యాత్మిక భావాలను పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.కేవలం వ్యాపార రంగానికే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వాములవుతూ తన వంతు సేవ అందిస్తున్న వి. రాజ్ గౌడ్, వీఎన్ఆర్ క్యాటరింగ్ నిర్వాహకులను పలువురు అభినందించారు.

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 28 విజన్ ఆంధ్ర మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో పనిచేస్తున్న 104 మంది మున్సిపల్ శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సభ్యత్వం తీసుకున్నారు . ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టిఎన్జీవో సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని మరియు మంచిర్యాల జిల్లాలో సభ్యత్వ నమోదు చివరి దశలో ఉందని అతి తొందరలోనే పూర్తి చేసి పూర్తిచేసి రాష్ట్రంలోనే మన మంచిర్యాల జిల్లా మొదటి స్థానంలో ఉంటదని అదేవిదంగా రాష్ట్రం లోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు ఉపాధ్యక్షులు జాడి రామ్ కుమార్, తంగళ్ళపల్లి తిరుపతి మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ మున్సిపల్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలేకు ఘన నివాళులు

సిర్పూర్ (టి), నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే 136వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి. ఆదిత పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి. ఆదిత మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యా వికాసం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, విద్యావకాశాలు కల్పించాలనే పూలే ఆశయాలు నేటికీ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని విశ్వసించిన మహాత్మా జ్యోతిబా పూలే బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. మహిళలకు విద్య అందించడంలో ఆయన చూపిన చొరవ సమాజానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అణచివేతకు గురైన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా పూలే చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో అసమానతలను తొలగించి సామాజిక న్యాయం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిబా పూలే చూపిన మార్గంలో నడుస్తూ విద్య, సమానత్వం, సామాజిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించాలని సూచించారు. పూలే ఆశయాలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుర్వం అనిత, మాలి సంఘం అధ్యక్షుడు గొర్లె నానాజీ, ఉపాధ్యక్షుడు మోర్లే మెంగజీ, ప్రధాన కార్యదర్శి వడాయి రవి, డివిజన్ అధ్యక్షుడు గుర్లే పరమేష్, మెడిపల్లి ఉపసర్పంచ్ చౌదరి సంతోష్, చీలపల్లి గ్రామ పటేల్ జంగేటి నాగరావు, ఇటుకలపహాడ్ గ్రామ పటేల్ లేండు గుర్రె శంకర్, నగేష్, అర్జున్, గోపాల్, ఓదేలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల క్షయవ్యాధి గుర్తింపు, నిర్వహణపై వైద్యాధికారులకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం, సమీక్ష సమావేశం

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లా కలెక్టర్ కాన్ఫారెన్స్ హాల్ లో ఈరోజు "పిల్లల క్షయవ్యాధి సమగ్ర నిర్వహణ, సాంకేతికత ఆధారిత క్రియాశీల క్షయవ్యాధి కేసుల గుర్తింపుపై జిల్లా స్థాయి పునశ్చరణ శిక్షణ కార్యక్రమం" సమీక్ష సమావేశం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానల వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, పిల్లల్లో క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, అనుమానిత పిల్లలకు అవసరమైన పరీక్షలు నిర్వహించడం, నిర్ధారణ అయిన ప్రతి కేసును నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేసి వెంటనే చికిత్స ప్రారంభించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. అదేవిధంగా, టెక్నాలజీ ఆధారిత యాక్టివ్ కేస్ ఫైండింగ్ ద్వారా అధిక ప్రమాదంలో ఉన్న పిల్లలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులను కూడా పరీక్షలకు పంపించాలని సూచించారు. ప్రతి వైద్యాధికారి జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి, క్షయ రహిత భారతదేశం లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శిక్షణలో పిల్లల్లో క్షయవ్యాధి లక్షణాలు, నిర్ధారణ విధానాలు, చికిత్స మార్గదర్శకాలు, కాంటాక్ట్ ట్రేసింగ్, టీ.బి ప్రివెంటివ్ థెరపీ, నిక్షయ్ పోర్టల్ వినియోగం, టెక్నాలజీ ఆధారిత యాక్టివ్ కేస్ ఫైండింగ్ వంటి అంశాలపై పిల్లల వైద్యుడు డాక్టర్ ఎస్.విక్రమ్ కుమార్ శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు ఇంచార్జీ డీ.టీ.సీ.ఓ. డాక్టర్ ప్రదీప్ రెడ్డి, టీ.బీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి, సీ. హెచ్.సీ సూపరింటెండెంట్ డాక్టర్ చందు నాయక్, పిల్లల వైద్యుడు డాక్టర్ ఎస్. విక్రమ్ కుమార్, టీబీ అలర్ట్ ఇండియా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డా. బాల సుబ్రహ్మణ్యం, జిల్లా కోఆర్డినేటర్ గుండె సురేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా క్షయ విభాగం సిబ్బంది, ఇతర ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

ప్రత్యామ్నాయ పంటల సాగుతో అధిక ఆదాయం సాధించాలి ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని సాగు ప్రణాళికలు.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



తంగళ్లపల్లి, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర బ్యూరో):రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ, ఆత్మ శాఖల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కిసాన్ మేళాను ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన సుమారు 40 స్టాళ్లను సందర్శించి ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన విత్తనాలు, డ్రోన్ టెక్నాలజీ, వ్యవసాయ యంత్రాలు, ప్రభుత్వ పథకాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించడంతో పాటు ఆర్థిక భరోసా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సన్న వడ్ల సాగును ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందిస్తున్నామని, రూ. 20,650 కోట్లతో 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. గతంలో నిలిచిపోయిన వ్యవసాయ సబ్సిడీలను పునరుద్ధరిస్తూ 37 రకాల వ్యవసాయ పరికరాలను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఈ ఏడాది ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గిన నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను బట్టి పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు సూచించారు. వరితో పాటు ఆయిల్‌పామ్, మిర్చి, కూరగాయలు, పూల సాగు వంటి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఆధునిక పద్ధతులు అవలంబిస్తే తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు.ప్రతి గ్రామం నుంచి నలుగురు ఆదర్శ రైతులు కొత్త సాగు పద్ధతులకు శ్రీకారం చుడితే మరింత మంది రైతులకు స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ధాన్యం శుద్ధి కోసం ప్యాడీ క్లీనర్ యంత్రాలను సింగిల్ విండో, ఐకేపీ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణ, రైతులకు సకాలంలో ఎరువుల సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, పశు సంపద, మత్స్య సంపద, ఉద్యానవన పంటల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. భూసారాన్ని కాపాడేందుకు పంట అవశేషాలను కాల్చకుండా సేంద్రియ ఎరువులుగా మార్చుకోవాలని కోరారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన కుటుంబాలు ఇందిరా కుటుంబ జీవిత బీమా వంటి పథకాన్ని నద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు: కలెక్టర్ఆత్మ చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో సుమారు 40 స్టాళ్లు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు, సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించామన్నారు.ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో రైతు వేదికలు, గ్రామసభల ద్వారా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా కూరగాయలు, ఆకుకూరలు, ఆయిల్‌పామ్, అంతర పంటలు సాగు చేస్తున్న ఆదర్శ రైతుల క్షేత్రాలను ప్రతి మంగళవారం పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా నేలలు ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయని, మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని వివరించారు. మార్కెటింగ్‌కు కూడా ఇబ్బందులు లేవని, ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పామ్‌పాండ్లు, బోర్‌వెల్ రీఛార్జ్ పనులు చేపట్టాలని రైతులకు సూచించారు.ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: ఎస్పీఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. తాను వ్యవసాయ డిగ్రీ చదివానని, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవం ఉందన్నారు. రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ఆదర్శ రైతుల మధ్య సమాచార మార్పిడికి కిసాన్ మేళా మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కూరగాయలు, పండ్లు, పూల సాగును ప్రోత్సహించుకోవాలని సూచించారు. అదే సమయంలో ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సూపర్ ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయంలో ఎదురయ్యే సవాళ్లపై పాటల రూపంలో అవగాహన కల్పించారు. నూతన సాగు పద్ధతులతో అధిక ఆదాయం పొందుతున్న ఆదర్శ రైతులను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్లు రాజిరెడ్డి, ముకుందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు సత్తు శ్రీనివాస్ రెడ్డి, హమీద్, మహేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్షల్ బేగం, జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, పశుసంపర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, సీపీఓ సంపత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

విద్య, పరిశోధన, నైపుణ్యాలతో వికసిత భారత్ నిర్మాణంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలి

రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
-నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించాలి
- నేషన్ ఫస్ట్ అనే నినాదంతో విద్యార్థులు ముందుకు సాగాలి
-2029 నాటికి నషాముక్త భారత్ లక్ష్య సాధనకు యువత భాగస్వామ్యం కావాలి
-కాకతీయ విశ్వవిద్యాలయం 24వ స్నాతకోత్సవంలో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 28(విజన్ ఆంధ్ర)విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, వికసిత భారత్--2047 లక్ష్య సాధనలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్ల పిలుపునిచ్చారు. విద్య కేవలం డిగ్రీలు పొందేందుకు మాత్రమే కాకుండా, సమాజంలో సానుకూల మార్పు తీసుకొచ్చే బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దేందుకు దోహదపడాలని ఆయన అన్నారు.శనివారం హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరిగిన విశ్వవిద్యాలయం 24వ స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొని ప్రసంగించారు.కాకతీయ విశ్వవిద్యాలయం 50 ఏళ్ల విద్యా ప్రస్థానాన్ని, స్వర్ణోత్సవ సంవత్సరాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ఈ స్నాతకోత్సవం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుందని గవర్నర్ పేర్కొన్నారు. 1976 ఆగస్టు 19న స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం తెలంగాణలోని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలను అందిస్తూ, అనేక కుటుంబాల్లో తొలి తరం పట్టభద్రులను తయారు చేసిందన్నారు. మహిళలకు విద్య, ఉద్యోగ, నాయకత్వ అవకాశాలను విస్తరించడంలోనూ విశ్వవిద్యాలయం విశేష పాత్ర పోషించిందని కొనియాడారు.2022-23, 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల్లో పట్టాలు పొందిన విద్యార్థులకు గవర్నర్ అభినందనలు తెలిపారు. ముఖ్యంగా పీహెచ్‌డీ పట్టాలు అందుకున్న పరిశోధకులు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, పరిశోధనా మార్గదర్శకుల ప్రోత్సాహం, సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం 2023లో చోఓఆ+ గ్రేడ్ సాధించడం విశ్వవిద్యాలయ సమష్టి కృషికి నిదర్శనమని గవర్నర్ అన్నారు. నాణ్యమైన బోధన, నిబద్ధతో కూడిన పరిశోధన, సమర్థవంతమైన పరిపాలన, విద్యార్థుల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధతో విద్యా ప్రమాణాలను నిరంతరం మెరుగుపరచాలని సూచించారు. విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్), జాతీయ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సిసి) ద్వారా క్రమశిక్షణ, జట్టు టీమ్ స్పిరిట్, సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచి, మెంటరింగ్, సహకారం అందించాలని కోరారు.జాతీయ విద్యా విధానం--2020 విద్యను మరింత సమగ్రంగా, సౌకర్యవంతంగా, సమాజ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు మార్గదర్శకంగా నిలుస్తుందని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, డిజిటల్ టెక్నాలజీలు, నైపుణ్యాభివృద్ధి వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులకు ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, ప్రాక్టికల్ లెర్నింగ్, పరిశోధనా అవకాశాలు అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యలో నాణ్యతతో పాటు సమాన అవకాశాలు, దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు జీవితాంతం నేర్చుకునే అలవాటును పెంపొందించుకోవాలని గవర్నర్ సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలు సమాచార విశ్లేషణ, సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతున్నప్పటికీ, నిర్ణయాల బాధ్యత మానవులదేనని స్పష్టం చేశారు. సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవాలని, తప్పుడు సమాచారాన్ని గుర్తించి ప్రశ్నించే వివేకాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.యువతను మాదకద్రవ్యాల దుష్ప్రభావాల నుంచి రక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గవర్నర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అనేక రంగాల్లో ముందుకుసాగుతుందన్నారు. 34 పైగా దేశాలు దేశ ప్రధానిని తమ దేశ అత్యున్నత పౌర పురస్కాలతో గౌరవించాయని చెప్పారు. యువత నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నషాముక్త భారత్ లక్ష్యాన్ని దేశం ముందుంచారని, 2029 నాటికి మాదకద్రవ్యాల రహిత భారతదేశాన్ని నిర్మించాలనే సంకల్పానికి యువత తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ఉ స్మానియా విశ్వవిద్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ , స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో నిర్వహించిన నషాముక్త భారత్ కార్యక్రమం ఈ దిశగా మంచి ప్రయత్నమని పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం కూడా విద్యార్థులు, యువతలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు.ఆర్ యు ఎస్ ఏ, పీఎం-యు ఎస్ హెచ్ ఏ వంటి జాతీయ కార్యక్రమాలు రాష్ట్ర విశ్వవిద్యాలయాల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని గవర్నర్ అన్నారు. ఔషధ పరిశోధన, మెటీరియల్స్, ఔషధ మొక్కలు, డిజిటల్ వ్యవస్థలు వంటి రంగాల్లో పరిశోధనలు సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను అందించగలవన్నారు.ఆరోగ్యం, వ్యవసాయం, నీరు, ఇంధనం, సాంకేతికతతో పాటు విద్య, చరిత్ర, భాష, న్యాయం, ప్రజా విధానాలు, సామాజిక మార్పులపై కూడా పరిశోధనలు జరగాలని అన్నారు.విద్య, ఉపాధి మధ్య సమన్వయం పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్య కార్యక్రమాలు యువతకు మంచి అవకాశాలను కల్పిస్తున్నాయని గవర్నర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల కళాశాలల విద్యార్థులకు కూడా డిజిటల్ వనరులు, మెంటర్లు, ప్రాక్టికల్ లెర్నింగ్ అవకాశాలు అందుబాటులో ఉండాలని గవర్నర్ సూచించారు. మంచి ఆలోచన ఎక్కడి నుంచైనా రావచ్చని, వాటిని గుర్తించి ప్రోత్సహించే వ్యవస్థలు విశ్వవిద్యాలయాల్లో ఉండాలని అన్నారు. విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వం, పరిశ్రమలు, పూర్వ విద్యార్థులు సమన్వయంతో పనిచేస్తే తెలంగాణ అభివృద్ధితో పాటు దేశ ప్రగతికి మరింత బలమైన తోడ్పాటు అందించగలరని పేర్కొన్నారు.కాకతీయ ప్రాంత చారిత్రక వారసత్వం సృజనాత్మకత, ప్రజాసంక్షేమం, సామాజిక ఐక్యతకు ప్రేరణనిస్తుందని గవర్నర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ రైసింగ్ తెలంగాణ దార్శనికత, కేంద్ర ప్రభుత్వ వికసిత్‌భారత్ 2047 సంకల్పం అవకాశాలను విస్తరించడం, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడం, సమృద్ధి భవిష్యత్తును నిర్మించడం అనే ఉమ్మడి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. బలమైన తెలంగాణ వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.పీహెచ్‌డీ పరిశోధకులు పరిశోధనలో వాస్తవాలు, ఆధారాలకు ప్రాధాన్యతనిస్తూ అకడమిక్ నైతికతను పాటించాలని, తమ పరిశోధన సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలని గవర్నర్ సూచించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు తమ విజయాన్ని ఇతరులకు స్ఫూర్తిగా నిలిపి, వినయంతో జ్ఞానాన్ని పంచుకోవాలని అన్నారు. పట్టభద్రులు తమ ప్రతిభను కేవలం పతకాలు, ఉద్యోగాల ద్వారా కాకుండా, సమాజానికి అందించే సేవ, వ్యక్తిత్వం, నిరంతర అభ్యాసం ద్వారా కూడా నిరూపించుకోవాలని పేర్కొన్నారు.విద్యార్థులు ఎక్కడికి వెళ్లినా కాకతీయ విశ్వవిద్యాలయ విలువలు, వారసత్వాన్ని తమతో తీసుకెళ్లాలని, కష్టపడి పనిచేయడం, నిజాయితీ, ఇతరుల పట్ల సానుభూతి, బాధ్యతాయుత ప్రవర్తనను జీవితంలో భాగంగా చేసుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. విజయాలతో పాటు సవాళ్లు ఎదురైనప్పుడు తమ విలువలపై నమ్మకం ఉంచి ముందుకు సాగాలని సూచించారు.
కాకతీయ విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన, ఆవిష్కరణలు, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, పట్టభద్రులు, పీహెచ్‌డీ పరిశోధకులు, బంగారు పతక విజేతలకు గవర్నర్ మరోసారి అభినందనలు తెలిపారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.
పద్మశ్రీ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి స్నాతకోత్సవ సందేశం ఇచ్చారు. లెర్న్, బుల్లెట్ అండ్ లీడ్ నినాదంతో ముందుకు సాగాలని పట్టభద్రులకు సూచించారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి కేయూ చేపట్టిన విద్యా సంబంధిత కార్యక్రమాలు,పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా పట్టభద్రులకు గవర్నర్ డిగ్రీలను ప్రదానం చేశారు.అంతకుముందు కేయూ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కు హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పేయి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, సిపి శ్వేత, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి,కేయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే ప్రతాప్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. ఎన్ఐటి వీఐపీ గెస్ట్ హౌస్ వద్ద పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

నియోజకవర్గాల పునర్విభజన దక్షిణ భారతదేశానికి గొడ్డలిపెట్టు

కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష విధానాలను విరమించుకోవాలి
బిల్లుకు చంద్రబాబు మద్దతు దక్షిణాదికి చారిత్రక ద్రోహం
సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు దక్షిణ భారతదేశ రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసే కుట్రలో భాగమని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు.శనివారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు కుటుంబ నియంత్రణ పథకాలను దక్షిణాది రాష్ట్రాలు అత్యంత సమర్థవంతంగా అమలు చేసి జనాభా నియంత్రణ సాధించాయని గుర్తు చేశారు. నేడు అదే జనాభా నియంత్రణను సాకుగా చూపి దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ స్థానాల నిష్పత్తిని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాలను పెంచితే ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా సీట్లు పెరిగి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల వాటా గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి, పన్నుల ఆదాయానికి అత్యధిక వాటా అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో గొంతు లేకుండా చేసే ప్రయత్నం సరికాదని అన్నారు. ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య రాజకీయ సమతుల్యత దెబ్బతింటే దేశ సమగ్రతకే ప్రమాదం ఏర్పడుతుందని, అభివృద్ధి సాధించిన రాష్ట్రాలను శిక్షించడం ఏ విధంగానూ సమంజసం కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలను తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకువస్తున్న పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగంగా మద్దతు తెలపడం దక్షిణ భారతదేశ ప్రజలకు చేసిన చారిత్రక ద్రోహమని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తీవ్రంగా ధ్వజమెత్తారు.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూ, తన రాజకీయ స్వార్థం కోసం దక్షిణాది రాష్ట్రాల హక్కులను, ఆత్మగౌరవాన్ని చంద్రబాబు కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ప్రస్తుత సీట్ల నిష్పత్తికి ఎలాంటి నష్టం కలగకుండా రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తన వైఖరి మార్చుకోకపోతే దక్షిణాది ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, ఆదరి శ్రీనివాస్,జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఏదునూరి వెంకట్రాజం, ఎన్ఏ స్టాలిన్, మునిగాల బిక్షపతి,మాలోతు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చౌటపల్లిలో భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు

వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్28(విజన్ ఆంధ్ర) ; -రైతుల భూములకు సంబంధించిన రీ సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు శనివారం వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, చౌటపల్లి గ్రామంలోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ (ఎమ్మార్వో) వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు భూముల రీ సర్వే ప్రక్రియ, భూ రికార్డుల వివరాలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సర్వే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై రైతులకు వివరించారు. రైతులు తమ భూములకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులకు అందించి, రీ సర్వే ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని తహసీల్దార్ సూచించారు. భూ రికార్డుల్లో ఎలాంటి తప్పులు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామ సర్పంచ్ మట్టపల్లి వెంకటేశ్వరరావు, హత్య తండా సర్పంచ్ బాదావత్ కిషన్, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలేకు ఘన నివాళులు



కౌటాల, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా కౌటాల మండలంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కోనేరు కోనప్ప. ఈ సందర్భంగా కోనేరు కోనప్ప మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే సమాజానికి చేసిన సే

జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు సర్వం సిద్ధం

- ఈ నెల 30 నుంచి డిసెంబర్ 2 వరకు చిట్యాల గురుకుల పాఠశాలలో నిర్వహణ

- విద్యార్థులను సన్నద్ధం చేయాలని అధికారుల ఆదేశం



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీసేందుకు జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు (మూడు రోజుల పాటు) చిట్యాలలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఈ వైజ్ఞానిక ప్రదర్శన జరగనుంది. ?ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు వివరాలను వెల్లడిస్తూ.. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా బాల వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్స్, పీఎం శ్రీ పాఠశాలల సైన్స్ ఎగ్జిబిషన్, మరియు తెలంగాణ ఫ్యూచర్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రదర్శనలను ఒకే వేదికపై నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యార్థులను తమ ప్రయోగాలతో సన్నద్ధం చేసి ప్రదర్శనకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు.

వైమానిక దళ ఉద్యోగాలపై డిసెంబర్ 5న అవగాహన కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : భారత వైమానిక దళంలో యువతకు అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 3న నిర్వహించాల్సిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని డిసెంబర్ 5వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.?భారత వైమానిక దళంలోని 12వ ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో 'అగ్నివీర్ వాయు', ఎయిర్‌మెన్ ఉద్యోగ నియామకాలు, అర్హతలు, ఎంపిక ప్రక్రియపై యువతకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ 5న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ ప్రత్యేక కార్యక్రమం జరగనుందని వివరించారు. మొబైల్ థియేటర్ వ్యాన్ ద్వారా ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో భాగంగా మొబైల్ థియేటర్ వ్యాన్ ద్వారా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించి, వైమానిక దళంలో చేరడానికి కావలసిన అర్హతలు, ఎంపిక విధానం, దేశ సేవలో భాగస్వాములయ్యే అవకాశాలపై యువతకు క్షుణ్ణంగా వివరిస్తారని కలెక్టర్ తెలిపారు.?జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు, నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. దేశ రక్షణలో భాగస్వాములు కావాలనుకునే జిల్లా యువతకు ఇది ఒక సువర్ణావకాశమని, ఆసక్తి గల వారందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు.

క్షేత్రస్థాయి సందర్శనను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఆలిండియా సర్వీసెస్ ట్రైనీ అధికారులు



నిజామాబాద్, నవంబర్ 28 :(విజన్ ఆంధ్ర) ఆలిండియా సర్వీసెస్ ట్రైనీ అధికారులు తమ శిక్షణలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో క్షేత్రస్థాయి సందర్శనను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. 14 మందితో కూడిన ట్రైనీ అధికారులు ఈ నెల 21 నుండి 28 వరకు ఆర్మూర్ డివిజన్ లోని అంకాపూర్, బోధన్ డివిజన్ లోని భూలక్ష్మిక్యాంపు గ్రామాలలో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుతెన్నులను, ప్రజల జీవన స్థితిగతులను నిశితంగా పరిశీలన జరిపారు. క్షేత్రస్థాయి సందర్శన పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ట్రైనీ అధికారులు అలోక్ సింగ్, లోకేష్ మనోహర్ పాటిల్, మనిష్ పరిహార్, ప్రవీణ్ కుమార్, సచిన్ గోయెల్, శివం, రోమేల్ బిజల్వాన్, అభిషేక్ పరిహార్, దీపక్ శర్మ, నిహాల్ చంద్, పూజా మీనా, శుభం శుభ్, వికాస్ యాదవ్, నిధి కరన్వాల్ లు అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ను మర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్ లో కలిసారు. అదనపు కలెక్టర్ వారికి స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. క్షేత్రస్థాయి.సందర్శనలో గమనించిన అంశాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి ట్రైనీ అధికారులు అదనపు కలెక్టర్ తో తమ అనుభవాలను పంచుకున్నారు. క్షేత్రస్థాయి సందర్శనలో గమనించిన విషయాలను ఆకళింపు చేసుకోవాలని, విధుల నిర్వహణ సందర్భంగా ఈ అంశాలు ఉపయుక్తంగా నిలుస్తాయని అదనపు కలెక్టర్ సూచించారు.

భూ భారతి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరిస్తూ ఉండాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా, నవంబర్ 28,(విజన్ ఆంధ్ర); భూ భారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భూ భారతి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, పౌర సేవల ధ్రువీకరణ పత్రాల దరఖాస్తుల పరిష్కారం, ఇసుక అక్రమ తవ్వకాలు, భూ ఆక్రమణల నిర్మూలన, తదితర రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతానికి పెండింగ్ లో ఉన్న భూ భారతి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని చెప్పారు. దరఖాస్తులు తిరస్కరించబడితే, తిరస్కరణకు సంబంధించిన కారణాలు క్లుప్తంగా నమోదు చేయాలన్నారు. అర్జీదారులకు వివరాలు వెల్లడించాలని చెప్పారు. దరఖాస్తు వివరాలన్నీ తప్పనిసరిగా రికార్డుల రూపంలో నమోదు చేయాలని తెలిపారు. గడువులోగా దరఖాస్తులన్నింటినీ పరిష్కరించాలన్నారు. కుల, ఆదాయ, నివాస, తదితర పౌర సేవల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం చేయకూడదని ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాల జారీ పారదర్శకంగా ఉండాలని అన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని పేర్కొన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా పకడ్బందీ నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా అవుతుందన్న సమాచారం అందితే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వివరించారు. అవసరమైతే పోలీసు సిబ్బంది సహకారం తీసుకోవాలని చెప్పారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వాహనాలు జప్తు చేసి, కేసులు నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని అన్నారు.భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ప్రక్రియలో ఎటువంటి తప్పులకు తావు ఉండకూడదని చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా కుటుంబ జీవిత బీమా నమోదు వేగవంతం చేయాలి

- నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

- ఆకస్మిక తనిఖీల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 28(విజన్ ఆంధ్ర) : ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన వనపర్తి పట్టణంలోని 21వ వార్డు ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్న ఇందిరా కుటుంబ జీవిత బీమా నమోదు శిబిరాన్ని, హరిజనవాడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

రోజుకు కనీసం 50 కుటుంబాలకు నమోదు..

ముందుగా ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లోని బీమా శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్, నమోదు ప్రక్రియ సాగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి, అర్హులందరూ నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. బీమాదారు, నామినీ వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. నమోదు ప్రక్రియ పూర్తయ్యాక వివరాలను రిజిస్టర్‌లో పొందుపరిచి, లబ్ధిదారుల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజూ కనీసం 50 కుటుంబాలకు బీమా నమోదు పూర్తయ్యేలా సిబ్బంది లక్ష్యంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

పాఠశాల పనులపై సమీక్ష..

అనంతరం పట్టణంలోని హరిజనవాడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అదనపు తరగతి గదుల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షించారు. మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ, విద్యార్థులకు ఉపయోగపడేలా ఆధునిక తరగతి గదులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిర్మాణానికి సరిపడా స్థలం అందుబాటులో ఉన్నందున, మరోసారి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేసి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు.

?ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో యాదయ్య, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సదరం పరీక్షల్లో పారదర్శకత తప్పనిసరి

- తప్పుడు సర్టిఫికెట్లు జారీ చేస్తే కఠిన చర్యలు

- ప్రతి ఆసుపత్రికి రూ.10 లక్షల నిధులు మంజూరు

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎస్‌హెచ్‌జీల ద్వారా రుణాలు

- అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ ఆదేశం



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : సదరం క్యాంపులకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు సకాలంలో, అత్యంత పకడ్బందీగా వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి మాత్రమే ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ వైద్య అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ సదరం క్యాంపుల నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్లు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలపై జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓ పీడీలు, వైద్య ఆరోగ్య శాఖ, హౌజింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ.. సదరం క్యాంపులలో దివ్యాంగులకు మెరుగైన వైద్య పరీక్షల వసతులు కల్పించేందుకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని అర్హులకు ఉన్న వైకల్య శాతం మేరకే సర్టిఫికెట్లు ఇవ్వాలని, ఎవరైనా తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బధిరుల (చెవిటి, మూగ) పరీక్షల కోసం రూ.8 లక్షలతో 'బేరా' పరికరం, రూ.6 లక్షలతో సౌండ్ ప్రూఫ్ గది ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని వివరించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని సూచించారు.

అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో సదరం క్యాంపులను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి కేసుకు తగిన సమయం కేటాయించి పరీక్షలు చేయాలని, జిల్లా ఆసుపత్రిలో బేరా పరికరం, సౌండ్ ప్రూఫ్ రూమ్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు.?ఆర్థిక ఇబ్బందులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారికి కొత్తగా మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ?ఈ సమీక్షలో డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, కార్యనిర్వాహక ఇంజనీర్ విటోబా, డీఎంహెచ్ఓ డా. భాస్కర్ నాయక్, డీపీఓ రామ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన "శాస్త్రీయ కార్తీక సంగీతోత్సవం"



హైదరాబాద్ నవంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ తెలంగాణ శాస్త్రీయ సంగీత పరిషత్ సంస్థ ప్రథమ వార్షిక వేడుకలను పురస్కరించుకుని మూడు రోజులపాటు వైభవంగా నిర్వహిస్తున్న " కర్ణాటక శాస్త్రీయ కార్తీక సంగీతోత్సవం" సంగీత విద్వాంసుల శ్రవణానందకరమైన కచేరీలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది. తెలంగాణ శాస్త్రీయ సంగీత పరిషత్ వ్యవస్థాపకుడు, కార్యక్రమ నిర్వాహకుడు కౌండన్య నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక ఉత్సవాన్ని అతిథులు ఘనంగా ప్రారంభించారు. ఈ సంగీతోత్సవం కార్యక్రమం విశ్రాంత ప్రిన్సిపాల్, ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల, హైదరాబాద్, కళారత్న పి.వి.ఎన్.శేషయ్య శాస్త్రి సమన్వయ, పర్యవేక్షణలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ, నాంపల్లి, హైదరాబాద్ లో శుక్రవారం సాయంత్రం ఆనందోత్సాహాల మధ్య ప్రారంభమైయింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాత మృదంగ విద్వాన్, పద్మశ్రీ, డాక్టర్. యెల్లా వెంకటేశ్వరరావు కు "సంగీత విద్యార్ణవ" బిరుదు ప్రదానం చేసి ఘనంగా నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా డైరెక్టర్, రాష్ట్ర దేవాలయ పరిపాలన సంస్థ, తెలంగాణ ప్రభుత్వం డాక్టర్. సి.విజయ రాఘవాచార్యులు, గౌరవ అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్), ఏఐఆర్ హైదరాబాద్ మంగళగిరి ఆదిత్య ప్రసాద్ ఇతర ప్రముఖులు పాల్గొని సంగీత కళాకారులను అభినందించారు. చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తమని కూడా అందులో భాగస్వామ్యులను చేసినందుకు కార్యక్రమ నిర్వాహకుడు కౌండన్య బృందాన్ని ఈ సందర్భంగా ప్రశంసించి, శుభాకాంక్షలు తెలిపారు. సంగీతమయంగా సాగిన ఈ కార్యక్రమంలో మొదటి రోజు హైదరాబాద్ సిస్టర్స్ లో ఒకరైన బి. హరిప్రియ కర్ణాటక సంగీత గాత్ర కచేరీ ఆకట్టుకుంది. ఆహుతుల ప్రశంసల వర్షం కురిపించింది. రెండో రోజు కార్యక్రమంలో కుమారి ప్రణతి వైజార్సు గాత్ర కచేరి అలాగే, కె.శేషాద్రి వయోలిన్ కచేరీని నిర్వహిస్తున్నట్లు, మూడవ రోజు కార్యక్రమంలో అమృత గోపాల్ గాత్ర కర్చేరీ అలాగే, హైదరాబాద్ బ్రదర్స్ లో ఒకరైన ప్రముఖ సంగీత విద్వాంసుడు డి. రాఘవ చారి గాత్రకచేరీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కార్యక్రమం నిర్వాహకుడు కౌండిన్య ఈ సందర్భంగా మాట్లాడుతూ సంగీతంలో ఒక శాస్త్రీయత, పద్ధతి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, దైవత్వం ఉందన్నారు. మన శాస్త్రీయ సంగీతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ, కళాకారులు సంగీతాభిమానులు ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఘనంగా "క్షేత్రయ్య పదములు" మువ్వగోపాలపదములు గ్రంథ ఆవిష్కరణ



హైదరాబాద్ నవంబర్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రముఖ "కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ" వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు రవి శర్మ సమర్పణలో "క్షేత్రయ్య పదములు" గ్రంథ ఆవిష్కరణ (మువ్వగోపాలపదములు) సభా కార్యక్రమం సాహితీవేత్తలు, సాహిత్యాభిమానుల సమక్షంలో ఘనంగా జరిగింది. రవీంద్రభారతి మొదటి అంతస్తు,కాన్ఫెరెన్స్ హాల్, హైదరాబాద్ లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఈ ఆవిష్కరణ సభకు ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి, మాజీ వైస్ ఛాన్సలర్, ప్రముఖ కవి కొలకలూరి ఇనాక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,. తెలుగు భాషలో సంగీత నాట్య రంగాలలో విశేష కృషి చేసిన వాగ్గేయకారులు త్యాగరాజు,అన్నమయ్య, క్షేత్రయ్య అని తెలిపారు. ఎంతో పరిశోధన కృషిచేసి "క్షేత్రయ్య పదములు" (మువ్వగోపాలపదములు) పుస్తకాన్ని తీసుకువచ్చి తమ చేతుల మీదుగా ఆవిష్కరింపజేసినందుకు రవి శర్మను వారు ప్రశంసించి, అభినందించారు. ఈ సందర్భంగా "కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ" తరపున నిర్వాహకుడు రవి శర్మ అతిథుల సమక్షంలో ప్రముఖ జ్యోతిష్యులు హనుమంత రాయ శర్మ కు "జ్యోతిష్య రత్న" పురస్కారాన్ని ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు అలాగే, ప్రముఖ కర్ణాటక సంగీత కళాకారిణి, సంగీత గురువు రమాప్రభ కు "సంగీత రత్న" పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వాకుడు రవిశర్మ, కుమారుడు కిరణ్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, సాహితీ ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే-- ఐజేయూ మహాసభలకు కలెక్టర్, డీపీఆర్వోకు ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, డీపీఆర్వో విష్ణువర్ధన్ కు ఆహ్వాన పత్రికలు అందజేసిన జర్నలిస్టు సంఘం నాయకులు



నిర్మల్ జిల్లా, నవంబర్ 28,(విజన్ ఆంధ్ర); తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న నిర్వహించనున్న జిల్లా మూడో మహాసభలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) విష్ణువర్ధన్ ను కలిసి మహాసభలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మహాసభలను నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు వివరించారు. మహాసభలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వేణుగోపాల్, అశోక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, సభ్యుడు బోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించి, జేసీబీ వాహనాన్ని ధ్వంసం చేసి ఉద్యోగిపై రాళ్లతో దాడి చేసిన తండ్రి, కుమార్తె అరెస్ట్.

- మావల ఇన్స్పెక్టర్ బీడీ ప్రేమ్ కుమార్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 28 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలోని మావల సర్వే నంబర్ 170లో గల 2డీఎఖ ఇళ్ల సమీపంలో ఈరోజు మున్సిపల్ అధికారులు చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఉదయం జరిగింది.

మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది జేసీబీ వాహనంతో ఆక్రమణల తొలగింపు చేపడుతుండగా, భోయర్ మధుకర్, అతని కుమార్తె అనుశ్రీ విధులకు ఆటంకం కలిగించారు. ఈ క్రమంలో మధుకర్ సిబ్బందిపై రాళ్లతో దాడి చేయడంతో పాటు మున్సిపల్ జేసీబీ వాహనం అద్దాలను ధ్వంసం చేశాడు. ఈ ఘటనలో క్రాంతి అనే మున్సిపల్ ఉద్యోగికి గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మావల పోలీసులు నిందితులైన తండ్రి, కుమార్తెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను చట్టబద్ధంగా నిర్వహిస్తున్న సమయంలో ఆటంకం కలిగించడం, దాడులకు పాల్పడడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని మావల ఇన్స్పెక్టర్ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.

నిందితుల వివరాలు:

భోయర్ మధుకర్ (52), s/o భోయర్ బాపురావు, నివాసం రవీంద్రనగర్, ఆదిలాబాద్.

భోయర్ అనుశ్రీ (21), s/o భోయర్ మధుకర్, నివాసం రవీంద్రనగర్, ఆదిలాబాద్.

కాంగ్రెస్ వైఖరి వల్లే కేసీఆర్ ఆమరణ దీక్ష - బోయినపల్లి వినోద్ కుమార్

2004 ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ మాట తప్పిందన్న వినోద్ కుమార్

హైదరాబాద్ నవంబర్ 28 (విజన్ ఆంధ్ర):తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన కపట వైఖరి, చేసిన ద్రోహమే నాడు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడానికి ప్రధాన కారణమని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్, ఆ తర్వాత అధికారంలోకి రాగానే మాట తప్పిందని ఆయన విమర్శించారు. కరీంనగర్‌లో నిర్వహించనున్న 'దీక్షా దివస్' సభ ఏర్పాట్ల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్న విషయాన్ని వినోద్ కుమార్ గుర్తుచేశారు. ఆ సమయంలో ఆయనను అలుగునూరు వద్ద అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారని, ఆ పోరాటమే మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి స్వరాష్ట్ర సాధనకు బాటలు వేసిందని వివరించారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని ఆదివారం కరీంనగర్ సమీపంలోని అలుగునూరు చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేపు జరగనున్న 'దీక్షా దివస్' బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

మోపాల్‌లో ఆధునిక పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం అభినందనీయం

-రైతులపై గతంలో నమోదైన కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటాం

-రాష్ట్ర డి.జి.పి సీవీ ఆనంద్ వెల్లడి









నిజామాబాద్, నవంబర్28:(విజన్ ఆంధ్ర) : నూతనంగా నిర్మించిన మోపాల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర డీజీపీ సీ.వీ ఆనంద్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ మోపాల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు నిత్యావసర సేవలు అందించే ముఖ్యమైన కార్యాలయాల్లో తహశీల్దార్ కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్ కూడా ఒకటని పేర్కొన్నారు. అలాంటి కీలకమైన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ప్రజలు స్వచ్ఛందంగా సహకరించడం అభినందనీయమన్నారు. నిజామాబాద్ జిల్లా తనకు కొత్తేమీ కాదని , గతంలో ఇక్కడ పనిచేసిన రోజులను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం జిల్లాకు వచ్చినప్పుడు ప్రజలు చూపిన ఆత్మీయ స్వాగతం పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చిందన్నారు. తన కుమారుడు సైతం నిజామాబాద్ జిల్లాలో తాను పనిచేస్తున్న సమయంలోనే జన్మించాడని, ఆ అనుబంధంతోనే తన కుమారుడికి నిఖిల్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. నిజామాబాద్ రూరల్ పోలీస్ సబ్ డివిజన్ పరిధి విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున పరిపాలన, పోలీసింగ్ సౌలభ్యం కోసం ప్రత్యేకంగా ఎనిమిది పోలీస్ స్టేషన్లతో రూరల్ డివిజన్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే మోపాల్ నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు శాంతియుత స్వభావం కలిగిన వారని, ఎన్నికలు సైతం ప్రశాంతంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగిస్తూ పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. గతంలో రైతులపై నమోదైన కేసుల అంశాన్ని ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకువచ్చారని, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని డీజీపీ హామీ ఇచ్చారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంబంధిత కేసుల విషయంలో తప్పకుండా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ 1 ఐజీపీ కార్తికేయ, డి ఐ జి నారాయణ్ నాయక్, సిపి సాయి చైతన్య, ఎసిపి ప్రకాష్, మోపాల్ ఎస్ హెచ్ ఒ సుస్మిత, రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, మోపాల్ మండల ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, నాయకులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ పీహెచ్‌సీ ని ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు



నిజామాబాద్ నవంబర్28:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ జిల్లాలోని మాక్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పి.హెచ్.సిని సందర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ బి రవీంద్ర నాయక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ సాధారశీగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అందించే సేవలు అన్నింటిని పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఏ విధంగా సేవలందిస్తున్నారని పరిశీలించి సమీక్షించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో 12 రకాల ప్రోగ్రాములు ప్రధానమైనవని సుమారు 35 రకాల జాతీ ఆరోగ్య కార్యక్రమాల సేవలు అందించబడతాయన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించే సేవలు ప్రధానమైనవి ఫార్మసీ, ల్యాబ్ సేవలు, మాతా శిశు ఆరోగ్యం సేవలు, ఓపి సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సరిపడా మందుల నిలువ ఉంచుకోవాలని, రోగుల వద్ద నుండి శాంపిల్స్ సేకరించి రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని , టి హబ్ నకు శాంపిల్స్ పంపియాలని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మాత శిశు ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలని అన్నారు, ఓపి రోగుల సంఖ్యను పెంచాలని కోరారు. పీఏస్సీ ప్రాంగణంలో నిర్మించిన యోగ కేంద్రంలో ప్రతిరోజు యోగా చేసేలా ప్రణాళికలు రచించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా అందిస్తున్న సేవలపై పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రానికి వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆరోగ్య సేవలో అందించాలని అన్నారు. తద్వారా ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించాలని సూచించారు.

హైదరాబాద్‌లో బొనిటో డిజైన్స్ నూతన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం



హైదరాబాద్, నవంబర్ 27 విజన్ ఆంధ్ర ప్రతినిధి ప్రముఖ హోమ్ ఇంటీరియర్ డిజైన్ సంస్థ బొనిటో డిజైన్స్ గచ్చిబౌలిలో 14 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఫ్లాగ్‌షిప్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ప్రముఖ డిజైనర్ గౌరీ ఖాన్ సంస్థకు గ్లోబల్ డిజైన్ అడ్వైజర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆధునిక జీవనశైలి, వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా పూర్తి స్థాయి హోమ్ ఇంటీరియర్ సేవలను ఈ కేంద్రం ద్వారా అందించనున్నారు. ఈ సందర్భంగా గౌరీ ఖాన్ మాట్లాడుతూ ఇల్లు వ్యక్తుల వ్యక్తిత్వానికి ప్రతిబింబంగా ఉండాలని పేర్కొన్నారు. సంస్థ సీఈఓ శ్వేతాంక్ జైన్ మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రం ద్వారా ఏడాదికి రూ.180 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సంస్థ వార్షిక ఆదాయ రన్‌రేట్ రూ.450 కోట్లకు పైగా ఉందని, దేశవ్యాప్తంగా 15 వేలకుపైగా ఇళ్లకు ఇంటీరియర్ సేవలు అందించినట్లు వెల్లడించారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్, నవంబర్ 28 :(విజన్ ఆంధ్ర) అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధించడం ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. నవీపేట మండలం మోకన్ పల్లిలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 80 లక్షల పైచిలుకు నిధులతో నూతనంగా నిర్మించిన ఆరు అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ లను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి శనివారం అదనపు కలెక్టర్ వి.భుజంగరావుతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలని, నూటికి నూరు శాతం ఉత్తీర్ణత నమోదయ్యేలా చొరవ చూపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నామని అన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చే విషయంలో ప్రభుత్వం ఎంతమాత్రం రాజీ పడబోదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. నాణ్యతతో కూడిన ఏకరూప దుస్తులతో పాటు షూ, టై, బెల్ట్ వంటి అన్ని వసతులు సమకూరుస్తున్నామని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా సాంకేతిక విద్యకు తోడ్పాటును అందిస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ బాధ్యతను గుర్తెరిగి నాణ్యమైన విద్యను బోధిస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రవేశాలు గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, నాణ్యమైన పౌష్టిక ఆహారం అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తాము కృషి చేస్తామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత మాత్రం ఉపాధ్యాయులదేనని స్పష్టం చేశారు. విద్యతో పాటు పిల్లలకు శారీరక వృద్ధికి దోహదపడేలా క్రీడలు, వ్యాయామం, యోగ వంటి వాటిలో శిక్షణ ఇప్పించాలని, వారు ఆరోగ్యంగా ఉంటూ చక్కగా చదువుకునేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. నేటి సమాజంలో శారీరక శ్రమను విస్మరించడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారినపడుతున్నారని, ఫలితంగా ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు క్రీడలు, వ్యాయామంను తమ దైనందిన జీవితంలో భాగంగా మలుచుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య గణనీయంగా ఉన్నందున అదనంగా మరో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని, సోలార్ వాటర్ హీటర్, డ్యూయల్ డెస్క్ బెంచ్ లను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ భుజంగరావు మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారం అందేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గత ఏడాది పదవ తరగతిలో 98శాతం ఉత్తీర్ణత నమోదయ్యిందని, ఈసారి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థి దశ ఎంతో విలువైనదని, సమయాన్ని వృధా చేయకుండా చక్కగా చదువుకోవాలని విద్యార్థినులకు హితవు పలికారు. విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను పెంపొందించుకోవాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై ఏకాగ్రతను చూపగల్గుతారని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తూ వారిని సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని అధ్యాపకులకు మార్గనిర్దేశం చేశారు. ఏ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఇంచార్జి డీ.ఈ.ఓ సాయాగౌడ్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత, స్థానిక సర్పంచ్ విరీష తదితరులు పాల్గొన్నారు.

'అగ్నిగుండం' నుంచి 'ఆదర్శ నగరం' వైపు..!!

- రామగుండం సరికొత్త ప్రయాణం 2047 వరకు

- ముంబై ప్రపంచ సదస్సు వేదికపై మెరిసిన రామగుండం గళం

- హైదరాబాద్ వర్క్‌షాప్‌లో భవిష్యత్ కార్యాచరణ

- ఎల్ నినో ముప్పును ఎదుర్కొనేందుకు మేయర్ మాస్టర్ ప్లాన్

- రామగుండం అభివృద్ధికి అంతర్జాతీయ స్ఫూర్తి

- మేయర్ మహంకాళి స్వామి కార్యాచరణ సిద్ధం





పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): ఒకప్పుడు బొగ్గు గనులు, వేడి గాలులతో 'అగ్నిగుండం'గా పిలవబడ్డ మన రామగుండం.. నేడు ప్రపంచ మేయర్ల వేదికపై తన సత్తా చాటుతోంది. 32 దేశాల ప్రతినిధులు, వేలాది మంది మేధావుల నడుమ మన నగర అభివృద్ధికి కొత్త బాటలు పడుతున్నాయి. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'ప్రపంచ మేయర్ల సదస్సు'లోనూ, నిన్న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన కీలక వర్క్‌షాప్‌లోనూ పాల్గొన్న రామగుండం మేయర్, నగర భవిష్యత్తుకు సంబంధించి ఒక అద్భుతమైన దార్శనికతను (విజన్) ఆవిష్కరించారు. తెలంగాణ వ్యాప్తంగా కేవలం పరిమిత సంఖ్యలో మాత్రమే ఆహ్వానాలు అందిన ఈ రెండు అత్యున్నత సదస్సులలో రామగుండం నగరానికి చోటు దక్కడం ప్రతి నగరవాసి గర్వించదగ్గ విషయం. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మంత్రి శ్రీధర్ బాబు, సి.డి.ఎం.ఎ, కార్పొరేటర్లు, తనను ఆశీర్వదించిన రామగుండం ప్రజలకు మేయర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ముంబై సదస్సు: '2047' నాటి స్మార్ట్ రామగుండం కోసం..!

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ స్థాపించి 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రారంభించిన ఈ సదస్సులో 32 దేశాల మేయర్లు తమ అనుభవాలను పంచుకున్నారు.

ఏఐ & సర్క్యులర్ సిటీస్:

2047 నాటికి నగరాలు ఎలా ఉండాలనే దానిపై జరిగిన చర్చల్లో.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో స్మార్ట్ పాలన అందించడం, చెత్తను వృధా చేయకుండా దాని నుండి కంపోస్ట్, బయోగ్యాస్, కొత్త వస్తువులు తయారు చేసే 'సర్క్యులర్ సిటీ' విధానాలను రామగుండంలోనూ ప్రవేశపెట్టేందుకు మేయర్ అధ్యయనం చేశారు.

గోదావరి తీరాన కొత్త అందాలు..పుష్కరాలకు ఆహ్వానం!

నదీ తీర పట్టణాల అభివృద్ధిపై జరిగిన రెండో రోజు చర్చ రామగుండానికి అత్యంత కీలకంగా మారింది. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆలోచనలకు అనుగుణంగా గోదావరి వద్ద 'రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్' చేపట్టేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (ఎన్ఐయుఏ) ఫ్రేమ్‌వర్క్ ఎంతగానో ఉపయోగపడనుంది. త్వరలోనే 'రివర్ సిటీస్ అలయన్స్'లో రామగుండం చేరనుందని ప్రకటించిన మేయర్, వచ్చే జూన్‌లో జరగనున్న గోదావరి పుష్కరాలకు విచ్చేయాలని జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను సాదరంగా ఆహ్వానించారు.

'ఎల్ నినో' ముప్పుపై యుద్ధం.. సీఎం రేవంత్ దిశానిర్దేశం!

హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పండిట్ రవిశంకర్, 'వాటర్ మ్యాన్' రాజేంద్ర సింగ్ వంటి ప్రముఖులతో జరిగిన వర్క్‌షాప్‌లో వాతావరణ మార్పులపై తీవ్ర చర్చ జరిగింది. "పెట్టుబడులు, పర్యావరణం నాకు రెండు కళ్లు" అన్న ముఖ్యమంత్రి స్ఫూర్తితో, రాబోయే ఆరు నెలల్లో పెరగనున్న ఎండలు, 'ఎల్ నినో' ప్రభావం వల్ల ఏర్పడే నీటి కరువును ఎదుర్కొనేందుకు రామగుండం నగర పాలక సంస్థ పటిష్ట ప్రణాళిక సిద్ధం చేసింది.

ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత & అర్బన్ ఫారెస్ట్రీ:

ప్రతి ఇల్లు, అపార్ట్‌మెంట్‌లో ఇంకుడు గుంతలు నిర్మించడంతో పాటు, కాలుష్య కారక పరిశ్రమల మెడలు వంచి సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద 'అర్బన్ ఫారెస్ట్రీ' (నగర వనాలు) పెంచేలా కఠిన చర్యలు తీసుకోవాలని మేయర్ ప్రతిపాదించారు. ప్రజలకు మేయర్ ఆత్మీయ విజ్ఞప్తి & కీలక హెచ్చరిక!
రామగుండం ప్రజల పట్ల తనకున్న బాధ్యతను, ప్రేమను చాటుకుంటూ మేయర్ రెండు ముఖ్య విషయాలను ప్రస్తావించారు:

నీటి వృధాకు చెక్:

ప్రతి నల్లా కనెక్షన్‌కు ఖచ్చితంగా 'ఆన్-ఆఫ్ వాల్వ్' బిగించుకోవాలి. మరో వారం రోజుల్లో తనిఖీలు చేపట్టి, వాల్వ్ లేని వారికి మొదట జరిమానా, ఆపై కనెక్షన్ కట్ చేస్తామని స్పష్టం చేశారు.

'కూల్ రూఫ్' పాలసీ పాటించండి:

రాబోయే వేసవిలో రామగుండం వేడిని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇంటిపై సోలార్ పలకలు, కూల్ పెయింట్, వేడిని పీల్చుకునే టైల్స్ లేదా మొక్కలు పెంచాలి. దీనివల్ల ఇంట్లో 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత తగ్గడమే కాకుండా కరెంట్ బిల్లు కూడా ఆదా అవుతుందని ఆత్మీయంగా కోరారు.

గ్లోబల్ సమ్మిట్ వైపు అడుగులు..!



2034 నాటికి వి1 ట్రిలియన్, 2047 నాటికి వి3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే సీఎం విజన్‌తో, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో 2026 డిసెంబర్ 7 నుండి 9 వరకు హైదరాబాద్ 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు రామగుండం నగరానికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ సమ్మిట్ ద్వారా రామగుండానికి భారీ పెట్టుబడులు తీసుకువస్తామని మేయర్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండం రూపురేఖలు మార్చడమే మా లక్ష్యం. ప్రపంచ స్థాయి విధానాలను మన గడ్డపై అమలు చేసి, రామగుండాన్ని దేశంలోనే అత్యుత్తమ జీవనయోగ్యమైన (లివబుల్) నగరంగా తీర్చిదిద్దుతాం. ఈ ప్రయాణంలో ప్రజల సహకారమే మా బలం!"

- రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి

ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలతో పాటు సత్వర న్యాయం అందించడమే అంతిమ లక్ష్యం

- పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో పనిచేసినప్పుడే బాధితులకు సకాలంలో న్యాయం.

- ప్రతి కేసులో నేరస్తులకు శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలి.

- పెండింగ్ వారెంట్లు, సమన్ల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- పోలీసు, న్యాయ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) శనివారం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురు న్యాయమూర్తులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పోలీసు, న్యాయ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోర్టు డ్యూటీ అధికారులు, స్టేషన్ రైటర్లు, ఎస్‌హెచ్‌ఓలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, డీఎస్పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరియు న్యాయమూర్తుల మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చూడటమే పోలీసుల అంతిమ లక్ష్యమని తెలిపారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ప్రతి కేసులో దర్యాప్తు నాణ్యత ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టాలని, నేరస్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా ఆధారాలను సేకరించి కేసులను పటిష్టంగా కోర్టులో ప్రవేశపెట్టాలని సూచించారు. సమావేశంలో ప్రధానంగా రిమాండ్ కేసుల్లో పాటించాల్సిన విధివిధానాలు, రిమాండ్‌కు సంబంధించిన కారణాలు, అరెస్టు, రిమాండ్ విషయంలో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలు, అరెస్టు సమయంలో నిందితుడి సంతకం, తేదీ, సమయం నమోదు వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యమైన కేసుల్లో నిందితుల రిమాండ్ కోరే సమయంలో స్టేషన్ హౌస్ అధికారులు న్యాయస్థానానికి సరైన కారణాలు, ఆధారాలతో వివరించాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారులు, స్టేషన్ రైటర్లు సమన్వయంతో పనిచేస్తే కేసుల నిర్వహణలో పొరపాట్లను నివారించవచ్చని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వారెంట్లు, సమన్ల జారీ, అమలుపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు సులభంగా, వేగంగా న్యాయం అందించే విధానాలను అనుసరించాలని, సమాజ రక్షణతో పాటు సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో న్యాయమూర్తులు:
1. ఎస్. తేజస్విని, స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, పీసీఆర్ కోర్టు.
2. పి. మౌనిక, సీనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్.
3. సీహెచ్. దివ్యవాణి, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్. ఈ సందర్భంగా పాల్గొన్న ముగ్గురు న్యాయమూర్తులను జిల్లా ఎస్పీ, మహిళా డిఎస్పీ అధికారులచే ప్రత్యేకంగా సన్మానించి బహుమతి ప్రధానం చేసి సత్కరించారు. ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, నూతన శిక్షణా డీఎస్పీలు సామ సాత్విక, సిద్దోజి రాణి, ఆర్. ఆదిత్య, నాతి యువిక మిత్ర, పోలీసు అధికారులు,జిల్లా పోలీసు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, స్టేషన్ రైటర్లు తదితరులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా క్రీడలు దేశ క్రీడాభివృద్ధికి బాటలు

- ప్రత్యక్షంగా వీక్షించి యువత స్ఫూర్తి పొందాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి 'ఖేలో ఇండియా' క్రీడలు భారత దేశ క్రీడాభివృద్ధికి బలమైన బాటలు వేస్తాయని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. డిసెంబర్ 11 నుండి 22వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ క్రీడల ప్రచారంలో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో దిగారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు మన తెలంగాణ రాష్ట్రం వేదిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. తమలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో జరిగే ఈ జాతీయ స్థాయి క్రీడలను యువత ప్రత్యక్షంగా తిలకించడం ద్వారా ఎంతో స్ఫూర్తిని పొందవచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు.



కాండూర్ గ్రూప్ ఆధ్వర్యంలో హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్ 2026

- తొలిరోజు ర్యాంప్‌పై మెరిసిన ప్రముఖ డిజైనర్లు, సినీ తారలు





హైదరాబాద్ నవంబర్ 28 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నగరంలో ఫ్యాషన్ సందడి నెలకొంది. కాండూర్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ టైమ్స్ ఫ్యాషన్ వీక్ 2026 అట్టహాసంగా ప్రారంభమైంది. తొలిరోజు ఫ్యాషన్ షోలో ప్రముఖ డిజైనర్లు తమ సరికొత్త కలెక్షన్లను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భార్గవి రెడ్డి స్టూడియో, పుదమి బై మోనికా రెడ్డి (ఆఫ్రికన్ క్యారెట్‌తో కలిసి), ది స్టార్ లైఫ్ హైదరాబాద్ (వోక్సెన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ డిజైన్‌తో కలిసి), గాయత్రి రెడ్డి సిల్క్స్, సఖి హెరిటేజ్, రచిత్ ఖన్నా తదితర డిజైనర్లు తమ ప్రత్యేక డిజైన్లతో ర్యాంప్‌పై సందడి చేశారు. ఈ వేడుకలో సినీ ప్రముఖులు వితిక షేరు, హెబ్బా పటేల్, రీతూ వర్మ, మంజుల ఘట్టమనేని, శ్రీదేవి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ భారతీయ వస్త్రశైలికి ఆధునిక హంగులు జోడిస్తూ రూపొందించిన దుస్తులను ధరించి ర్యాంప్‌పై సందడి చేశారు. సంప్రదాయం, ఆధునికత, సృజనాత్మకత కలయికగా సాగిన ఈ ఫ్యాషన్ వేడుక తొలిరోజే విశేష స్పందనను అందుకుంది. ప్రముఖ డిజైనర్లతో పాటు నూతన ప్రతిభకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమం ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ఎన్ఐఎఫ్ గ్లోబల్ హైదరాబాద్ టైటిల్ స్పాన్సర్‌గా, ఆర్కా ఏవియేషన్ పవర్డ్ బై పార్ట్‌నర్‌గా, పార్క్ హయత్ లగ్జరీ పార్ట్‌నర్‌గా, ప్రైడ్ మోటార్స్ లగ్జరీ కార్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తున్నాయి.

పార్టీలకతీతంగా నిరాహార దీక్షలో పాల్గొనాలి

- బిర్రు యాక స్వామి



జవహర్ నగర్ , నవంబర్ 28, విజన్ ఆంధ్ర : పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు డంపింగ్ యార్డ్ ఎత్తివేత నిరాహార దీక్షలో పాల్గొనాలని జవహర్ నగర్ బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు బిర్రు యాకస్వామి అన్నారు. శనివారం ఆయన డంపింగ్ యార్డ్ ఎత్తివేత కోసం తలపెట్టిన నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. రామ్‌కి సమస్త వద్ద డబ్బులు తీసుకున్న మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు డంపింగ్ యార్డ్ నిరాహార దీక్షలో పాల్గొన వద్దని తెలిపారు. నిస్వార్థంగా డంపింగ్ యార్డ్ తొలగించాలని ఉద్దేశం ఉన్న నాయకులు పాల్గొనాలని ఆయన అన్నారు. నిస్వార్థంగా ఉన్న మాజీ కార్పొరేటర్లు, భవిష్యత్తులో పోటీ చేసే కార్పొరేటర్లు డంపింగ్ యార్డ్ నిరాహార దీక్షలో పాల్గొనాలని తెలిపారు. జవహర్ నగర్ ప్రజల సంక్షేమ కోరుకున్న వారు ఎవరైనా స్వచ్ఛందంగా డంపింగ్ యార్డ్ ఎత్తివేత నిరాహార దీక్షలో పాల్గొని, సంఘీభావం తెలపాలని ఆయన అన్నారు. జవహర్ నగర్ ప్రజలకు మేలు జరగాలంటే స్వచ్ఛందంగా పార్టీల కచ్చితంగా డంపింగ్ యార్డ్ ఎత్తివేత నిరాహార దీక్షలో పాల్గొనాలని బిర్రు యాకస్వామి తెలిపారు.

ఇళ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణం వద్దు



మల్కాజిగిరి, నవంబర్ 28, విజన్ ఆంధ్ర: గౌతమ్ నగర్ డివిజన్ ఈస్ట్ ఐఎన్ నగర్ లో అక్రమంగా ఏర్పాటు చేస్తున్న ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణం నిలిపి వేయాలని స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం వారు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ టవర్ వల్ల గర్భిణి స్త్రీలకు తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని, చర్మసంబంధ వ్యాధులు, మైగ్రేన్ తల నొప్పి లాంటి సమస్యలు వస్తాయని, తమ పిల్లలు క్షేమంగా ఉండాలంటే ఈ టవర్ నిర్మాణం వెంటనే ఆపాలని కోరారు. అనంతరం మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జెడ్సీ సంచిత్ గంగ్వార్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి జెడ్సీ సానుకూలంగా స్పందించారు. టవర్ పనులను నిలిపివేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బస్తి ప్రజలు మైనంపల్లి హనుమంత్ రావుకి,జెడ్సీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వై. ప్రవీణ్, కె నాగరాజు, బాలరాజ్,ఫరీద్, శ్రీనివాస్ చారి,గ్యార ప్రవీణ్ రెడ్డిపల్లి శ్రీనివాస్, మాదాసు ఇస్తారి, విక్కీ, ఏర్పుల దయా కర్, కృష్ణారెడ్డి, రామకృష్ణ, ముత్యాలు యాదవ్, కృష్ణ, కే. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికను పెళ్లి చేసుకుని యువకుడిపై పోక్సో కేసు.నమోదు



మల్కాజిగిరి, నవంబర్ 28 , విజన్ ఆంధ్ర: ప్రేమ పేరుతో ఓ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుని లైంగికంగా కలిసిన యువకుడిపై నేరేడ్ మెట్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్నూలుకు చెందిన గువ్వల ఉపేంద్ర(20) నాలుగు నెలల క్రితం ఇన్స్టాగ్రామ్ ద్వారా ఓ మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని, ప్రేమ పేరుతో ఆమెకు దగ్గరయ్యాడు. ఈ నెల 24న నేరేడ్మెట్ లోని ఓ ఆలయంలో ఆ బాలికను వివాహం చేసుకొని, అనంతరం ఆమె ఇంట్లోనే లైంగికంగా కలిశాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడుపై పోక్సో యాక్ట్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, ఎస్సీ ఎస్టీ యాక్ట్ ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సింగరేణి మనుగడకు కీలకం ఆ రెండు బ్లాకులు..
‘16వ విడత’ వేలంపై సర్వత్రా ఉత్కంఠ!

- శ్రావణపల్లి, కోయగూడెం-3 బ్లాకుల కోసం సింగరేణి, జెన్కోల మధ్యే ప్రధాన పోటీ

- ప్రైవేట్ సంస్థల నుంచి దాఖలు కాని బిడ్లు.. సింగరేణికి దక్కే అవకాశాలపై ఆశలు

- ఒడిశాలోని మీనాక్షి సెంట్రల్ బ్లాక్ కోసం 12 సంస్థలతో సింగరేణి హోరాహోరీ

- వేలం నుంచి మినహాయించి సింగరేణికి కేటాయించాలని ప్రధానికి సీఎం రేవంత్, భట్టి లేఖలు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 28 విజన్ ఆంధ్ర (ప్రత్యేక కథనం) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్తు మనుగడ ఇప్పుడు రెండు బొగ్గు బ్లాకుల కేటాయింపుపైనే ఆధారపడి ఉంది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాల్లోని 25 బొగ్గు బ్లాకులకు నిర్వహిస్తున్న 16వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలంలో, తెలంగాణకు చెందిన రెండు అత్యంత కీలకమైన బ్లాకులు ఉండటం సింగరేణి వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని శ్రావణపల్లి ఓపెన్ కాస్ట్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి సమీపంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్-3 బ్లాకులను దక్కించుకుంటేనే సింగరేణి మనుగడ ముందుకు సాగుతుందని కార్మిక సంఘాలు, నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థల మధ్యే పోటీ..

సింగరేణికి కలిసొచ్చే అంశం:

తెలంగాణలోని ఈ రెండు బొగ్గు బ్లాకుల కోసం కేవలం సింగరేణి సంస్థ, తెలంగాణ జెన్కో మాత్రమే బిడ్లు దాఖలు చేశాయి. ఏ ఒక్క ప్రైవేట్ కంపెనీ కూడా ముందుకు రాకపోవడంతో పోటీ కేవలం రెండు ప్రభుత్వ రంగ సంస్థల మధ్యే నెలకొంది. సింగరేణి సంస్థ తన మనుగడ కోసం, బొగ్గును తవ్వి విక్రయించేందుకు ఈ గనులు కావాలని పట్టుబడుతుండగా; తెలంగాణ జెన్కో మాత్రం తన థర్మల్ విద్యుత్ కేంద్రాల అవసరాల కోసం బ్లాకులను దక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది. అయితే, గతంలో మణుగూరు పీకే ఓపెన్ కాస్ట్ డీప్-సైడ్ ఎక్స్‌టెన్షన్ బ్లాక్ విషయంలోనూ ఇరు సంస్థల మధ్య ఇలాగే పోటీ నెలకొనగా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జోక్యంతో అది సింగరేణికి దక్కింది. ఇటీవలే ఆ బ్లాక్‌కు సంబంధించిన ఒప్పందాలు కూడా పూర్తయ్యాయి. ఇప్పుడు శ్రావణపల్లి, కోయగూడెం బ్లాకుల విషయంలోనూ అదే తరహా సానుకూల నిర్ణయం వెలువడుతుందని సింగరేణి ఆశిస్తోంది. మరోవైపు, ఒడిశాలోని నైనీ బ్లాక్ కార్యకలాపాలకు అనుసంధానంగా ఉండేలా అక్కడి ‘మీనాక్షి సెంట్రల్’ బ్లాక్ కోసం కూడా సింగరేణి మరో 12 సంస్థలతో హోరాహోరీగా పోటీ పడుతోంది.

నీళ్లలు కరుగుతున్నాయి.. 67 వేల మంది కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకం:

సింగరేణిలో ప్రస్తుతం ఉన్న బొగ్గు నిల్వలు మరో 20 ఏళ్లలో నిండుకునే ప్రమాదం ఉంది. సంస్థ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు 1,600 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీయగా, ఇంకా కేవలం 1,400 మిలియన్ టన్నుల నిల్వలు మాత్రమే మిగిలి ఉన్నాయి. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఏరియాలో కేవలం 2 గనులు మాత్రమే ఉండగా, మందమర్రి ఏరియాలో 6, శ్రీరాంపూర్ ఏరియాలో 10 గనులు నడుస్తున్నాయి.వచ్చే ఐదేళ్లలో వీటిలో చాలా గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గిపోయి మూతపడే పరిస్థితి నెలకొంది.కొత్త గనులు అందుబాటులోకి రాకపోతే సింగరేణిలో పనిచేస్తున్న 42,000 మంది పర్మినెంట్ కార్మికులు, 25,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి ప్రశ్నార్థకంగా మారనుంది.శ్రావణపల్లి ఓసీపీలో 119.9 మిలియన్ టన్నులు, కోయగూడెం ఓసీపీ-3లో 120 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఈ రెండు బ్లాకులు దక్కితే దాదాపు 40 ఏళ్ల పాటు సింగరేణికి తిరుగుండదు.

2022లో చేజారిన అవకాశం.. రూ. 60 కోట్లు వృథా:

వాస్తవానికి ఈ రెండు బ్లాకులను కేంద్రం 2022లోనే వేలానికి పెట్టింది. నాడు కోయగూడెం ఓసీపీ-3ని ‘ఆరో కోల్ ప్రైవేట్ లిమిటెడ్’ దక్కించుకున్నప్పటికీ, సకాలంలో తవ్వకాలు ప్రారంభించకపోవడంతో కేంద్రం ఆ టెండర్‌ను రద్దు చేసింది. అయితే, 2022 వేలంలో సింగరేణి పాల్గొనలేదు. వేలం కాకుండా నామినేషన్ పద్ధతిలోనే గనులు కేటాయించాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టుబట్టడంతో, సింగరేణి యాజమాన్యం రూ. 25 లక్షలు వెచ్చించి టెండర్ ఫారాలు కొనుగోలు చేసినా బిడ్ వేయలేకపోయింది. అంతకుముందే ఈ బ్లాకుల సర్వే కోసం సింగరేణి రూ. 60 కోట్లు ఖర్చు చేసినా ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం మళ్లీ కేంద్రం వేలం నిర్వహించడంతో ఈసారి అవకాశాన్ని జారవిడుచుకోకూడదని సింగరేణి బరిలోకి దిగింది.

సీఎం లేఖలు.. కార్మిక సంఘాల హెచ్చరికలు:

సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటా ఉన్నందున, రాష్ట్ర విద్యుత్ అవసరాల దృష్ట్యా ఈ రెండు బ్లాకులను వేలం జాబితా నుంచి తొలగించి నేరుగా సింగరేణికి కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖలు రాశారు. మరోవైపు, ఏఐటీయూసీ ,బీఎంఎస్ తదితర కార్మిక సంఘాలు మందమర్రిలో రాస్తారోకో నిర్వహించి తమ నిరసన తెలిపాయి. ఈ గనులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే తవ్వకాలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని కార్మిక నాయకులు హెచ్చరిస్తున్నారు.



బినామీ పేర్లతో బ్యాంకు ఖాతాలు తెరిచి, ఫోర్జరీ, చీటింగ్‌కు పాల్పడిన ప్రముఖ వ్యాపారవేత్త అరెస్ట్, రిమాండ్.

- కర్మాగారంలో పనిచేసే కార్మికుల ఆధార్, పాన్ కార్డులు తీసుకుని వారి పేర్లపై బ్యాంకు ఖాతాలు తెరిచి కోట్లాది రూపాయల లావాదేవీలు.

- ఆదాయపు పన్ను ఎగవేతకు బినామీ ఖాతాలను వినియోగించి ప్రభుత్వాన్ని, కార్మికులను మోసం చేసిన నిందితులు.

- ఒక నిందితుడు రిమాండ్.. పరారీలో మరో నిందితుడు.

- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 28 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాజ్ కుమార్ మిట్టల్ తన సోదరుడు సంజీవ్ కుమార్ మిట్టల్‌తో కలిసి బినామీ పేర్లతో బ్యాంకు ఖాతాలు తెరిచి, ఫోర్జరీ, చీటింగ్‌కు పాల్పడిన కేసులో రాజ్ కుమార్ మిట్టల్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. నిందితులు తమ వ్యాపార సంస్థల ఆర్థిక లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు తెలియకుండా ఉంచి పన్ను ఎగవేయాలనే ఉద్దేశంతో తమ వద్ద పనిచేసే కార్మికులైన పెర్క భూమన్న, అలువాల అనిల్ కుమార్ సుధాకర్, మాదస్తువార్ సంతోష్, రమాకాంత్ కేంద్రే, గోదం గజానన్ తదితరులను నమ్మించి వారి ఆధార్, పాన్ కార్డులు సేకరించారు. వారి సంతకాలను ఖాళీ కాగితాలపై తీసుకుని శ్రీ రేణుకా మాత మల్టీ స్టేట్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, ఆదిలాబాద్‌లో వారి పేర్లపై బ్యాంకు ఖాతాలు తెరిచారు. అనంతరం ఖాతాదారుల చెక్‌బుక్‌లను తీసుకుని ఖాళీ చెక్కులపై వారి సంతకాలు సేకరించి తమ ఆధీనంలో ఉంచుకున్నారు. సదరు బినామీ ఖాతాల ద్వారా తమ వ్యాపార సంస్థలకు సంబంధించిన కోట్లాది రూపాయల లావాదేవీలు నిర్వహిస్తూ ఆదాయపు పన్ను శాఖకు ఆర్థిక లావాదేవీల వివరాలు తెలియకుండా జాగ్రత్తపడ్డారు. ఈ క్రమంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సుమారు నాలుగు సంవత్సరాల క్రితం వ్యాపార సంస్థలపై తనిఖీలు నిర్వహించగా, పన్ను బకాయిలను చెల్లిస్తామని నిందితులు హామీ ఇచ్చారు. అయినప్పటికీ చెల్లింపులు చేయకుండా కాలయాపన చేశారు. 2022 జూలై 29న ఆదాయపు పన్ను శాఖ నుంచి సంబంధిత కార్మికులకు నోటీసులు అందడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పెర్క భూమన్న పేరుతో నిర్వహించిన బ్యాంకు ఖాతాలో 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ.5,16,41,322, 2014-15లో రూ.1,94,27,504 లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. అదేవిధంగా పలువురు కార్మికుల ఖాతాల ద్వారా 2012-13 నుంచి 2015-16 వరకు మొత్తం సుమారు రూ.8.55 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు వెల్లడైంది. తన సొంత బ్యాంకు ఖాతా కూడా ఫ్రీజ్ కావడంతో, తన అకౌంట్లో ఉన్న రెండు కోట్ల నగదును వాడుకోకుండా పోవడంతో బాధితుడు పెర్క భూమన్న నిందితులను నిలదీయగా, సమస్యను పరిష్కరిస్తానని నమ్మిస్తూ మోసం చేసినట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు రాజ్ కుమార్ మిట్టల్‌ను అదుపులోకి తీసుకొని, ఈరోజు నిందితుని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు . విచారణలో నేరానికి సంబంధించిన ఆదాయపు పన్ను శాఖ పత్రాలు, ఒక ఆపిల్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులపై భ్రూజ సెక్షన్లు 409, 420, 464, 465, 467, 468, బినామీ లావాదేవీల నిషేధ చట్టం-1988 సెక్షన్ 53, ఆదాయపు పన్ను చట్టం-1961 సెక్షన్ 276(జ) కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ బి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

పరేడ్ మానసిక, శారీరక ప్రశాంతతను అందిస్తుంది.

- సిబ్బంది పరేడ్, ఆమ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ పరిశీలన.

- ఎస్పై ప్రాథమిక పరీక్ష రాస్తున్న సిబ్బందికి అభినందనలు.

- విధులలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని, అలసత్వం వహించకుండా ఉండాలి

- విధులలో నిజాయితీగా వ్యవహరించాలని సూచన.

- శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో పరేడ్ నిర్వహణ.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 28 (విజన్ ఆంధ్ర)సిబ్బంది ప్రతి ఒక్కరూ యూనిఫామ్ కు ఉన్న గౌరవాన్ని పెంచే విధంగా విధులను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. శనివారం స్థానిక ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగిన పరేడ్ నందు జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది పరేడ్ ను మరియు యూనిఫామ్ యొక్క ప్రాముఖ్యతపై వివరించి సిబ్బంది ధరించిన యూనిఫామ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొదటగా పోలీసు కానిస్టేబుల్ గా ఉంటూ ఎస్పై ప్రాథమిక పరీక్షకు హాజరవుతున్న సిబ్బంది ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతి శనివారం పరేడ్ లేదా యోగా నిర్వహిస్తూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా సిబ్బంది ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని విధుల నందు ఎలాంటి నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని వహించవద్దని, ముఖ్యంగా నిజాయితీతో వ్యవహరించాలని సూచించారు. విధులను నిర్వర్తిస్తున్న క్రమంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. శనివారం పరేడ్ నందు జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలలో మరియు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. 50 సంవత్సరముల పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగ నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఇన్సూరెన్సును తీసుకొని అత్యవసర ఆరోగ్య సమయాలలో వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కె నాగరాజు, బి సునీల్ కుమార్, బి డి ప్రేమ్ కుమార్, ప్రణయ్ కుమార్, వెంకటేశ్వర్లు, రహీం పాషా,ఎస్సైలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు

- నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ల ఆవిష్కరణ



వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ‘నషా ముక్త్ భారత్ అభియాన్’ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా జిల్లా మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ హోదాలో కలెక్టర్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబానికి, సమాజానికి కూడా తీవ్ర హానికరమని ఆందోళన వ్యక్తం చేశారు. యువత తమ అమూల్యమైన భవిష్యత్తును మత్తుకు బానిస చేయకుండా విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. “మత్తు రహిత సమాజమే మన లక్ష్యం.. నషా ముక్త్ భారత్ మనందరి బాధ్యత” అని ఆయన స్పష్టం చేశారు. జూనియర్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ల నమోదు కార్యక్రమంతో పాటు యువతలో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.?అనంతరం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పోతుల అమరేందర్ మాట్లాడుతూ.. యువత మత్తు ఊబిలో చిక్కుకోకుండా ఉండేందుకు అవగాహన సదస్సులు, కార్నర్ మీటింగ్‌ల ద్వారా పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అభియాన్ లక్ష్య సాధనలో రెడ్ క్రాస్ వాలంటీర్లు క్రియాశీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ యాదయ్య, డీవైఎస్ఓ సుధీర్ రెడ్డి, రెడ్ క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎల్లా భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు బాల లింగయ్య, మీషేక్, మధు తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో రక్తదాన శిబిరం మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా నిర్వహణ



కన్నెపల్లి. నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకుని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కన్నెపల్లిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవంధార వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొని రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి రక్తదాతలు అందించే రక్తం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని, ఆరోగ్యంగా ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల సమాజానికి ఎంతో మేలు కలుగుతుందని, ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానంగా మారుతుందని అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే సమాజంలో సమానత్వం, మానవతా విలువలు, సేవాభావం పెంపొందించేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పూలే వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించడం ద్వారా రక్తదానంపై ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు.

యూపీఎస్సీ మెయిన్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత ఇంటర్వ్యూ మార్గదర్శక కార్యక్రమం

- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా

గద్వాల నవంబర్ 28 (విజన్ ఆంధ్ర బ్యూరో) : యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్-2026 మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూలో మెరుగైన ప్రతిభ కనబరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత ఇంటర్వ్యూ మార్గదర్శక కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలోని హైదరాబాద్ తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ (టీజీఎంఎస్సీ &సీసీసీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్-2026 పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ ఉచిత మార్గదర్శక కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదవీ విరమణ పొందిన, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఐఏఎస్ , ఐపీఎస్ , ఐఎఫ్ఎస్ ,ఐర్.ఎస్ అధికారులు,ప్రముఖ విద్యావేత్తల ఆధ్వర్యంలో ఉచిత మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించడంతో పాటు సీనియర్ అధికారులతో ముఖాముఖి సంభాషణలు, వ్యక్తిగత మార్గదర్శకత్వం అందించనున్నట్లు వివరించారు. అభ్యర్థుల వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, ఇంటర్వ్యూలో ప్రశ్నలకు సమర్థవంతంగా సమాధానాలు ఇచ్చే నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం ఆన్‌లైన్, ప్రత్యక్ష విధానాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ 25.11.2026 నుంచి ప్రారంభమై, 01.02.2027 వరకు కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్ష హాల్ టికెట్ లేదా రోల్ నంబర్, ణూఖీ-×, ణూఖీ-×× ప్రతులు, డిజిటల్ స్కానింగ్ కోసం అసలు ఆధార్ కార్డు, ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజు ఫొటోను సమర్పించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు స్త్రఎఱఅశీతీఱఅవర్‌బఎఎ-ఎఱతీఎశ్రీచ్.వశ్రీఱఅస్త్రుఱఖు.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, మామ్ క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎనక్లేవ్, గోషామహల్, నాంపల్లి, హైదరాబాద్-500001 చిరునామాలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం పని దినాల్లో 040-23236112 లేదా 9059050062 నంబర్లను సంప్రదించవచ్చని, ఎఱతీవఱశీతీఎంఎ-ఎఱషవశ్రీఱఅస్త్రుఱఖుఏస్త్రఖుఱఅశ్రీ.ఎశీఎ ఈ-మెయిల్ ద్వారా వివరాలు పొందవచ్చని తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూకు సిద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులు ఈ ఉచిత మార్గదర్శక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సివిల్ సర్వీసెస్ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా కోరారు.

21 ఏళ్ల తర్వాత జగ్గారెడ్డి, హరీష్ రావు ఆత్మీయ కలయిక

-వధూవరులను ఆశీర్వదించిన మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు 21 ఏళ్ల తర్వాత ఆత్మీయంగా కలుసుకున్నారు. సంగారెడ్డి రాంనగర్‌లోని జగ్గారెడ్డి స్వగృహంలో శనివారం నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్‌లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ తమ కలయిక పూర్తిగా వ్యక్తిగతమైనదని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదని స్పష్టం చేశారు. రాజకీయాలు వేరని, వ్యక్తిగత సంబంధాలు వేరని పేర్కొన్నారు. అదేవిధంగా మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం జగ్గారెడ్డి నివాసానికి చేరుకుని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు.

పోలీసులపై దాడులు చేస్తే సహించేది లేదు!

- డ్రగ్స్, గంజాయి ముఠాలు, రౌడీ గ్యాంగ్‌లపై ఉక్కుపాదం
- విసబుల్, ఎఫెక్టివ్ పోలీసింగ్ అమలు చేస్తాం
- నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- మతసామరస్యం పాటించాలి
- నాడు తుపాకి గుల్ల చప్పుడు నుంచి నేడు అభివృద్ధి వైపు అడుగులు
- విలేజ్ కమిటీలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు
- నిజామాబాద్‌తో 27 ఏళ్ల అనుబంధం
- శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ భేష్
- నిజామాబాద్ రూరల్ డీఎస్పీ, ముగ్పాల్ నూతన పోలీస్ భవనం ప్రారంభం
- డ్రగ్స్ బారి నుండి విముక్తి పొందిన వారితో మాట్లాడిన డిజిపి
- నిజామాబాద్ సమీక్ష సమావేశంలో డీజీపీ సి.వి.ఆనంద్



నిజామాబాద్ నవంబర్ 28:(విజన్ ఆంధ్ర) : యూనిఫాంలో ఉన్న పోలీసులను విధి నిర్వహణలో అడ్డుకున్నా, వారిపై దాడులకు పాల్పడినా సహించేది లేదని రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ స్పష్టం చేశారు. అదే సమయంలో పోలీసులు ఎవరైనా తప్పు చేసినట్లయితే ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి ముఠాలు, రౌడీ గ్యాంగ్‌లను అణచివేసేందుకు సమర్థవంతమైన పోలీసింగ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ డిఎస్పి కార్యాలయం, ముగ్పాల్ నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. జిల్లా పోలీసులు చేపట్టిన డి అడిక్షన్ సెంటర్ల ద్వారా డ్రగ్స్ నుంచి విముక్తి పొందిన డ్రగ్స్ బాధితుల కు డ్రగ్స్ జోలికి భవిష్యత్తులో వెళ్ళవద్దు, డ్రగ్స్ తీసుకోవద్దు అంటూ వారికి సూచించారు. శనివారం నిజామాబాద్‌లో నిర్వహించిన పోలీసు అధికారుల సమీక్ష సమావేశం, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరాలు నియంత్రణ చేస్తున్నట్టుగా వివరిస్తూ, కొన్ని లోపాలను సరి చేసుకోవాలని సూచిస్తూ జిల్లా పోలీసుల పనితీరును అభినందించారు. నిజామాబాద్ రూరల్ లోని డిఎస్పీ కార్యాలయం మోగ్పాల్ లోని నూతన పోలీస్ స్టేషన్ కార్యాలయాల ప్రారంభోత్సవంలో స్థానిక నాయకులు షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భేష్

నిజామాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని డీజీపీ అభినందించారు. మతసామరస్యం, శాంతిభద్రతల పరిస్థితి అదుపులో ఉండటం సంతృప్తికరమన్నారు. తెల్లంపూర్ విలేజ్ ఘటన నేపథ్యంలో విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని, చట్టాన్ని చేతిలోకి తీసుకున్న వారి పై ఈ సంవత్సరం 69 ఈ కేసులు వీరి మీద నమోదైనట్టుగా వివరించారు. ఒకప్పుడు నక్సల్స్ తూటాల శబ్దాలతో మారుమోగిన ప్రాంతాలు నేడు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోయి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అయితే, వారి కదలికలపై పోలీసుల నిఘా కొనసాగుతుందని విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

మా ఊరు.. మా భద్రతతో ప్రజలకు చేరువ

నిజామాబాద్ పోలీసులు 'సంకల్పం', 'మా ఊరు.. మా భద్రత' వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతూ నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నారని డీజీపీ పేర్కొన్నారు. పెట్రోలింగ్‌ను మరింత సమర్థంగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణలో మంచి ఫలితాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. కొన్ని అంశాల్లో ఉన్న లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దుకోవాలని సిబ్బందికి సూచించారు.

నిజామాబాద్‌తో 27 ఏళ్ల అనుబంధం

నిజామాబాద్‌తో తనకున్న అనుబంధాన్ని డీజీపీ సి.వి.ఆనంద్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సుమారు 27 ఏళ్ల క్రితం ఇక్కడ పనిచేసిన రోజులను నెమరువేసుకున్నారు. అప్పట్లో చేపట్టిన భవన నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలను పరిశీలించారు. తనతో కలిసి పనిచేసిన పాత సిబ్బందిని పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సలీం అనే అనే ఉద్యోగి కనిపించక గా.... మసూద్ గురించి ఆరా తీశారు. చంద్రకళ అనే మహిళా ఉద్యోగిని పలకరించి, ఆమె కుటుంబ వివరాలను కూడా గుర్తుచేసుకున్నారు. నిజామాబాద్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తన కుమారుల పేర్లలోనూ ఆ ప్రాంతంతో ఉన్న అనుబంధం ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

గోదావరి పుష్కరాలకు పటిష్ఠ భద్రత

రానున్న గోదావరి పుష్కరాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. పుష్కరాల సమయంలో రోజుకు సుమారు 2.5 లక్షల మంది, మొత్తం 1.3 కోట్ల మంది భక్తులు వచ్చే అంచనాతో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ఇతర భద్రతా చర్యలపై ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.

ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సామాన్య ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని డీజీపీ సూచించారు.

తగ్గిన తీవ్రమైన నేరాలు.... పెరిగిన చిన్న తరహా మోసాలు!

నిజామాబాద్ సి.పి. ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ లో.... తీవ్రమైన నేరాలు తగ్గుముఖం పడుతున్నా.. ఆర్థిక మోసాలు, మాదకద్రవ్యాల కేసులు, రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నట్లుగా వివరించారు. హత్యలు, తీవ్రమైన అత్యాచారాలు, రాత్రి వేళల్లో ఇళ్లలో చోరీలు తగ్గగా.. చీటింగ్, నమ్మకద్రోహం కేసులు 34 నుంచి 35 శాతం, సాధారణ గాయాల కేసులు 18 శాతం, డ్రగ్స్ కేసులు 47 శాతం, రోడ్డు ప్రమాదాలు 10 శాతం పెరిగాయి.

దర్యాప్తులో 54 శాతం కేసులు

2026లో నమోదైన కేసుల్లో 54 శాతం ఇంకా దర్యాప్తు దశలోనే ఉన్నాయి. కేవలం 34 శాతం కేసుల్లో మాత్రమే 60 రోజుల గడువులో ఛార్జిషీట్లు దాఖలవుతున్నాయి. న్యాయస్థానాల్లో విచారణ కోసం 15,092 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. నేరాల నియంత్రణతోపాటు నమోదైన కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి, నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

ఆ ఐదు స్టేషన్ల పరిధిలోనే 30% నేరాలు

2026లో నమోదైన నేరాల పరంగా ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ 607 కేసులతో మొదటి స్థానంలో ఉంది. నిజామాబాద్ రూరల్ 460, టౌన్-× 449, బోధన్ 443, టౌన్-×ఎ 410 కేసులతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ ఐదు పోలీస్‌స్టేషన్ల పరిధిలోనే కమిషనరేట్ మొత్తం నేరాల్లో 30 శాతం నమోదయ్యాయి. ఆయా స్టేషన్ల పరిధిలో 1,393 కేసులు ఇంకా దర్యాప్తులో ఉన్నాయి. నిజామాబాద్ రూరల్‌లో నేరాలు గత ఏడాదితో పోలిస్తే 24 శాతం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

తీవ్రమైన నేరాల్లో ఊరట

2025లో 294 తీవ్రమైన నేరాలు నమోదుకాగా, 2026 నవంబరు 15 నాటికి 222 నమోదయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే 14 శాతం తగ్గాయి. హత్యలు, తీవ్రమైన అత్యాచారాలు, రాత్రి వేళల్లో జరిగే చోరీలు తగ్గడం పోలీసులకు ఊరటనిస్తోంది.

19% తగ్గిన హత్యలు, అత్యాచారాల కేసులు !

కమిషనరేట్ పరిధిలో హత్యలు, మహిళలపై అత్యాచారాలు, కిడ్నాప్ తదితర కేసుల నమోదులో తగ్గుదల కనిపిస్తోంది. 2024లో 36 హత్య కేసులు నమోదుకాగా, 2025లో 53, 2026 నవంబరు 15 నాటికి 37 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుత గణాంకాల ప్రకారం 31% తగ్గాయి. మహిళలపై అత్యాచారాల కేసులు 2024లో 55, 2025లో 71 నమోదయ్యాయి. 2026 నవంబరు 15 నాటికి 41 కేసులు నమోదయ్యాయి. ప్రస్తుత నమోదు ధోరణిని పరిగణనలోకి తీసుకుంటే గత ఏడాదితో పోలిస్తే ఈ కేసులు సుమారు 34 శాతం తగ్గే అవకాశం ఉంది.

అన్ని నేరాల విభాగంలో గత ఏడాదితో పోలిస్తే 19 శాతం తగ్గుదల కనిపిస్తోంది. ఐదు పోలీస్‌స్టేషన్ల పరిధిలోనే 30 శాతం నేరాలు! కమిషనరేట్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్ల పరిధిలోనే మొత్తం నేరాల్లో 30 శాతం నమోదవుతున్నాయి. ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ టౌన్-I, బోధన్, నిజామాబాద్ టౌన్-IV పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసుల సంఖ్య అధికంగా ఉన్నట్లు నేర సమీక్షలో వెల్లడైంది.

పనితీరులో వెనుకబడిన స్టేషన్లు

నూతన క్రిమినల్ చట్టాల అమలు, కేసుల పరిష్కారం, 60, 90 రోజుల గడువులో దర్యాప్తు పూర్తి చేయడం, సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు, ఈ-పెట్టీ కేసుల పరిష్కారం తదితర అంశాల ఆధారంగా పోలీస్‌స్టేషన్ల పనితీరును సమీక్షించారు. ఈ ప్రమాణాల్లో నిజామాబాద్ టౌన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, నిజామాబాద్ టౌన్-III, బిక్కనూరు, బోధన్, నవీపేట్, ముప్కాల్ పోలీస్‌స్టేషన్ల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించారు.

విజిబుల్ పోలీసింగ్‌తో చోరీలకు కళ్లెం

గృహ చోరీలు, హౌస్ బ్రేకింగ్ కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. పోలీసులు చేపడుతున్న నిరంతర పెట్రోలింగ్, వాహన తనిఖీలు, ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తున్న విజిబుల్ పోలీసింగ్ ఇందుకు దోహదపడుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇదే విధానాన్ని మరింత సమర్థంగా కొనసాగించాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సి.వి.ఆనంద్‌తో పాటు, నిజామాబాద్ సిపి సాయి చైతన్య, ఐజీ కార్తికేయ (మల్టీజోన్-1), సీఐడీ డీఐజీ నారాయణ నాయక్, సైబర్ సెక్యూరిటీ ఎస్పీ హర్షవర్ధన్, ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్‌తో, నిజామాబాద్ అడిషనల్ డీసీపీ శుభం ప్రకాష్, డీసీపీ లు, ఏసిపి లు, ఎస్హెచ్ఓలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్నహస్తం..!!

- ప్రాణరక్షణకు 'సీఐఎస్ఎఫ్' కవచం
- సైరన్ మోగింది.. రెస్క్యూ దళం కదిలింది
- ధన్వంతరి ఆసుపత్రిలో భద్రతా విన్యాసాల సందడి
- ఆకట్టుకున్న ఉత్కంఠభరిత మాక్ డ్రిల్



పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): ఆసుపత్రి అంటేనే ప్రాణాలకు భరోసా ఇచ్చే దేవాలయం. అక్కడ చికిత్స పొందుతున్న ప్రతి రోగి గుండె చప్పుడు వెనుక ఎన్నో కుటుంబాల ఆశలు ఉంటాయి. అలాంటి చోట అనుకోని అగ్నిప్రమాదమో, విపత్తో సంభవిస్తే పరిస్థితి ఏంటి?క్షణక్షణం ఉత్కంఠ.. ప్రతి అడుగులోనూ ప్రాణభయం! ఆ క్లిష్ట సమయంలో భయాన్ని జయించి, ప్రతి ప్రాణాన్ని సురక్షితంగా ఒడ్డుకు చేర్చడమే లక్ష్యంగా సీఐఎస్ఎఫ్ ఫైర్ వింగ్ అద్భుతమైన రెస్క్యూ ఆపరేషన్ విన్యాసాలను ప్రదర్శించింది.

సమయస్ఫూర్తితో సాగిన ఆపరేషన్!

శనివారం ధన్వంతరి ఆసుపత్రి ప్రాంగణంలో సైరన్ మోగింది. ఊహించని ఆపద ఎదురైనప్పుడు ఎలా స్పందించాలో కళ్లకు కట్టినట్లు చూపిస్తూ అత్యవసర సహాయక, తరలింపు విన్యాసాలు ప్రారంభమయ్యాయి. డిప్యూటీ కమాండెంట్ ఓ.వి.కె. శాస్త్రి పర్యవేక్షణలో, సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది ఒకే తాటిపైకి వచ్చి అత్యంత చాకచక్యంగా ఈ డ్రిల్‌ను నిర్వహించారు.

కళ్లకు కట్టిన ప్రాణరక్షణ దృశ్యాలు! రోగుల సురక్షిత తరలింపు:

పొగ, మంటల మధ్య చిక్కుకున్న రోగులను, నడవలేని స్థితిలో ఉన్న బాధితులను ఆసుపత్రి సిబ్బంది, రెస్క్యూ బృందాలు ఎంతో సున్నితంగా, సురక్షితంగా స్ట్రెచర్లపై బయటకు తీసుకువచ్చిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

అత్యవసర మార్గాల వినియోగం:

ప్రమాద సమయంలో కంగారు పడకుండా అత్యవసర ద్వారాలను ఎలా ఉపయోగించుకోవాలి, గదుల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలి అనే అంశాలను ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.

అగ్నిమాపక మెళకువలు:

మంటలు చెలరేగిన మొదటి క్షణాల్లోనే వాటిని అదుపు చేసే ప్రాథమిక అగ్నిమాపక పద్ధతులపై సిబ్బందికి అవగాహన కల్పించారు.





విపత్తును జయించే ఆయుధం.. మన అప్రమత్తత: సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఓ.వి.కె. శాస్త్రి

ఆసుపత్రి వంటి సున్నితమైన ప్రదేశంలో అగ్నిప్రమాదం సంభవిస్తే, ఆందోళన చెందడం కంటే సమయస్ఫూర్తితో వ్యవహరించడం ఎంతో ముఖ్యం. ఈ మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశం కేవలం విన్యాసాలు ప్రదర్శించడం కాదు, ఆపద వేళ ప్రతి సిబ్బందిలోనూ ఆత్మవిశ్వాసాన్ని నింపడం. సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక దళం, ఆసుపత్రి వైద్య సిబ్బంది మధ్య ఉండే సమన్వయమే క్లిష్ట పరిస్థితుల్లో ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడుతుంది. నిత్యం అప్రమత్తంగా ఉంటూ, ప్రాథమిక అగ్నిమాపక మెళకువలపై అవగాహన పెంచుకోవడం మనందరి బాధ్యత. మనం సిద్ధంగా ఉంటే, ఎలాంటి విపత్తునైనా ధైర్యంగా ఎదుర్కొని ప్రతి ప్రాణాన్ని సురక్షితంగా కాపాడగలం అని తెలిపారు.

భయం వద్దు.. సమన్వయమే అసలైన ఆయుధం!

"విపత్తు ఎప్పుడు, ఎలా వస్తుందో చెప్పలేం.. కానీ దాన్ని ఎదుర్కొనే సిద్ధత మన చేతుల్లోనే ఉంది" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం బలంగా చాటిచెప్పింది. ఆపద వేళ ఆందోళన కు గురికాకుండా ప్రశాంతంగా ఉండటం, రెస్క్యూ బృందాల మధ్య సమన్వయం, రోగులను జాగ్రత్తగా హ్యాండిల్ చేయడం ఎంత ముఖ్యమో శాస్త్రి బృందం సిబ్బందికి విడమరిచి చెప్పింది. కేవలం ఒక కవాతులా కాకుండా, ఆపదలో ఉన్న తోటి మనిషిని కాపాడుకునే బాధ్యతను గుర్తుచేస్తూ సాగిన ఈ మాక్ డ్రిల్ విజయవంతంగా ముగిసింది. అత్యవసర పరిస్థితుల్లో తాము ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉన్నామని, ప్రజల ప్రాణరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ఆసుపత్రి సిబ్బంది, సీఐఎస్ఎఫ్ బలగాలు ఈ విన్యాసాల ద్వారా భరోసా కల్పించాయి.

డిసెంబర్ 15న మోకిలలో 61 ఓపెన్ ప్లాట్ల ఈ-వేలం.. నిబంధనలు వివరించిన అధికారులు

- మోకిలలో 61 నివాస ప్లాట్ల ఈ-వేలానికి ప్రీ-బిడ్ సమావేశం
- డిసెంబర్ 15న రెండు విడతల్లో ఆన్‌లైన్ వేలం నిర్వహణ
- ఈఎండీ, రిజిస్ట్రేషన్లకు డిసెంబర్ 14 ఆఖరు తేదీ
- మౌలిక వసతులు, నిబంధనలపై బిడ్డర్లకు స్పష్టత
- సందేహాల నివృత్తికి హెల్ప్‌లైన్ నంబర్ కేటాయింపు

హైదరాబాద్ నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో మోకిల లేఅవుట్‌లోని ఫేజ్-5 ఓపెన్ ప్లాట్ల ఈ-వేలానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. శంకరపల్లి సమీపంలోని మోకిల లేఅవుట్ సర్వే నంబర్ 96/ా పరిధిలోని 61 నివాస స్థలాల (ఓపెన్ రెసిడెన్షియల్ ప్లాట్లు) ఈ-వేలానికి సంబంధించి హెచ్ఎండీఏ శనివారం (నవంబర్ 28న) ప్రీ-బిడ్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే ఆసక్తిదారుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ అధికారులు, ట్రాన్సాక్షన్ అడ్వైజర్లు పాల్గొని బిడ్డర్లకు లేఅవుట్ ప్రణాళికపై సమగ్ర అవగాహన కల్పించారు. లేఅవుట్ మాస్టర్ ప్లాన్, అంతర్గత రోడ్ల కనెక్టివిటీ, సమీప ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, ఆన్‌లైన్ బిడ్డింగ్ ప్రక్రియను వారు వివరించారు.

అలాగే తాగునీరు, విద్యుత్ వంటి పౌర వసతులు, ఈఎండీ (ఙుఖతీఅవర్ వీశీఅవఎ ణవఙూశీంష్) నిబంధనలు, ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ విధానం, వర్తించే భవన నిర్మాణ మరియు అభివృద్ధి నిబంధనలపై బిడ్డర్లు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. షెడ్యూల్ ప్రకారం, మోకిలలోని 61 ప్లాట్ల ఈ-వేలం డిసెంబర్ 15న ఆన్‌లైన్ పద్ధతిలో జరగనుంది. ఆ రోజున రెండు సెషన్లలో వేలం ప్రక్రియ నిర్వహిస్తారు. మొదటి సెషన్ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఈ వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు డిసెంబర్ 14వ తేదీలోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుని, సంబంధిత ఈఎండీ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ప్లాట్ల విస్తీర్ణం, లేఅవుట్ బ్రోచర్లు, నిబంధనలు, ఇతర మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి వివరాలను హెచ్ఎండీఏ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. వేలానికి సంబంధించి కొనుగోలుదారులకు ఎలాంటి సాంకేతిక లేదా ఇతర సందేహాలు ఉన్నా పరిష్కరించేందుకు 7416835522 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. మోకిల ప్రాంతంలో మౌలిక వసతులు వేగంగా విస్తరిస్తుండటంతో ఈ ప్లాట్లకు బిడ్డర్ల నుంచి గట్టి పోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది.

గెలుపు కోసం ఆడండి.. నాయకత్వ లక్షణాలతో ఎదగండి!

- క్రీడలతో క్రమ-శిక్షణ, సమయపాలన, జట్టు స్ఫూర్తి అలవడుతాయి

- వాలీబాల్ పోటీల ముగింపు సభలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : క్రీడలు అంటే కేవలం గెలుపు కోసం ఆడే ఆటలు మాత్రమే కాదని, జీవితంలో ఎలా గెలవాలో నేర్పించే గొప్ప పాఠశాల అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి జి. మధు గౌడ్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సెయింట్ థామస్ హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'క్యాంపస్ ఛాంపియన్షిప్' వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమం శనివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు గౌడ్ మాట్లాడుతూ.. చదువు విద్యార్థులకు జ్ఞానాన్ని అందిస్తే, క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలతో పాటు సమయపాలనను నేర్పిస్తాయన్నారు. ముఖ్యంగా వాలీబాల్ వంటి జట్టు క్రీడల్లో ఒకరు ఎంత గొప్పగా ఆడినా మిగతా వారి సహకారం లేకపోతే విజయం సాధించలేరని, అందరూ కలిసికట్టుగా ఆడినప్పుడే గెలుపు సాధ్యమవుతుందని తెలిపారు. ఇదే సూత్రం నిజ జీవితానికి కూడా వర్తిస్తుందన్నారు. ఆటలో ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా, దాన్ని విజయానికి దారి చూపే అనుభవంగా స్వీకరించాలని సూచించారు. విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం నిస్వార్థంగా ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్‌ను ఆయన అభినందించారు. ఏ రంగాన్ని ఎంచుకున్నా క్రమశిక్షణతో రాణించి దేశానికి, సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.?అనంతరం సీఐ ఓడి రమేష్ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో ఆటల్లో ప్రతిభ కనబరచాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు నాగేంద్రమాచారి మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న వాలీబాల్ క్రీడను ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమన్నారు.?కార్యక్రమం చివర్లో పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడా జట్లకు అతిథుల చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రవీణ్ కుమార్, పీడీలు శ్రీనివాసులు, కమలాకర్, లక్ష్మణ్, పీఈటీ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు. పీడీ శ్రీనివాసులు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

‘ఖేలో ఇండియా’ క్రీడలను గొప్పగా నిర్వహించాలి

- రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకటి శ్రీహరి

- టార్చ్ ర్యాలీని విజయవంతం చేయాలి



నిజామాబాద్, నవంబర్ 28 :(విజన్ ఆంధ్ర) దేశమంతటా తెలంగాణ పేరు మారుమ్రోగేలా ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను గొప్పగా నిర్వహించాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ. సోని బాలాదేవి తదితరులతో కలిసి ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రి వాకటి శ్రీహరి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం గచ్చిబౌలి కమాండ్ కంట్రోల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖేలో ఇండియా పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం ఎంతో గర్వకారణమని, అన్ని స్థాయిలలో అధికారులు పరస్పర సమన్వయంతో ఈ పోటీలను ఘనంగా నిర్వహించి, భవిష్యత్తులో ఒలింపిక్స్ స్థాయి అంతర్జాతీయ పోటీల నిర్వహణకు ఖేలో ఇండియా పోటీలను వేదికగా మలచుకోవాలని హితవు పలికారు. పోటీలలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టార్చ్ ర్యాలీని ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రతి జిల్లాలో విజయవంతంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతి ఒక్కరికీ ఖేలో ఇండియా క్రీడా పోటీల గురించి తెలిసేలా కృషి చేయాలన్నారు. క్రీడా పోటీలు జరిగే వేదికలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులను ప్రభుత్వం ఇప్పటికే వారికి అందజేసిన స్పోర్ట్స్ యూనిఫాంలతో తరలించి వారు క్రీడలను తిలకించేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల క్రీడల ప్రాముఖ్యతను విద్యార్థిని, విద్యార్థులు గుర్తెరిగి స్ఫూర్తి పొందుతారని అన్నారు. అదేవిధంగా యువతను, ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములు చేయాలని మంత్రి శ్రీహరి సూచించారు.

ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, క్రీడా సామగ్రి విషయంలో ఎంతమాత్రం రాజీ పడకూడదని, అదే సమయంలో క్రీడాకారులు, వారి వెంట వచ్చే సపోర్టింగ్ స్టాఫ్ భద్రత, వసతి, భోజనం ఇత్యాది సౌకర్యాల కల్పనలో లోటు ఉండకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్రీడా వేదికలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా సిద్ధం చేయాలని అన్నారు. యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.వాణీ ప్రసాద్ ఖేలో ఇండియా పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ, పోటీలు సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, హన్మకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు అందరూ సమిష్టి కృషితో విజయవంతం చేయాలని అన్నారు. యువతను క్రీడల వైపు మళ్లించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ముఖ్య సాధనంగా మలుచుకోవాలనే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఈ ఈవెంట్ ను పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ప్రతి గురుకుల పాఠశాల, విద్యాసంస్థకు ఖేలో ఇండియా కార్యక్రమం గురించి తెలియజేయాలని, విద్యార్థులు, యువతను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేస్తూ టార్చ్ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ ర్యాలీల ద్వారా క్రీడలపై అవగాహన కల్పించి, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఖేలో ఇండియా పోటీలలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో డిసెంబర్ 13 నుండి 17 వరకు దాస్ నగర్ సమీపంలోని నవ్య భారతి గ్లోబల్ స్కూల్ స్టేడియం లో టేబుల్ టెన్నిస్ పోటీలు జరుగనున్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా సుమారు 64 మంది అథ్లెట్ లు ఈ పోటీలలో పాల్గొనేందుకు హాజరు కానున్నారని, వీరి వెంట కోచ్ లు, మేనేజర్ లు, సపోర్టింగ్ స్టాఫ్, వాలంటీర్లు తదితరులు కలుపుకుని సుమారు 120 మంది వరకు హాజరవుతారని అన్నారు. వీరందరికీ పక్కాగా భద్రత కల్పిస్తూ, అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. క్రీడా వేదిక వద్దకు విద్యార్థులను తరలించి, తిరిగి పాఠశాలలకు చేర్చేలా రవాణా వసతి ఏర్పాటు చేయాలన్నారు. క్రీడా పోటీల ప్రచారంలో భాగంగా జిల్లాకు చేరుకోనున్న టార్చ్ ర్యాలీకి ఘన స్వాగతం పలకాలని, ప్రజాప్రతినిధులు, యువత, క్రీడాకారులు తదితరులు భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, నిజామాబాద్ లో జరిగే ఖేలో ఇండియా క్రీడా పోటీలకు నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీలిమిటేషన్‌తో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారబోతోందా?

హైదరాబాద్‌లో బీజేపీకి ఇంకా బలం ఉందా?



ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో బీజేపీ బలం గురించి మళ్లీ చర్చ మొదలైంది. 2020లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ సంచలనం సృష్టించింది. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు బీజేపీ 48 డివిజన్లు గెలిచి, టీఆర్ఎస్, ఎంఐఎంలకు గట్టి పోటీ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన ఓట్ల శాతం, ప్రజల్లో వచ్చిన ఆదరణ ఇప్పటికీ బీజేపీ నాయకులకు గుర్తుంది. కానీ ఆ తర్వాత పరిస్థితి మారింది. అధ్యక్షుడు మారారు, వ్యూహాలు మారాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో బీజేపీ ఆశించిన స్థాయిలో రాణించలేదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం హైదరాబాద్ చుట్టూ ఉన్న సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల వంటి స్థానాల్లో బీజేపీ మంచి ఫలితాలు సాధించింది. అంటే బీజేపీకి హైదరాబాద్‌లో బలం ఉందా, లేదా అనేది ఇంకా తేలాల్సి ఉంది. బీజేపీలోని ఒక వర్గం నాయకులు మాత్రం ఒకటే మాట చెబుతున్నారు – మళ్లీ బండి సంజయ్‌కి పగ్గాలు అప్పగిస్తేనే పార్టీ పుంజుకుంటుంది. బండి సంజయ్ దూకుడు ప్రసంగాలు, హిందుత్వ అజెండా, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే శైలి యువతను, పట్టణ ఓటర్లను ఆకట్టుకుంటుందని వారు అంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని యువ ఓటర్లు బండి సంజయ్‌కే మద్దతు ఇస్తారని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు, ఈటెల్ రాజేందర్, కిషన్ రెడ్డి వంటి సీనియర్ నాయకులకు పగ్గాలు ఇస్తే పార్టీకి అనుభవం, స్థిరత్వం వస్తుందని మరో వర్గం వాదిస్తోంది. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా, ఈటెల్ రాజేందర్ ఎంపీగా హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి నాయకత్వంలోనే పార్టీ అధికారంలోకి వస్తుందని వారు చెబుతున్నారు. డీలిమిటేషన్ ఏర్పడితే బీజేపీకే ఎక్కువ లాభం అని బీజేపీ శ్రేణులు భావిస్తున్నాయి. హైదరాబాద్ చుట్టూ పెరిగే కొత్త నియోజకవర్గాల్లో పట్టణ, మధ్యతరగతి, యువ ఓటర్లు ఎక్కువగా ఉంటారని, వారు బీజేపీ వైపే మొగ్గు చూపుతారని వారి అంచనా.

కేసీఆర్ మళ్లీ వస్తారన్న బీఆర్ఎస్ ధీమా

డీలిమిటేషన్ ఏర్పడినా, ఏర్పడకపోయినా 2029లో బీఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ శ్రేణులు బలంగా నమ్ముతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ఇచ్చిన కేసీఆర్, తెలంగాణను అభివృద్ధి చేసిన కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు చెబుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ ఉన్న గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ఇంకా బలమైన పట్టు ఉందని, డీలిమిటేషన్‌లో కొత్తగా ఏర్పడే నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

సంక్షేమమే ఆయుధంగా కాంగ్రెస్

అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం సంక్షేమ పథకాలే తమకు శ్రీరామరక్ష అని చెబుతోంది. మూడేళ్ల పాలనలో ఇందిరమ్మ ఇళ్లు, నూతన పింఛన్లు, ఫ్రీ కరెంటు, మహాలక్ష్మి, రైతు భరోసా వంటి పథకాలతో ప్రజలకు మేలు చేశామని సీఎం ప్రతి బహిరంగ సభలో చెబుతున్నారు. రాబోయే రెండేళ్లలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి, రైతులకు, విద్యార్థులకు, మహిళలకు మరింత మేలు చేస్తే ఇంకా ఎక్కువ సీట్లతో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఐటీ ఉద్యోగాలు, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి పెట్టింది. పట్టణ ఓటర్లను ఆకట్టుకుంటే డీలిమిటేషన్ తమకే కలిసి వస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది.

చివరకు తేలేది 2029లోనే

మొత్తంగా చూస్తే, డీలిమిటేషన్ వల్ల ఏ పార్టీకి లాభం, ఏ పార్టీకి నష్టం అనేది ఇప్పుడే చెప్పలేం. కొత్త నియోజకవర్గాల్లో కుల సమీకరణాలు, స్థానిక నాయకుల బలం, అభ్యర్థుల ఎంపిక, ప్రభుత్వ వ్యతిరేకత – ఇవన్నీ ఫలితాలను ప్రభావితం చేస్తాయి. ఒకటి మాత్రం ఖాయం. 2029 ఎన్నికలు తెలంగాణ చరిత్రలోనే అత్యంత కీలకమైనవి కాబోతున్నాయి. బీజేపీ అధికారంలోకి వస్తుందా, బీఆర్ఎస్ పునరుజ్జీవం పొందుతుందా, కాంగ్రెస్ నిలబడుతుందా అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే. కానీ బీజేపీలో మాత్రం ఒక అభిప్రాయం బలంగా వినిపిస్తోంది – బండి సంజయ్‌కి పగ్గాలు అప్పగిస్తేనే బీజేపీ అధికారంలోకి వస్తుందని రాష్ట్రంలోని యువత, రాష్ట్ర నాయకత్వం బలంగా నమ్ముతోంది. మరి అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుంది? డీలిమిటేషన్ ఎప్పుడు వస్తుంది? హైదరాబాద్ ఓటరు ఎవరి వైపు ఉంటారు? ఈ ప్రశ్నలకు సమాధానం కోసం తెలంగాణ మొత్తం ఎదురుచూస్తోంది.

డీలిమిటేషన్ బిల్లుకు రాష్ట్రపతి సిఫార్సు!



1971 జనాభా లెక్కల ఆధారంగా 2051 వరకు ఈ సీట్ల కేటాయింపు అమల్లో ఉంటుందని ప్రతిపాదనలో పేర్కొన్నారు. అంటే రాష్ట్రాల మధ్య ప్రస్తుత ప్రాతినిధ్య నిష్పత్తిలో ఎలాంటి మార్పు లేకుండా, మొత్తం సీట్ల సంఖ్యను పెంచడం ద్వారా అందరికీ న్యాయం చేయాలని కేంద్రం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో వ్యక్తమవుతున్న ఆందోళనలకు ఇది సమాధానంగా చెబుతున్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ కొత్త బిల్లు మార్గం సుగమం చేయనుంది. డీలిమిటేషన్ జరిగిన తర్వాతే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో, ఈ బిల్లు ఆమోదం పొందితే మహిళలకు పార్లమెంట్‌లో, అసెంబ్లీల్లో 33 శాతం సీట్లు దక్కుతాయి.

నవంబర్ 30 నుంచి ప్రత్యేక సమావేశాలు

నవంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనుంది. ఈ ప్రత్యేక సమావేశాల్లోనే డీలిమిటేషన్ బిల్లుపై చర్చ, ఓటింగ్ జరిగే అవకాశం ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు అప్రమత్తమయ్యాయి. తాజా ప్రతిపాదనలో రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను కూడా 650కి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. అంటే లోక్‌సభతో పాటు అసెంబ్లీ స్థానాలు కూడా భారీగా పెరగనున్నాయి. తెలంగాణ విషయానికి వస్తే, ప్రస్తుతం 119 ఉన్న అసెంబ్లీ సీట్లు 153కు పైగా పెరిగే అవకాశం ఉంది. లోక్‌సభ సీట్లు 17 నుంచి 26కు పెరిగే అవకాశం ఉందని ఇప్పటికే బీఆర్ఎస్ నేత కేటీఆర్ చెప్పారు. ఈ ప్రతిపాదన అమలైతే దక్షిణాది వాటా 24 శాతం కాపాడబడుతుందని ఆయన అంటున్నారు.

డీఎంకే మద్దతు - ఇండియా కూటమి వ్యతిరేకత

ఈ బిల్లుకు డీఎంకే మద్దతు తెలపడం ఇప్పుడు రాజకీయంగా కీలకంగా మారింది. దక్షిణాది ప్రయోజనాలకు భంగం కలగకుండా, 1971 జనాభా లెక్కల ఆధారంగా 2051 వరకు రక్షణ కల్పించడం వల్లే తాము మద్దతు ఇస్తున్నామని డీఎంకే చెబుతోంది. తమిళనాడు సీఎం స్టాలిన్ ఎప్పటి నుంచో దక్షిణాది వాటా తగ్గకూడదని డిమాండ్ చేస్తున్నారు. ఆ డిమాండ్‌కు ఈ బిల్లులో చోటు దక్కడంతో డీఎంకే మద్దతు ఇచ్చిందని చెబుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ బిల్లును వ్యతిరేకిస్తోంది. బిల్లులో అనేక లోపాలు ఉన్నాయని, రాష్ట్రాలతో సంప్రదింపులు జరపకుండా హడావిడిగా తెస్తున్నారని, మహిళా రిజర్వేషన్ అమలును వాయిదా వేయడానికి ఈ బిల్లును వాడుకుంటున్నారని ఇండియా కూటమి ఆరోపిస్తోంది. బిల్లును పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీకి పంపాలని, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే ఆమోదించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణకు ఏం లాభం?

ఈ బిల్లు ఆమోదం పొందితే తెలంగాణకు భారీ లాభం చేకూరుతుందని అంచనా. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే 80 నుంచి 90 అసెంబ్లీ సీట్లు పెరిగే అవకాశం ఉంది. లోక్‌సభలో తెలంగాణ గొంతు మరింత బలంగా వినిపిస్తుంది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వల్ల తెలంగాణలో మహిళా నేతలకు పెద్ద అవకాశం దక్కుతుంది. మొత్తంగా చూస్తే, నవంబర్ 30న ప్రారంభమయ్యే ప్రత్యేక సమావేశాలు దేశ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. రాష్ట్రపతి సిఫార్సుతో బిల్లుకు బలం చేకూరింది. డీఎంకే మద్దతు, ఇండియా కూటమి వ్యతిరేకతతో పార్లమెంట్‌లో హోరాహోరీ చర్చ జరగడం ఖాయం. మరి బిల్లు ఆమోదం పొందుతుందా? దక్షిణాదికి న్యాయం జరుగుతుందా? అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

డంప్ యార్డు ఎత్తివేతకై 7వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు



జవహర్ నగర్, నవంబర్ 28, విజన్ ఆంధ్ర : జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత కోసం నవంబర్-22 నుండి పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నేటికి 7వ రోజు పూర్తి చేసుకున్నాయి. కీసర సర్కిల్,జవహర్ నగర్ జీహెచ్ఎంసీ,చెన్నాపురం క్రాస్ రోడ్డులో జరుగుతున్న ఈ రిలే దీక్షలు కమిటీ కోశాధికారి,ఐ.ఎఫ్.టి.యు.పి. శివబాబు,కో-కన్వీనర్ ఏ.ఐ.ఎఫ్.టి.యు.వై. మల్లేష్,జర్నలిస్ట్ కొన్నె వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేతకై పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి మాట్లాడుతూ,అన్ని వర్గాల ప్రజలు ఇకమీదట కూడా కొనసాగే దీక్షలకు సంఘీభావం తెలియజేసి,మద్దతు ప్రకటించి,భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు ప్రజా ప్రతినిధులలో స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాత్రమే దీక్షా శిబిరానికి హాజరై,బాధిత ప్రజలకు సంఘీభావం తెలిపి అండగా నిలబడ్డారని గుర్తుచేశారు. ఆ ఎమ్మెల్యేకు పోరాట కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. కానీ,ఈ ప్రాంత బాధితుల ఆకాంక్ష మేరకు మేడ్చల్ ఎం.పి. ఈటల రాజేందర్,అధికార పార్టీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కూడా దీక్షా శిబిరానికి విచ్చేసి మద్దతు తెలపాలని కోరారు. ఎం.పి.,డిసిసి ప్రెసిడెంట్ తమ జెండాలు,పార్టీలకు అతీతంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి,డంపింగ్ యార్డు ఎత్తివేత కోసం తగిన చర్యలు చేపట్టేలా కలిసి పని చేయాలని యార్డు ప్రభావిత ప్రాంతాల ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపా రు.ఇది ఏ ఒక్క పార్టీ సమస్య కాదని,ఇది 40 లక్షల మంది బతుకు సమస్యగా చూడాలని కోరారు. ఈ పోరాటంలో ఒక కోటి యాభై లక్షల మంది ప్రజలకు ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో పాటు,సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్య భద్రత,పర్యావరణ పరిరక్షణ,జీవించే హక్కులో భాగంగా గుర్తించి,రాంకీ చెత్త డంపింగ్ యార్డు తొలగింపుకు సహకరించాలని కోరారు. టియుజేఏసి బాన్సువాడ రాజు,బిఎస్పీ పార్టీ అధ్యక్షుడు బిర్రు యాకస్వామి,ఆప్ పార్టీ హేమ సుదర్శన్ జిల్లోజు,ఏ.బాబులాల్ పవర్,బీసి నేత వడ్డెర నర్సన్న,టియుసిఐ వి.ప్రవీణ్,పిఓడబ్ల్యూ జయసుధ,డి.స్వరూప,బహుజనసత్త బండకింది సింగరయ్య గౌడ్ తదితరులు దీక్షలకు హాజరై సంఘీభావం తెలియజేస్తూ ప్రసంగించారు. నాలుగు మండలాల పరిధిలోని ప్రభుత్వ అధికారులు,పోలీసులు,ఉపాధ్యాయులు,ఉద్యోగస్తులు, కుల సంఘాలు,మాజీ కార్పొరేటర్లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు అందరూ దీక్షా శిబిరానికి వచ్చి,తమ సామాజిక బాధ్యతలో భాగంగా సంఘీభావం తెలియజేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మీరు వేసే ఒక్క అడుగు,పోరాటానికి,బాధిత ప్రజలకు కొండంత ధైర్యాన్ని ఇస్తుందని గుర్తుచేశారు. ఆలోచనాపరులను,విద్యావేత్తలను,మేధావులను,సామాన్య ప్రజలను అందరినీ డంప్ యార్డు సమస్యపై పోరాట బాట పట్టించి,ప్రతి ఇంటికి ఈ సమస్యను తీసుకెళ్లే దాకా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. టియుజేఏసి కళ్మెపు నర్సయ్య,వేముల యాదగిరి,కనకం ఆంజనేయులు,సిపిఐ దర్శనం యాదగిరి,తెలంగాణ రైతుకూలి సంఘం జి. వెంకటేశ్వర్లు,సిపిఐ బి. అనసూయ,సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఎస్. కనకమ్మ, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఎస్. స్వరూప,ఆప్ పార్టీ మహ్మద్ మొయినుద్దీన్ తదితరులు పూలమాలలు ధరించి,పర్యావరణాన్ని,ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంటే మానవ మనుగడను కాపాడుకోవడమేనని అన్నారు. డంపింగ్ యార్డు ఎత్తివేత ఇక ఆలస్యం చేస్తే కుదరదని,ప్రజల సహనాన్ని పరీక్షకు పెట్టకుండా,ప్రభుత్వాలు వెంటనే కదలాలని అన్నారు. డంపింగ్ యార్డు ఎత్తివేసే వరకు,బాధిత ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఉదయం నుండి సాయంత్రం దీక్ష ముగిసే వరకు నిరసనలో ఉన్నవారు స్పష్టం చేశారు.

కల్వకుర్తిలో నేడే తెలంగాణ దీక్షా దివస్!

- అమరవీరులకు ఘన నివాళులు
- ఉదయం తెలంగాణ తల్లి స్థూపం వద్ద కార్యక్రమం
- పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపు



కల్వకుర్తి, నవంబర్ 29, విజన్ ఆంధ్ర: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మహోన్నత ఉద్యమంలో నవంబర్ 29వ తేదీకి ప్రత్యేక స్థానం ఉంది. ఈ చారిత్రాత్మక దీక్షా దివస్ సందర్భంగా నేడు కల్వకుర్తిలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపుగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ఎందరో ఉద్యమకారుల పోరాటాలు, అమరవీరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని అన్నారు. నేడు ఉదయం 10:30 గంటలకు కల్వకుర్తి వీ=నా కార్యాలయం సమీపంలోని తెలంగాణ తల్లి అమరవీరుల స్థూపం వద్ద ఈ కార్యక్రమం జరుగుతుంది. తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ, ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు అందరూ ఒక్కటై రోడ్డెక్కారు. చివరకు కేంద్రం దిగి వచ్చి తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అందుకే నవంబర్ 29ను దీక్షా దివస్‌గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఉద్యమకారులను సన్మానించనున్నారు. తెలంగాణ ఉద్యమ అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎడ్మ సత్యం కోరారు. అమరవీరుల త్యాగం మరువలేనిది... తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి మరణించనిది!

చలిలో వణుకుతున్న నిరుపేదలకు వెచ్చని ఆసరా!

- నాగర్‌కర్నూల్‌లో రగ్గులు పంపిణీ చేసిన జనం ఫౌండేషన్
- మానవత్వమే మా మతం - ఉన్నంతలో ఆదుకోవడమే
- మా లక్ష్యం: ట్రస్ట్ చైర్మన్ అబ్దుల్ హమీద్ ఖాన్



తెలంగాణ స్టేట్ బ్యూరో,నాగర్‌కర్నూల్, నవంబర్ 28, విజన్ ఆంధ్ర: చలికాలం దృష్ట్యా నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిరాశ్రయులైన పేదలకు జనం ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు శనివారం రాత్రి రగ్గులు పంపిణీ చేశారు. చలికి వణుకుతూ రోడ్లపై, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్ పరిసరాల్లో నిద్రిస్తున్న నిరుపేదలను గుర్తించి, మానవతా దృక్పథంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనం ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ అబ్దుల్ హమీద్ ఖాన్, కార్యదర్శులు రవికాంత్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ నిరాశ్రయులకు స్వయంగా రగ్గులు అందజేశారు.

మనకు ఉన్నంతలో సాయం చేయాలి

ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, “మనకు ఉన్నంతలో నిరాశ్రయులైన వారికి మన శక్తి కొలది ఏదో ఒక రూపంలో సహాయం చేయాలనే తపనతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నాం. మన ఫౌండేషన్ తరపున కొంతమందికైనా సాయం చేయాలని, తమ వంతు బాధ్యతగా ఈ సహాయం చేయడం జరిగింది” అని తెలిపారు. చలికాలంలో ఒక్క రగ్గు లేక ఎంతో మంది వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారని, వారికి వెచ్చదనం అందించడమే తమ లక్ష్యమని అన్నారు.

ఇంకా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి

ఇదే కాకుండా ఇంకా కొన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. పేద విద్యార్థులకు సాయం, వైద్య శిబిరాలు, ఆహార పంపిణీ, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలను కూడా ముమ్ముందు చేపడతామని చెప్పారు. రగ్గులు అందుకున్న నిరుపేదలు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చలిలో తమను ఆదుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. స్థానికులు కూడా జనం ఫౌండేషన్ ట్రస్ట్ సేవను అభినందించారు.

డీలిమిటేషన్‌పై బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య చీకటి ఒప్పందం: అద్దంకి దయాకర్

హైదరాబాద్ నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): దక్షిణ భారతదేశ రాజకీయ ప్రయోజనాలకు నష్టం కలిగించే డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఇవ్వడం వెనుక బీజేపీతో కుదిరిన చీకటి ఒప్పందమే కారణమని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ రెండు పార్టీల రహస్య బంధం ఈ పరిణామంతో మరోసారి బయటపడిందని ఆయన అన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాలతో పనిలేకుండా, కేవలం ఉత్తరాది రాష్ట్రాలపైనే ఆధారపడి రాజకీయాలు చేసేందుకు ప్రధాని మోదీ ప్లాన్ చేస్తున్నారని దయాకర్ విమర్శించారు. దేశాన్ని విభజించే రాజకీయాల్లో భాగంగా బీజేపీ ఇప్పుడు ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య కూడా చిచ్చు పెడుతోందని ఆయన మండిపడ్డారు. ఆంధ్రాలో బీజేపీతో పొత్తులో ఉన్న టీడీపీ మద్దతివ్వడంలో అర్థం ఉందని, కానీ జగన్, తెలంగాణలో బీఆర్ఎస్ ఎందుకు మద్దతిస్తున్నట్లు అని దయాకర్ నిలదీశారు. దక్షిణాది రాజకీయ ప్రయోజనాలను కాపాడే బాధ్యత కేవలం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందా, మిగతా పార్టీలకు బాధ్యత లేదా అని ఆయన ప్రశ్నించారు. భవిష్యత్తు రాజకీయ ఒప్పందాలలో భాగంగానే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ ఇప్పుడు ‘బేస్ లెస్ రాష్ట్ర సమితి’గా మారిపోయిందని దయాకర్ ఎద్దేవా చేశారు. ప్రతీ అంశాన్ని రాజకీయం చేసే ఆ పార్టీ, ఇంత కీలకమైన విషయంలో మౌనంగా ఉండేందుకు ఎంతకు అమ్ముడుపోయిందో చెప్పాలని ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

“బాల్య వివాహాల నిర్మూలన కోసం తొలి అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జనగామ, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంస్థ”





2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహాలు లేని దేశంగా తీర్చిదిద్దాలనే జాతీయ ఉద్యమం జనగామ, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోనూ ప్రతిధ్వనించింది. బాల్య, ప్రారంభ, బలవంతపు వివాహాల నిర్మూలన కోసం నిర్వహించిన తొలి అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా, స్వచ్ఛంద సంస్థ స్కోప్ ఆధ్వర్యంలో మూడు జిల్లాలలో 36 అవగాహన ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. బాల్య వివాహాల నుంచి రక్షించబడిన బాలికలు, బాల్య వివాహాలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిన మహిళలు, వివిధ రంగాల్లో క్షేత్రస్థాయిలో సామాజిక మార్పుకు నాయకత్వం వహిస్తున్న మహిళా నాయకులు ఈ కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపిస్తూ, ఈ దురాచారాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేశారు. మతపెద్దలు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. తమ బాల్య వివాహాలను ధైర్యంగా అధ్దుకొని, తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకున్న సాహసవంతులైన బాలికలు తమ అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. వారిని ప్రత్యేకంగా సత్కరించారు. అడిషనల్ జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు, లీగల్ సెల్ అడ్వైసర్ మంచాల



పాల్గొనడం నిలిచింది. పురోహితులు, మౌల్వీలు, మిఠాయిల తయారీదారులు, వంటవారు, డెకరేటర్లు, బ్యాండ్ , సంగీత నిర్వాహకులు, టెంట్ సర్వీస్ నిర్వాహకులు, వివాహ ఆహ్వాన పత్రికలు ముద్రించే ప్రింటింగ్



రవీందర్, సి డబ్ల్యూ చైర్పర్సన్ జయశ్రీ, డైరెక్టర్ డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, డి డబ్ల్యూ ఓ శ్రీనివాస్, డి ఇ ఓ బిక్షపతి, డి పి ఓ శ్రీనివాస్, మిషన్ శక్తి హేమలత, కె జి బి వి సి ఇ ఓ సుజాత, స్కోప్ సంస్థ సిబ్బంది ప్రముఖ ప్రజాప్రతినిధులు, ప్రిన్సిపల్స్ , లెక్చరర్స్, హెడ్మాస్టర్, టీచర్స్, లేబర్ డిపార్ట్ మెంట్ ఉద్యోగులు, గౌరవనీయమైన సామాజిక ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న భారతదేశంలోనే అతిపెద్ద పౌర సమాజ సంస్థల నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) భాగస్వామ్య సంస్థగా స్కోప్ సంస్థ



పనిచేస్తోంది. ఈ ఉద్యమంలో భాగంగా నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో బాల్య వివాహాల బాధిత మహిళలు, బాలబాలికలు, పురుషులు, సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులు సహా 6500 మంది పాల్గొన్నారు. పాల్గొన్న వారంతా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయడమే కాకుండా, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా సాధారణ ప్రజలతో పాటు వివాహ వేడుకల నిర్వహణలో భాగస్వాములయ్యే అన్ని వర్గాల వారు ప్రైస్ యజమానులు తదితరులు ఈ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సహకరించబోమని, వాటిలో భాగస్వాములు కాబోమని వారంతా ప్రతిజ్ఞ చేశారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. 2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహాలు లేని దేశంగా తీర్చిదిద్దాలనే నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ స్కోప్ సంస్థ అధ్యక్షులు డా. బండి సాయన్న మాట్లాడుతూ: “గత మూడు సంవత్సరాలుగా బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రభుత్వంతో పాటు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థతో కలిసి మేము నిరంతరంగా కృషి చేస్తున్నాము. ఇది కేవలం ఒక నేరాన్ని అరికట్టే ఉద్యమం మాత్రమే కాదు. ప్రతి బాలికకు బాల్యాన్ని అనుభవించే హక్కు, విద్యను పొందే హక్కు, తన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే స్వేచ్ఛను కల్పించే పోరాటం. అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యం నెరవేరాలంటే బాలికలు విద్యావంతులుగా, సాధికారత కలిగినవారిగా, స్వావలంబనతో జీవించేలా చేయాలి. ఈ లక్ష్య సాధనకు బాల్య వివాహాలు అతిపెద్ద అవరోధాల్లో ఒకటిగా నిలుస్తున్నాయి. మన మనజిల్లలలో ప్రారంభమైన ఒక కార్యక్రమం నేడు ప్రపంచవ్యాప్త ఉద్యమంలో భాగం కావడం ఎంతో గర్వకారణం. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, ప్రజలు, సామాజిక సంస్థల సమిష్టి కృషితో మన జిల్లాలను బాల్య వివాహాలు లేని జిల్లాలుగా తీర్చిదిద్దగలమనే పూర్తి విశ్వాసం మాకుంది.” భారతదేశంలో ప్రారంభమైన బాల్య వివాహాల వ్యతిరేక ఉద్యమం ప్రపంచవ్యాప్త ఉద్యమంగా రూపాంతరం చెందడంపై జె ఆర్ సి జాతీయ సమన్వయకర్త రవి కాంత్ మాట్లాడుతూ: “2026 సెప్టెంబర్ 4న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (యు ఎన్ జనరల్ అసెంబ్లీ) నవంబర్ 27వ తేదీని ‘బాల్య, ప్రారంభ, బలవంతపు వివాహాల నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం’గా ప్రకటిస్తూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. జె ఆర్ సి, దాని వ్యవస్థాపకులు భువన్ రిభు సంవత్సరాల తరబడి చేసిన నిరంతర కృషి ఫలితంగా సాధ్యమైన ఈ విజయం ప్రపంచ స్థాయిలో ఒక చారిత్రాత్మక మైలురాయి. ఈ చారిత్రాత్మక తీర్మానం ఆమోదం పొందిన సమయంలో భువన్ రిభు కూడా ప్రతినిధి బృందంలో భాగంగా ఐక్యరాజ్యసమితిలో పాల్గొన్నారు. మన దేశంలో బాల్య వివాహాల నివారణ కోసం ప్రారంభమైన ఉద్యమానికి అంతర్జాతీయ గుర్తింపు లభించి, ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ క్యాలెండర్లో చోటు దక్కడం భారతదేశానికి ఎంతో గర్వకారణం. సామాజిక మార్పు క్షేత్రస్థాయిలోనే ప్రారంభమవుతుందని, సమిష్టి సంకల్పం, నిరంతర కృషి ఉంటే అది ప్రపంచవ్యాప్త ఉద్యమంగా ఎదగగలదని ఈ విజయం నిరూపిస్తోంది.” దేశవ్యాప్తంగా 782 జిల్లాల్లో బాల్య వివాహాల నిర్మూలన కోసం జె ఆర్ సికి చెందిన 300కు పైగా భాగస్వామ్య సంస్థలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయి. గత మూడు సంవత్సరాల్లో ఈ నెట్వర్క్ దేశవ్యాప్తంగా 6.5 లక్షలకు పైగా బాల్య వివాహాలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించింది. స్థానిక జిల్లాల యంత్రాంగం సహకారం, సమన్వయంతో స్కోప్ సంస్థ 2024--25 సంవత్సరంలో జిల్లాలలో 1648 బాల్య వివాహాలను అడ్డుకోవడంలో విజయవంతమైంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ ఎఫ్. ఎస్. హెచ్-6) ప్రకారం, 18 సంవత్సరాల లోపు బాలికలకు జరిగే వివాహాల శాతం 2019--21లో 23.5 శాతం ఉండగా, 2023--24 నాటికి 17.9 శాతానికి తగ్గింది. జనగామ, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 2023--24 సంవత్సరానికి సంబంధించి ఈ శాతం 13.9, 21.00 , 11.3 శాతంగా నమోదైంది.

– స్థానిక ఉద్యమం నుంచి ప్రపంచ ఉద్యమం వరకు

“మన జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కోసం ఒక చిన్న ప్రయత్నంగా ప్రారంభమైన కార్యక్రమం నేడు దేశవ్యాప్త ఉద్యమంగా ఎదిగి, ఐక్యరాజ్యసమితి వరకు తన ప్రభావాన్ని చాటుకుంది. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో, నిరంతరంగా చేసే ప్రయత్నాలు సమాజంలో విప్లవాత్మక మార్పులకు పునాది వేయగలవని ఇది నిరూపిస్తోంది. మన లక్ష్యం మాత్రం ఒక్కటే. ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యం కల్పించాలి. ప్రతి బాలిక తన భవిష్యత్తును తానే తీర్చిదిద్దుకునే స్వేచ్ఛను, అవకాశాలను పొందాలి.”

– 2030 నాటికి బాల్య వివాహాలు లేని భారతదేశం లక్ష్యంపై వ్యాఖ్య

“మన లక్ష్యం కేవలం బాల్య వివాహాలను అడ్డుకోవడం మాత్రమే కాదు. ఏ బాలిక కూడా తనకు ఇష్టం లేకుండా, మానసికంగా లేదా శారీరకంగా సిద్ధంగా లేని వయస్సులో వివాహ బంధంలోకి బలవంతంగా నెట్టబడని సమాజాన్ని నిర్మించడం. ప్రతి బాలికకు తన బాల్యాన్ని ఆనందంగా గడిపే హక్కు, విద్యను పొందే హక్కు, తన జీవితానికి సంబంధించిన నిర్ణయాలను తానే తీసుకునే హక్కు ఉన్నాయి. 2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహాలు లేని దేశంగా తీర్చిదిద్దాలనే మన సంకల్పం నెరవేరాలంటే ఈ సందేశం ప్రతి గ్రామానికి, ప్రతి సమాజానికి, ప్రతి కుటుంబానికి చేరాలి. బాల్య వివాహం బాలల హక్కుల ఉల్లంఘన. దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించ కూడదు, ప్రోత్సహించకూడదు, సహకరించకూడదు.”

మహిళా రిజర్వేషన్ వస్తోంది కానీ బీసీ మహిళలకు ఏం దక్కుతుంది?

ప్రత్యేక కోటా లేకుంటే మళ్లీ మొండిచేయే: నిర్మల శ్రీశైలం గౌడ్

33%లో బీసీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వాలి

- డీలిమిటేషన్ బిల్లుపై చర్చలోనే బీసీ కోటాపై నిర్ణయం తీసుకోవాలి
- కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకురాలి డిమాండ్



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 29, విజన్ ఆంధ్ర: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ల అమలు గడువు మార్పునకు సంబంధించిన బిల్లులకు శుక్రవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన నేపథ్యంలో బీసీ మహిళల రాజకీయ ప్రాతినిధ్యం మరోసారి చర్చనీయాంశంగా మారింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2023లోనే పార్లమెంట్ చట్టం చేసినప్పటికీ, అందులో బీసీ మహిళలకు ప్రత్యేక కోటా లేకపోవడం ఎంతవరకు సమంజసమని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ కల్వకుర్తి నియోజకవర్గ నాయకురాలు నిర్మల శ్రీశైలం గౌడ్ ప్రశ్నించారు. శనివారం తెలంగాణ గర్జన ప్రతినిధితో మాట్లాడుతూ, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో ఇప్పటికే బీసీలకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు లేవని, మహిళా రిజర్వేషన్లలోనూ బీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బీసీ మహిళల రిజర్వేషన్ల అంశాన్ని కూడా చర్చించాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ, ఎస్టీ మహిళలకు కోటా సరే.. బీసీ మహిళల సంగతేంటి?

లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికే రాజ్యాంగబద్ధమైన రాజకీయ రిజర్వేషన్లు ఉన్నాయని, మహిళా రిజర్వేషన్ల చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ఆయా వర్గాలకు కేటాయించిన స్థానాల్లో మూడింట ఒక వంతు సీట్లు ఎస్సీ, ఎస్టీ మహిళలకు దక్కనున్నాయని నిర్మల శ్రీశైలం గౌడ్ గుర్తుచేశారు. అయితే చట్టసభల్లో బీసీలకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడంతో పాటు మహిళా రిజర్వేషన్లలోనూ బీసీ మహిళలకు ప్రత్యేక ఉపకోటా లేకపోవడం వల్ల వారు రెండు విధాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు కల్పించిన రాజ్యాంగబద్ధమైన రాజకీయ ప్రాతినిధ్యం తరహాలోనే బీసీ మహిళలకు కూడా ప్రత్యేక కోటా కల్పించాలని కోరారు.

మళ్లీ రాజకీయంగా బలమైన వర్గాలకే అవకాశాలా?

నియోజకవర్గాల పునర్విభజన అనంతరం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే వాటి ఫలాలు ఎవరికి దక్కుతాయని నిర్మల శ్రీశైలం గౌడ్ ప్రశ్నించారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలమైన వర్గాల మహిళలతో బీసీ మహిళలు సమాన స్థాయిలో పోటీపడే పరిస్థితులు లేవని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమైన ఆర్థిక వనరులు, రాజకీయ పలుకుబడి, పార్టీ టికెట్ల కేటాయింపు వంటి అంశాల్లో బీసీ మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక కోటా లేకుండా మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తే రాజకీయంగా ఇప్పటికే బలంగా ఉన్న వర్గాలకే అధిక అవకాశాలు దక్కే ప్రమాదముందని, బీసీ మహిళలకు మరోసారి మొండిచేయి ఎదురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

బీసీల వాటా బీసీలకే దక్కాలి

మహిళా సాధికారత అంటే కేవలం చట్టసభల్లో మహిళల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని, అన్ని సామాజిక వర్గాల మహిళలకు నిర్ణయాధికారంలో సముచిత భాగస్వామ్యం కల్పించడం కూడా ముఖ్యమని నిర్మల శ్రీశైలం గౌడ్ అభిప్రాయపడ్డారు. చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు మహిళలకు కేటాయించే 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు దక్కాల్సిన వాటా బీసీలకే చెందాలని, అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన తాజా బిల్లులపై చర్చించే సందర్భంలోనే బీసీ మహిళల ప్రత్యేక కోటా అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

106వ రాజ్యాంగ సవరణ చట్టం ఏమంటోంది?

2023లో ఆమోదం పొందిన 106వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, ఢిల్లీ శాసనసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికే రిజర్వ్ చేసిన స్థానాల్లోనూ మూడింట ఒక వంతు సీట్లు ఆయా వర్గాల మహిళలకు దక్కనున్నాయి. అయితే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో బీసీలకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు లేకపోగా, మహిళా రిజర్వేషన్లలోనూ బీసీ మహిళలకు ప్రత్యేక ఉపకోటా లేదు. బీసీ మహిళలు సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్ లేని మహిళా స్థానాల్లో పోటీ చేయవచ్చు. కానీ వారికి నిర్దిష్ట సంఖ్యలో స్థానాలు దక్కాలనే రాజ్యాంగబద్ధమైన హామీ లేదు.

సీట్ల సంఖ్య పెరిగితే సరిపోతుందా?

నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో స్థానాల సంఖ్యను పెంచడంతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 132వ రాజ్యాంగ సవరణ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును రూపొందించింది. ఈ బిల్లులకు నవంబర్ 27న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నవంబర్ 30న లోక్‌సభ, డిసెంబర్ 2న రాజ్యసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అయితే చట్టసభల్లో స్థానాల సంఖ్య పెరిగినంత మాత్రాన బీసీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందనే హామీ లేదు. ఈ నేపథ్యంలో చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక ఉపకోటా కల్పించాలనే డిమాండ్ ప్రాధాన్యం సంతరించుకుంది.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.